www.trinetnews.com

ట్రైనెట్ తెలంగాణ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి 01 సంచిక 98 ఎడిటర్ :వెంకటేశ్వర్లు రాపోలు మంగళవారం నవంబర్ 10, 2026 పేజీలు:12 వెల.10/-

తెలంగాణలో జనగణనకు నోటిఫికేషన్ జారీ

హైదరాబాద్: రాష్ట్రంలో జనగణనకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ జరగనుంది. మార్చి 1 నుంచి 5 వరకు రివిజినల్ రౌండ్ నిర్వహిస్తారు. జనవరి 10 నుంచి 24 వరకు యాప్, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానంలో ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో మే 11 నుంచి జూన్ 9 వరకు మొదటి విడతలో ఇళ్ల గణన పూర్తయింది. రెండో విడతలో జనాభా లెక్కల సేకరణ కోసం ఇప్పటికే సన్నాహక సమావేశాలతో పాటు సిబ్బంది నియామకం, శిక్షణ ప్రక్రియ జరుగుతోంది.

కేసీఆర్ అప్పులకు రూ.లక్షల కోట్ల వడ్డీ



- కేసీఆర్ పదేళ్ల పాలనతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దిగజారిందని విమర్శ.
- ఏటా రూ.80 వేల కోట్ల వడ్డీ చెల్లిస్తున్నామని వెల్లడి.
- ఇప్పటివరకు రూ.2 లక్షల కోట్లకు పైగా వడ్డీ కట్టామని వ్యాఖ్య.
- 2024 జనవరి నుంచి ఉద్యోగులకు ఒకటో తేదీనే జీతాలు.
- సంక్షేమ పథకాలకు పదో తేదీలోపు నిధుల విడుదల.
- కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లుల చెల్లింపు.
- రూ.9,050 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.
- రూ.5 వేల కోట్లతో రేడియల్ రోడ్ నిర్మాణానికి శ్రీకారం.
- మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పూర్తి చేస్తామని ప్రకటన.

హకీంపేట:

మిగులు బడ్జెట్‌లో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని పదేళ్లలో జీతాలు ఇవ్వలేని పరిస్థితికి కేసీఆర్ తీసుకొచ్చారని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 2024 జనవరి1 నుంచి ప్రతినెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలకు సంబంధించి పదో తేదీ లోపు నిధులు విడుదల చేస్తున్నామని, ప్రభుత్వ పనులు చేసిన కాంట్రాక్టర్లకు ప్రతినెలా 20లోపు బిల్లులు చెల్లిస్తున్నామని చెప్పారు. కేసీఆర్ చేసిన అప్పులు, తప్పులకు ఏటా రూ.80వేల కోట్లు వడ్డీ కడుతున్నట్లు చెప్పారు. ఇప్పటి వరకు రూ. 2 లక్షల కోట్లకు పైగా వడ్డీ కట్టామన్నారు.

'రైతన్నతో ఆత్మీయ సభ' పేరిట వికారాబాద్ జిల్లా హకీంపేట్‌లో నిర్వహించిన భారీ బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా రూ.9,050 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఎకో పామాయిల్ ఫ్యాక్టరీ, నాచారం నుంచి కొత్వాల్‌గూడ వరకు రూ.5వేల కోట్ల విలువైన రేడియల్ రోడ్ నిర్మాణం సహా వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.." రైతు కుటుంబం నుంచి వచ్చిన నన్ను మీ గుండెల్లో పెట్టుకున్నారు. తెలంగాణ సీఎంగా ఈ జన్మంతా గుర్తుపెట్టుకునేలా ఆశీర్వదించారు. ఈ ప్రాంతం నుంచి చాలా మంది మంత్రులు వచ్చినా పాలమూరు నుంచి వలసలు ఆగలేదు.

2లో..



తెలంగాణలో జనగణనకు నోటిఫికేషన్

- జనగణనకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ.
- జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు జనాభా లెక్కల సేకరణ.
- మార్చి 1 నుంచి 5 వరకు రివిజినల్ రౌండ్.
- జనవరి 10 నుంచి 24 వరకు సెల్ఫ్ ఎన్యుమరేషన్.
- యాప్, వెబ్‌సైట్ ద్వారా ప్రజలే వివరాల నమోదు.
- ఇప్పటికే పూర్తయిన తొలి విడత ఇళ్ల గణన.
- రెండో విడతకు సిబ్బంది నియామకం, శిక్షణ కొనసాగింపు.

2లో..

ప్రేమను అంగీకరించలేదని.. ఆమె ఇంట్లోనే యువకుడి ఆత్మహత్య

వనస్థలిపురం:



తాను ఇష్టపడ్డ యువతి ప్రేమను నిరాకరించిందన్న ఆవేశంలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఆమె ఇంట్లోనే ఉరివేసుకున్నాడు. ఈ ఘటన హైదరాబాద్‌లోని వనస్థలిపురం పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..



బియ్యం ధరల పెంపుపై ప్రభుత్వం సీరియస్!

- బియ్యం కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు.
- ఎంఆర్‌పీ దాటి విక్రయిస్తే చర్యలు తప్పవని హెచ్చరిక.
- బియ్యం రకాల వారీగా గరిష్ట ధరలు ఖరారు.
- హోల్‌సేల్ వ్యాపారులతో పనిలేకుండా మిల్లర్ల నుంచే కొనుగోలుకు అవకాశం.
- నకిలీ ధరల స్టిక్కర్లు వేస్తే చర్యలు.
- 25 కిలోల బస్తాపై 26 కిలోల స్టిక్కర్ వేసినా చర్యలు.
- పదేపదే అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగం.
- ధరల నియంత్రణకు క్షేత్రస్థాయిలో తనిఖీలు ముమ్మరం.

హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్రంలో బియ్యం ధరలను అంతకంతకూ పెంచుతూ కొంతమంది ' బియ్యం కృత్రిమ కొరత' దందాకు తెరలేపడంపై ప్రభుత్వం తీవ్రంగా స్పం?దించింది. ఎంఆర్‌పీ రేట్లు దాటి అమ్మితే కఠిన చర్యలు తప్పవని, ఒకవేళ స్టిక్కర్లు మార్చి గందరగోళం సృష్టించే పని చేసినా వారిపై తీసుకునే చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. బియ్యం కొరతపై వస్తున్న వార్తలు వదంతులేనని, ప్రజలు ఆందోళన చెందొద్దని పేర్కొంది. కృత్రిమ కొరత సృష్టించి ధరలు పెంచితే కఠిన చర్యలు ఉంటాయంటూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది.

బియ్యం కొరత రాకపోయినా కొంతమంది దళారులు కృత్రిమంగా కొరత సృష్టించి ప్రజల నడ్డివిరిచే యత్నాలు చేస్తున్నారు. దీన్ని వ్యాపారులు కూడా మంచి మలుచుకుని వ్యాపారం కూడా చేసుకుంటున్నారు. ఏదో

మిగతాది 2లో

సారంగం తప్పుకుని.. రెండోసారి పారిపోయిన ఆడపులి!




2 లో

- పశ్చిమ బెంగాల్ బుక్సా టైగర్ రిజర్వ్‌లో ఘటన.
- కాంక్రీట్ ఎన్‌క్లోజర్ కింద సొరంగం తవ్వుకుని పరార్.
- 'రాణి' అనే ఆడపులి రెండోసారి తప్పించుకుంది.
- గతంలో 13 రోజుల పాటు కొనసాగిన గాలింపు.
- ప్రస్తుతం పులి కోసం 60 మంది సిబ్బందితో వేట.
- మూడు కుంకీ ఏనుగులను రంగంలోకి దించిన అధికారులు.
- రేడియో కాలర్ సిగ్నల్స్ అందక ఆందోళన.
- అస్సాం అడవుల్లో మగ పులితో బంధమే కారణమై ఉండొచ్చని అనుమానం.

పట్నం నరేందర్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి: కేటీఆర్

- పట్నం నరేందర్‌రెడ్డి అరెస్టును ఖండించిన కేటీఆర్.
- అక్రమంగా అరెస్టు చేశారని బీఆర్ఎస్ ఆరోపణ.
- పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళ్తుండగా అరెస్టు.
- బాధిత కుటుంబాన్ని పరామర్శించడం నేరమా? అని ప్రశ్న.
- నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయపెడుతున్నారని విమర్శ.
- కాంగ్రెస్ కక్షసాధింపు చర్యలకు భయపడేది లేదని స్పష్టం.
- నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలని డిమాండ్.



హైదరాబాద్:

బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేశారని, ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. పార్టీ కార్యకర్త అంత్యక్రియలకు వెళ్తున్న ఆయన్ని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.



రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

కీసర:

కీసర పోలీస్ స్టేషన్‌లో మరో అవినీతి ఘటన చోటుచేసుకుంది. రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఎస్సై శ్రీనివాస్ ఏసీబీకి దొరికారు. ఒక కేసులో ఛార్జ్‌షీట్ వేయడానికి రూ.2 లక్షలు ఎస్సై డిమాండ్ చేసినట్లు సమాచారం. అదే మొత్తాన్ని లంచంగా తీసుకుంటుండగా.. నాగారంలోని శిల్పానగర్‌లోని ఓ అపార్టుమెంట్‌లో అనిశా అధికారులు పట్టుకున్నారు. ఇటీవల ఇదే పోలీస్ స్టేషన్‌లో సీఐ, ఎస్సై లంచం తీసుకుంటూ పట్టుబడిన ఘటన మరువకముందే.. మరో ఎస్సై అవినీతి నిరోధక శాఖ అధికారులకు చిక్కడం పోలీసు శాఖలో కలకలం రేపుతోంది.

సైబర్ దాడులపై సజ్జనార్ హెచ్చరికలు



2 లో

- ఏఐ సైబర్ దాడులపై అప్రమత్తంగా ఉండాలి.
- బ్యాంకులు, ఆర్థిక సంస్థలు భద్రత పెంచాలి.
- పాత, వినియోగంలో లేని ఏపీఐలను తొలగించాలి.
- థర్డ్ పార్టీ మాడ్యూళ్లకు పటిష్ఠ రక్షణ కల్పించాలి.
- అనుమానాస్పద లావాదేవీలపై నిఘా పెంచాలి.
- నగదు బదిలీకి పూర్తి స్థాయి కేవైసీ తప్పనిసరి.
- భారీ లావాదేవీలకు ఉన్నతాధికారుల అనుమతి ఉండాలి.
- సైబర్ దాడుల నివారణకు మాక్ డ్రిల్స్ నిర్వహించాలి.
- మోసానికి గురైతే 1930కు కాల్ చేయాలి.

2 నెలల్లో ముగ్గురు పోలీసుల అరెస్ట్!

- కీసర పోలీస్ స్టేషన్‌లో వరుస ఏసీబీ ట్రాప్‌లు.
- రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఎస్ఐ శ్రీనివాస్ పట్టుబాటు.
- సెప్టెంబర్‌లో సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి అరెస్ట్.
- బెయిల్ ఇప్పించేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు.
- రెండు నెలల్లో ముగ్గురు అధికారులు ఏసీబీకి చిక్కడం కలకలం.
- పోలీస్ స్టేషన్‌లో లంచాల వేధింపులపై బాధితుల ఆరోపణలు.
- ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్.



2లో..

హైదరాబాద్ లో నీటిసమస్యకు పరిష్కారం:

గోదావరి అదనపు జలాల పనులు పరిశీలన



2 లో

హైదరాబాద్ లో నీటి సమస్య పరిష్కారం కోసం గోదావరి అదనపు జలాల అను సంధాన పనులను ఈ నెల 15 లోగా పూర్తి చేయాలని అధికారులకు జలమండలి ఎండీ అశోక్ రెడ్డి సూచించారు. సింగూరు, మంజీరా జలాలు తగ్గుతున్నందున ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై జలమండలి అధికారులు దృష్టి సారించారు. హైదరాబాద్‌కు రోజుకు 40 ఎంజీడీల గోదావరి అదనపు జలాల తరలింపునకు చర్యలు తీసుకుంటున్నారు. ఘన్‌పూర్ వద్ద పైప్‌లైన్ అనుసంధాన పనులను జలమండలి ఎండీ అశోక్ రెడ్డి పరిశీలించారు. రెండు వైపుల నుంచి సమాంతరంగా పైప్‌లైన్ నిర్మాణ పనులు చేపట్టాలని ఆదేశించారు. 24 గంటల పాటు నిరంతరాయంగా పనులు నిర్వహించాలని సూచించారు.

కరీంనగర్ జిల్లాలో మంత్రి పొన్నం టూర్: కాంగ్రెస్ సీనియర్ లీడర్ మల్లారెడ్డిని పరామర్శించిన మంత్రి



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని వెంకేపెల్లి లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్త మల్లారెడ్డి ఇంటికి మంత్రి పొన్నం ప్రభాకర్ వెళ్లారు. అనారోగ్యంతో బాధపడుతున్న మల్లారెడ్డి ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎలబోతారం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు సరిత-శ్రీనివాస్ ఇంట్లో దీపావళి వేడుకలలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాళ్?న్నారు. టపాకాయలు ,కాకర ఒత్తులు మంత్రి పొన్నం కాల్చారు. అనంతరం మిఠాయిలు పంచి పెట్టారు.

సారంగం తప్పుకుని.. రెండోసారి పారిపోయిన ఆడపులి..!

మొదటిపేజీ తరువాయి

పశ్చిమ బెంగాల్ టైగర్ రిజర్వ్ ప్రాంతంలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది. కాంక్రీటు ఎన్‌క్లోజర్‌లో ఉన్న ఓ ఆడపులి .. అత్యంత చాకచక్యంగా సారంగం తప్పుకుని అక్కడి నుంచి పారిపోవడం చూసి ఫారెస్ట్ అధికారులు షాకయ్యారు. మరో విషయమేంటంటే.. ఆ పులి ఇలా రిజర్వ్ ప్రాంతం నుంచి తప్పించుకోవడం రోజుల వ్యవధిలో ఇది రెండోసారి కావడం గమనార్హం. వివరాల్లోకి వెళితే..

పశ్చిమ బెంగాల్ లో పులుల సంతతిని పెంచడంలో భాగంగా ఇటీవల బిహార్ నుంచి ఆడపులిని తీసుకొచ్చారు. రాయల్ బెంగాల్ టైగర్ జాతికి చెందిన ఈ ఆడపులి 'రాణి'ని అక్టోబరు 5న బుక్సా టైగర్ రిజర్వ్‌లో విడిచిపెట్టారు. అయితే, రెండువారాలకే ఈ పులి టైగర్ రిజర్వ్ నుంచి పారిపోయింది. దాదాపు 13 రోజుల పాటు పులి కోసం తీవ్ర గాలింపు చేపట్టిన అటవీశాఖ అధికారులు.. నవంబరు 3న అస్సాంలోని రైమోనా టైగర్ రిజర్వ్‌కు సమీపంలోని ఓ నది వద్ద దాన్ని గుర్తించారు. ఆ మరుసటి రోజు తీసుకొచ్చి బుక్సాలోని 25-మైల్ టవర్ వద్ద ఎన్‌క్లోజర్‌లో బంధించారు.

అయితే, ఆదివారం మధ్యాహ్నం ఆ పులి అక్కడి నుంచి తప్పించుకున్నట్టు అధికారులు గుర్తించారు. కాంక్రీట్ గోడల మధ్య బంధించినప్పటికీ పులి బయటకు రావడంతో వారు ఆశ్చర్యపోయారు. అక్కడకు వెళ్లగా.. సారంగం కన్పించింది. పులి తన పంజా సాయంతో సారంగం తవ్వి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు నిర్ధరణకు వచ్చారు. దీంతో మళ్లీ గాలింపు ముమ్మరం చేశారు. పులిని వెతకడం కోసం దాదాపు 60 మంది అటవీశాఖ సిబ్బందిని మోహరించారు. మూడు కుంకీ ఏనుగులను కూడా రంగంలోకి దించారు. అయితే, ఇప్పటికే చాలా దూరం వెళ్లి ఉంటుందని, దాని రేడియో కాలర్ సిగ్నల్స్ కూడా అందట్లేదని అధికారులు వెల్లడించారు. అయితే, పులులు ఇలా సారంగం తవ్వడం అత్యంత అరుదని అటవీ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. అస్సాం అడవుల్లో మగ పులితో బంధం ఏర్పరుచుకోవడం వల్లే రాణి తప్పించుకుని ఉండొచ్చని అనుమానిస్తున్నారు.

2 నెలల్లో ముగ్గురు పోలీసులు అరెస్ట్!

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలోని ఒకే పోలీస్ స్టేషన్‌లోని అధికారులు వరుసగా అవినీతి కేసుల్లో ఇరుక్కోవడం పోలీస్ శాఖలో కలకలం రేపుతోంది. మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కీసర పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ముగ్గురు ఉన్నతాధికారులు ఇటీవల కాలంలో లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కడం సంచలనంగా మారింది. దీంతో కీసర పోలీస్ స్టేషన్ పేరు మరోసారి వార్తల్లో నిలిచింది. ఈ పోలీస్ స్టేషన్‌కు చెందిన శ్రీనివాస్ అనే ఎస్ఐ రూ. 2 లక్షలు లంచం తీసుకుంటూ తాజాగా ఏసీబీకి పట్టుబడ్డారు.

2 నెలలు కూడా గడవకముందే..

అవినీతి ఆరోపణలతో కీసర పోలీస్ స్టేషన్ వార్తల్లోకి ఎక్కడం చర్చనీయాంశంగా మారింది. సెప్టెంబర్ రెండో వారంలో జరిగిన ఏసీబీ దాడుల్లో అప్పటి సీఐ ఆంజనేయులు, ఎస్ఐ జ్ఞానేందర్‌రెడ్డి పట్టుబడ్డారు. ఓ కేసులో నిందితుడికి బెయిల్ ఇప్పించేందుకు రూ.10 లక్షలు డిమాండ్ చేయడంతో వీరిద్దరినీ ఏసీబీ అధికారులు అరెస్ట్ చేశారు. 2 నెలలు కూడా గడవకముందే ఇప్పుడు ఎస్ఐ శ్రీనివాస్ కూడా ఏసీబీకి దొరికిపోవడంతో కీసర పోలీస్ స్టేషన్ పేరు మళ్లీ వార్తల్లోకి వచ్చింది. ఒకే పోలీస్ స్టేషన్‌లోని అధికారులపై వరుసగా అవినీతి ఆరోపణలు రావడం పోలీస్ శాఖలో కలకలం రేపుతోంది.

ఇప్పటికైనా మేలుకుంటారా?

కీసర పోలీస్ స్టేషన్‌లో పనిచేసే ఉన్నతాధికారులపై గత కొంత కాలంగా తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. తమ దగ్గరకు వచ్చే వారిని లంచం కోసం వేధిస్తున్నారన్న ఆరోపణలు బాధితుల నుంచి ఎక్కువగా విన్పిస్తున్నాయి. లంచాల కోసం చెందుకు తింటున్నారని బాధితులు వాపోతున్నారు. అలాగే న్యాయం కోసం స్టేషన్ మెట్లు ఎక్కినవారిని సిబ్బంది చులకనగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని పరిస్థితులను చక్కదిద్దకపోతే కీసర పోలీస్ స్టేషన్ ప్రతిష్టకు భంగం వాటిల్లే ప్రమాదం ఉందని అంటున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో పోలీసులు ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు చేపడతారోనని ప్రజలు ఎదురు చూస్తున్నారు.

తగ్గిన క్యాన్సర్ మందుల ధరలు.. అమల్లోకి

క్యాన్సర్ నివారణ మందుల కనీస ధరలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. 1,364 క్యాన్సర్ నిరోధక ఔషధాల ధరలు తగ్గాయి. దీని వల్ల పేషంట్లకు ఏటా రూ.3,540.38 కోట్లు ఆదా కానుంది. 670 బ్రాండ్ల ధరల్లో 50 శాతం కంటే ఎక్కువ తగ్గినట్లు కేంద్రం పేర్కొంది. ఎంఆర్‌పీలో అత్యధికంగా 96.45 శాతం తగ్గింపు ఉందని తెలిపింది

జాతీయ ఔషధ ధరల నియంత్రణ సంస్థ (ఎన్‌పీపీఏ) సిఫార్సుల మేరకు 137 రకాల క్యాన్సర్ ఔషధాలపై ట్రేడ్



మార్జిన్లను పరిమితం చేసినట్లు రసాయనాలు, ఎరువుల మంత్రిత్వ శాఖ ఇప్పటికే వెల్లడించింది. సవరించిన ఔషధ ధరల జాబితాలను రిటెయిలర్లు, డీలర్లు, ఆసుపత్రులు తమ ప్రాంగణాల్లో, వెబ్‌సైట్లలో ప్రజలకు స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలు సక్రమంగా అమలవుతున్నాయా లేదా అన్న విషయాన్ని రాష్ట్రాల ఔషధ నియంత్రణ అధికారులు పర్యవేక్షిస్తారు. ఎన్‌పీపీఏ వెబ్‌సైట్‌లో ధరలు చూసుకుని, నిబంధనల ఉల్లంఘనలు జరిగితే సంబంధిత హెల్ప్‌లైన్ నంబర్ల (1800-111-255) ద్వారా వినియోగదారులు

ఉక్రెయిన్- రష్యా శాంతి చర్చల వేళ.. జెలెన్‌స్కీకి మోదీ ఫోన్

దేశ ప్రధాని నరేంద్ర మోదీ సోమవారం ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా ఉక్రెయిన్-రష్యా యుద్ధానికి సంబంధించిన ఇటీవలి పరిణామాలను, తమ వైఖరిని ప్రధాని మోదీకి జెలెన్‌స్కీ వివరించారని ప్రధాని కార్యాలయం తెలిపింది. వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించే లక్ష్యంతో చేసే అన్ని ప్రయత్నాలకు సహకరించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ప్రధాని మోదీ తెలియజేశారని పేర్కొంది. చర్చలు, దౌత్య మార్గాల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలన్న వైఖరిని ఆయన పునరుద్ఘాటించారని తెలిపింది.

అదేవిధంగా భారత్- ఉక్రెయిన్ మధ్య వివిధ రంగాల్లో సహకారాన్ని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన





చర్యలపై జెలెన్‌స్కీ ప్రధాని మోదీ చర్చించుకున్నట్లు వెల్లడించింది. ఉక్రెయిన్, రష్యాల మధ్య శాంతి చర్చలు త్వరలోనే మళ్లీ మొదలుకానున్న వేళ ఇరువురు నేతలు మాట్లాడుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉండగా.. రష్యా- ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలికేందుకు తమ మధ్యవర్తిత్వంలో ఈ నెల 10, 11 తేదీల్లో అబుధాబీ వేదికగా శాంతి చర్చలు జరుగుతాయని అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్ ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే.

మరోవైపు.. యుద్ధాన్ని ముగించేందుకు ఇదే సరైన సమయమని ప్రధాని మోదీ ఇప్పటికే పలుమార్లు చెప్పారని, రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో కూడా నేరుగా ఈ మాట అన్నారని జెలెన్‌స్కీ గుర్తుచేశారు. మోదీతో ఫోన్ సంభాషణపై ఆయన 'ఎక్స్'లో పోస్ట్ పెట్టారు. "నల్ల సముద్రం ద్వారా ధాన్యం ఎగుమతులను రష్యా అడ్డుకోవడం గురించి మేం చర్చించాం. ఫుడ్ కారిడార్లను ఏర్పాటు చేయడంలో మధ్యవర్తిత్వం వహించేందుకు భారత్ సిద్ధంగా ఉంది. సముద్ర మార్గాల దిగ్బంధనంతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడటంతోపాటు కోట్లాది మంది ప్రజలు బాధపడుతున్నారనే విషయాన్ని రష్యా అర్థం చేసుకోవాలి" అని తెలిపారు.

ప్రేమను అంగీకరించలేదని.. ఆమె ఇంట్లోనే యువకుడి ఆత్మహత్య

మొదటిపేజీ తరువాయి

ఏపీలోని పశ్చిమగోదావరి జిల్లా ఆచంట మండలం శేషమ్మచెరువుకు చెందిన శివకుమార్ (25) ఓ ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి. గత కొన్నేళ్ల నుంచి కుటుంబ సభ్యులతో కలిసి హైదరాబాద్‌లోని కొత్తపేటలో నివాసం ఉంటున్నాడు. కొన్నేళ్ల క్రితం వనస్థలిపురం ప్రాంతంలో నివాసం ఉంటున్న 22 ఏళ్ల ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగినితో అతడికి పరిచయం ఏర్పడి, స్నేహంగా మారింది.

ఈ క్రమంలో ఆదివారం రాత్రి యువకుడు మద్యం సేవించి, యువతి ఇంటికి వెళ్లాడు. తన ప్రేమను ఒప్పుకోవాలని కోరాడు. పలుమార్లు అడిగినా ఆమె ఒప్పుకోలేదు. అతని స్నేహితునికి ఫోన్ చేయగా... క్యాబ్ బుక్ చేసి పంపించాలని చెప్పగా.. ఆటో బుక్ చేసింది. ఆటో ఇంటికి రాగానే.. అతడు మనస్తాపం చెంది ఆమె ఇంట్లోనే ఫ్యానుకు ఉరేసుకున్నాడు. ఆ యువతి, ఆటో డ్రైవర్, స్థానికులకు సమాచారం ఇచ్చి, తలుపు తెరిచేసరికి మృతి చెందాడు. సంఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఇరాన్‌పై దాడులు ఉండకపోవచ్చు: ట్రంప్

మధ్యంతర ఎన్నికల్లో ఓటమికి దారితీసిన పలు అంశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వెనక్కి తగ్గుతున్నట్లు కనిపిస్తోంది. ఇరాన్ పై మళ్లీ దాడులు పునఃప్రారంభించకపోవచ్చని తాజాగా చెప్పారు. ప్రస్తుతం యుద్ధాన్ని ముగించేలా ఒప్పందం కుదుర్చుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ట్రంప్ స్పందించారు. అదే సమయంలో యుద్ధం చేసే ఆప్షన్‌ను కూడా తన వద్ద ఉంచుకున్నట్లు హెచ్చరించారు.

"ఇరాన్ అణు కార్యక్రమం విషయంలో ఒప్పందం కుదిరి, హర్మూజ్ జలసంధి తిరిగి తెరుచుకుంటే.. మళ్లీ ఆ దేశంపై దాడులు జరిగే అవకాశం చాలా తక్కువ. అదే సమయంలో చర్చలు విఫలమైతే మళ్లీ దాడులకు వెనకాడబోం. మా వద్ద మూడు విమాన వాహక నౌకలు సిద్ధంగా ఉన్నాయి. గంటల వ్యవధిలో ఇరాన్‌లో 38 వంతెనలను ధ్వంసం చేయగలం" అని ట్రంప్ వెల్లడించారు.

ఇటీవల ఇరాన్, అమెరికా మధ్య శాంతి ఒప్పందం కోసం పలు ప్రయత్నాలు జరిగాయి . ఆ ప్రయత్నాలు జరుగుతున్నప్పుడే అమెరికా దాడులు చేసింది. ఇటీవల మధ్యంతర ఎన్నికల్లో యూఎస్ కాంగ్రెస్‌లో డెమోక్రాట్లకే ఆధిపత్యం లభించింది.

కొత్త పాస్‌పోర్టు ఇవ్వండి.. బంగ్లాదేశ్‌కు హసీనా విజ్ఞప్తి



భారత్‌లో ఆశ్రయం పొందుతున్న బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా స్వదేశానికి వెళ్లేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే కొత్త పాస్‌పోర్టు, జాతీయ గుర్తింపు కార్డు జారీ చేయాలని ఆమె బంగ్లాదేశ్ ను అభ్యర్థించారు. ఈ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని తన న్యాయవాది ద్వారా దిల్లీలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌కు ఓ లేఖను ఈమెయిల్ చేశారు. హసీనా పార్టీ 'అవామీ లీగ్' ఈ విషయాన్ని ధ్రువీకరించింది. లండన్‌లోని మ్యాట్రిక్స్ ఛాంబర్స్‌లోని తన న్యాయ ప్రతినిధుల ద్వారా కూడా ఆమె బంగ్లాదేశ్‌కు ఈ మేరకు విజ్ఞప్తి చేశారు.

హసీనా సమర్పించిన దరఖాస్తుల ప్రామాణికతను, ఈ విషయంలో చట్టపరమైన అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తోందని బంగ్లాదేశ్ హోం మంత్రి సలాహుద్దీన్ అహ్మద్ చెప్పినట్లు అధికారిక బీఎస్ఎస్ వార్తాసంస్థ తెలిపింది. ఆ పత్రాల కోసం దరఖాస్తు చేసేందుకు హసీనాకు ఏదైనా చట్టపరమైన హక్కు ఉందా? అనే విషయాన్ని విదేశాంగ, న్యాయశాఖలు పరిశీలిస్తున్నాయని చెప్పారు. మరోవైపు.. హసీనా విజ్ఞప్తిని హాస్యాస్పదమైనదిగా విదేశాంగశాఖ సహాయమంత్రి హుమాయున్ కొబిర్ పేర్కొన్నారు. ఆమెకు మరణశిక్ష పడిందని, ఉగ్రవాదులకు బంగ్లాదేశ్ పాస్‌పోర్టులను జారీ చేయదని వ్యాఖ్యానించారు. ఆమె నిజంగా స్వదేశానికి తిరిగి రావాలనుకుంటే.. అప్పగింత ఒప్పందం కింద తనను అప్పగించమని భారత్‌ను కోరాలన్నారు.

సైబర్ దాడులు.. పాత ఏపీఐలను వెంటనే తొలగించండి: సజ్జనార్

మొదటిపేజీ తరువాయి

ఏఐ ఆధారిత సైబర్ దాడులు జరుగుతున్న తరుణంలో మరింత అప్రమత్తంగా ఉండాలని బ్యాంకులు, ఆర్థిక సంస్థలు, క్విక్ కామర్స్ సంస్థలను హైదరాబాద్ సీపీ సజ్జనార్ హెచ్చరించారు. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు భద్రతా వ్యవస్థల్ని బలోపేతం చేయాలన్నారు. థర్డ్ పార్టీ మాడ్యూళ్లు, ఏపీఐ సేవలకు పటిష్ఠ రక్షణ కల్పించాలన్నారు. "పాత సాఫ్ట్‌వేర్లు, భద్రత లేని ఏపీఐలతో సైబర్ ముప్పు పొంచి ఉంది. సైబర్ నేరగాళ్లు ఏఐ ఏజెంట్లతో ఆర్థిక సంస్థల నెట్‌వర్క్‌లలో లోపాలను గుర్తిస్తున్నారు. పేమెంట్ ఏపీఐల ద్వారా మ్యూల్ ఖాతాల్లోకి నిధులు మళ్లిస్తున్నారు.

అందువల్ల వినియోగంలో లేని పాత ఏపీఐలను వెంటనే తొలగించాలి. నగదు విడుదల చేసే వ్యవస్థలకు పటిష్ఠ భద్రత కల్పించాలి. అసాధారణ లావాదేవీలను గుర్తించేలా పరిమితులు విధించాలి. నగదు బదిలీకి ముందు పూర్తి స్థాయి కేవైసీ తప్పనిసరి చేయాలి. భారీ లావాదేవీలకు ఉన్నతాధికారుల ఆమోదం తప్పనిసరి చేయాలి. సైబర్ దాడులను ఎదుర్కొనేందుకు రెడ్ టీమ్ మాక్ డ్రిల్ నిర్వహించాలి. ఐటీ, సైబర్ భద్రతా బృందాలు సమన్వయంతో పని చేయాలి. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కు కాల్ చేయాలి. cybercrime.gov.inలో ఫిర్యాదు చేయాలి" అని సజ్జనార్ సూచించారు.

తెలంగాణలో జనగణనకు నోటిఫికేషన్ జారీ

మొదటిపేజీ తరువాయి

రాష్ట్రంలో జనగణనకు తెలంగాణ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. జనవరి 25 నుంచి ఫిబ్రవరి 28 వరకు రాష్ట్రంలో జనాభా లెక్కల సేకరణ జరగనుంది. మార్చి 1 నుంచి 5 వరకు రివిజినల్ రౌండ్ నిర్వహిస్తారు. జనవరి 10 నుంచి 24 వరకు యాప్, వెబ్‌సైట్ ద్వారా సెల్ఫ్ ఎన్యుమరేషన్ విధానంలో ప్రజలే స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం కూడా ఉంది. కేంద్ర ప్రభుత్వ గెజిట్ నోటిఫికేషన్‌కు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో మే 11 నుంచి జూన్ 9 వరకు మొదటి విడతలో ఇళ్ల గణన పూర్తయింది. రెండో విడతలో జనాభా లెక్కల సేకరణ కోసం ఇప్పటికే సన్నాహక సమావేశాలతో పాటు సిబ్బంది నియామకం, శిక్షణ ప్రక్రియ జరుగుతోంది.

కేసీఆర్ అప్పులకు రూ.లక్షల కోట్ల వడ్డీ

మొదటిపేజీ తరువాయి

ఎన్ని దశాబ్దాలు గడిచినా మన ప్రాజెక్టులు పూర్తి చేయలేదు. మనకు కావాల్సింది ఇచ్చేటోడు.. 75 ఏళ్లలో ఎవరూ రాలేదు.

పాలమూరు నుంచి ఎంపీగా గెలిచిన కేసీఆర్ జిల్లా రుణం తీర్చుకుంటారని ఆశించాం. పాలమూరు జిల్లా నుంచి పోటీ చేసి కేసీఆర్ సీఎంగా గెలవాలని ఆశించారు. కానీ, కేసీఆర్ మాత్రం పాలమూరు జిల్లా ప్రజల గుండెల మీద తన్ని గజ్వేల్‌కు వెళ్లారు. నాడు సాధించిన మక్తల్-నారాయణపేట ప్రాజెక్టును పక్కన పెట్టారు. మరోసారి మక్తల్-నారాయణపేట-కొడంగల్ పథకానికి కార్యరూపం ఇస్తే.. దాన్ని కూడా అడ్డుకుంటామని అంటున్నారు. అలాంటి వారు తెలంగాణకు అవసరమా?" అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సభలో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, వాకిటి శ్రీహరి, టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పట్నం నరేందర్‌రెడ్డిని బేషరతుగా విడుదల చేయాలి: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వ నిరంకుశ వైఖరికి ఇది నిదర్శనమన్నారు. "పరామర్శించేందుకు వెళ్తున్న నాయకుడిని అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది? బాధిత కుటుంబానికి అండగా నిలవడం కూడా ఇందిరమ్మ రాజ్యంలో నేరమైందా? నిర్బంధాలతో ప్రతిపక్షాలను భయభ్రాంతులకు గురిచేయడమే కాంగ్రెస్ పార్టీ పాలనగా మార్చుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వ కక్షసాధింపు చర్యలకు బీఆర్ఎస్ ఏమాత్రం భయపడదు. ప్రజల, కార్యకర్తల పక్షాన పోరాటం కొనసాగుతుంది. పట్నం నరేందర్‌రెడ్డిని ఎలాంటి షరతులు లేకుండా విడుదల చేయాలి" అని కేటీఆర్ డిమాండ్ చేశారు.

హైదరాబాద్ లో నీటిసమస్యకు పరిష్కారం: గోదావరి అదనపు జలాల పనులు పరిశీలన

మొదటిపేజీ తరువాయి

రాత్రివేళ పనుల కోసం ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పైప్‌లైన్ అనుసంధానానికి కీలకమైన రోడ్డు క్రాసింగ్ పనులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. రెండు మూడు రోజుల్లో రోడ్డు క్రాసింగ్ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. అదనంగా రెండు మూడు ప్రత్యేక కార్మిక బృందాలను రంగంలోకి దించాలని ఎండీ అశోక్ రెడ్డి సూచిస్తున్నారు.మిషన్ భగీరథ, అటవీశాఖ అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అవసరమైతే ఇతర ప్రాంతాల్లో పనులు తాత్కాలికంగా నిలిపివేసి యంత్రాలు, సిబ్బందిని వినియోగించాలన్నారు.

బియ్యం ధరల పెంపుపై ప్రభుత్వం సీరియస్!

మొదటిపేజీ తరువాయి

ఈ నేపథ్యంలో బియ్యం ధరల నియంత్రణకు రంగంలోకి దిగింది పౌరసరఫరాల శాఖ. రిటైలర్లకు హోల్‌సేల్ వ్యాపారులతో పనిలేదు.. నేరుగా మిల్లర్ల నుంచే బియ్యం తెప్పించుకోవచ్చువని స్పష్టం చేసింది. స్టాక్ సమస్యలుంటే జిల్లా పౌరసరఫరాల అధికారులను సంప్రదించాలని పేర్కొంది. పదేపదే అక్రమాలకు పాల్పడితే పీడీ యాక్ట్ ప్రయోగిస్తామని, 25 కిలోల బస్తాపై 26 కిలోల స్టిక్కర్ వేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొంది. అసలు వీక్రాపై అధిక ధరల నకిలీ స్టిక్కర్లు వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపింది.

■ బియ్యం రకాల వారీగా గరిష్ట ధరలు ఖరారు చేసిన ప్రభుత్వం!

- BPT, KNM రకాల బియ్యం కిలో గరిష్ట ధర రూ.66
- RNR, తెలంగాణ సోనా బియ్యం కిలో గరిష్ట ధర రూ.74
- HMT, JSR బియ్యం కిలో గరిష్ట ధర రూ.79
- నిర్ణయించిన ధరలకు మించి విక్రయిస్తే చర్యలు తప్పవు!
- బియ్యం ధరలపై ఫీల్డ్ లెవల్‌లో తనిఖీలు ముమ్మరం!
- వినియోగదారులు మోసపోకుండా

పాలమూరు అభివృద్ధికి అడ్డొస్తే తొక్కుకుంటూ ముందుకెళ్తాం.. డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు: సీఎం రేవంత్ రెడ్డి

లగచర్ల బహిరంగ సభలో కేసీఆర్, కేటీఆర్‌పై తీవ్ర విమర్శలు

రూ.9 వేల కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం

కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతామని వెల్లడి

లగచర్ల, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకునే శక్తులు ఎవరైనా సరే సహించేది లేదని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా కొడంగల్‌కు కృష్ణా జలాలను తీసుకొచ్చి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. డిసెంబర్ నాటికి కృష్ణా జలాలను తీసుకొచ్చి కొడంగల్‌లోని బీడు భూములను సస్యశ్యామలం చేస్తానని హామీ ఇచ్చారు. లగచర్లలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ గత పాలకులపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

75 ఏళ్లుగా తీరని పాలమూరు ప్రజల కష్టాలు

బూర్గుల రామకృష్ణారావు నుంచి ఇప్పటివరకు ఎంతోమంది పాలమూరు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహించినా ఈ ప్రాంతంలో వలసలు ఆగలేదని సీఎం అన్నారు. సాగునీటి ప్రాజెక్టులు పూర్తికాక, పొలాలకు నీళ్లు అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 75 ఏళ్లుగా పాలమూరు ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడమే తప్ప, వాటికి శాశ్వత పరిష్కారం పొందలేకపోయారని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం వస్తే కష్టాలు తీరుతాయని, పాలమూరు ప్రాజెక్టులు పూర్తవుతాయని ఆశించామని, పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్‌ను గెలిపించిన ప్రజలు ఆయనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని గుర్తు చేశారు. అయితే తెలంగాణ వచ్చిన తర్వాత ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కేసీఆర్ పాలమూరు జిల్లా ప్రయోజనాలను విస్మరించారని విమర్శించారు. పదేళ్లపాటు ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసి పాలమూరు అభివృద్ధిని అడ్డుకున్నారని ఆరోపించారు.

అప్పుల భారం మోస్తూనే సంక్షేమ పాలన

గత పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం రూ.8.11 లక్షల కోట్ల అప్పు చేసిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ప్రస్తుతం ప్రతి సంవత్సరం గత ప్రభుత్వ అప్పుల చెల్లింపుల కోసం సుమారు రూ.80 వేల కోట్లు వెచ్చించాల్సి వస్తోందన్నారు. తమ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 34 నెలల్లో రూ.2 లక్షల కోట్లకుపైగా అప్పుల చెల్లింపులు చేసినట్లు వెల్లడించారు. తనకు అప్పులు చేసే అలవాటు లేదని, అబద్ధాలు చెప్పే అలవాటు అంతకన్నా లేదని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని 11 లక్షల మంది ఉద్యోగులకు ప్రతి నెలా మొదటి తేదీనే జీతాలు చెల్లించాలని నిర్ణయించామని తెలిపారు. 2024 జనవరి 1 నుంచి ప్రతి నెలా మొదటి తేదీన జీతాలు అందిస్తున్నామని చెప్పారు.

కేసీఆర్, కేటీఆర్‌పై ఘాటు వ్యాఖ్యలు

ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ నేతలు ప్రయత్నిస్తున్నారని సీఎం మండిపడ్డారు. మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభిస్తుంటే కేసీఆర్, కేటీఆర్ అడ్డుకుంటామని చెప్పడం





ఏమిటని ప్రశ్నించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ.. గడ్డం పెంచుకున్నంత మాత్రాన రేవంత్ రెడ్డి కాలేరని, రేవంత్ రెడ్డి కావాలంటే గుండె ధైర్యం, నమ్ముకున్న వారి కోసం నిలబడే తెగువ ఉండాలని అన్నారు. పది జన్మలు ఎత్తినా రేవంత్ రెడ్డి కాలేరని వ్యాఖ్యానించారు.

డిసెంబర్ నాటికి కొడంగల్‌కు కృష్ణా జలాలు

కొడంగల్ నియోజకవర్గంలోని బీడు భూములను పచ్చని పంట పొలాలుగా మార్చే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి ప్రకటించారు. డిసెంబర్ నాటికి కృష్ణా జలాలను తీసుకొచ్చి రైతుల పొలాలను తడుపుతామని హామీ ఇచ్చారు. పోలేపల్లి ఎల్లమ్మతల్లిపై ఆన వేసి ఈ మాట చెబుతున్నానని అన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా వాటిని అధిగమించి కృష్ణా జలాలను కొడంగల్‌కు తీసుకొస్తామని ధీమా వ్యక్తం చేశారు.

రూ.9 వేల కోట్లతో కొడంగల్ అభివృద్ధి

ఒకప్పుడు ఉన్నత విద్య కోసం కొడంగల్ విద్యార్థులు పక్క జిల్లాలకు, ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదని, ఇప్పుడు కొడంగల్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాల నుంచి విద్యార్థులు కొడంగల్‌కు వచ్చేలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఇప్పటికే రూ.9 వేల కోట్లతో కొడంగల్‌లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని, రాబోయే రోజుల్లో వేల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని వెల్లడించారు.

పాలమూరు ప్రజల అండ ఉంటే ఢిల్లీలోనైనా పోరాడుతా

కొడంగల్ ప్రజలు తనకు అండగా ఉంటే ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అయినా, మరెవరైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని రేవంత్ రెడ్డి అన్నారు. నిరంతరం పనిచేసి తెలంగాణను దేశంలోనే నంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. సంక్రాంతి తర్వాత 'ప్రజాబలం' పేరుతో ప్రజల్లోకి వస్తామని ప్రకటించారు. ఎల్లనినో ప్రభావాన్ని అందరూ కలిసికట్టుగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రజాబలంతో సునామీ సృష్టిస్తామని, ఆ సునామీలో మోదీ, కేడీ కొట్టుకుపోతారని వ్యాఖ్యానించారు. చివరగా జర్నలిస్టులు అధైర్యపడవద్దని, వారి సమస్యలను పరిష్కరించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

జితేష్‌అఅస్త్ర

వచ్చే ఎన్నికల్లో 100కు పైగా స్థానాలతో కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి వస్తుంది: టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధాని.. తెలంగాణలో మరోసారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి : టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 100కు పైగా స్థానాలు సాధించి మరోసారి అధికారంలోకి వస్తుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని, తెలంగాణలో రేవంత్ రెడ్డి మరోసారి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

మహబూబ్‌నగర్ అభివృద్ధిలో భాగస్వాములవుతున్న ప్రజలు, నాయకులు, పార్టీ కార్యకర్తలకు ఆయన మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేశారు. ప్రజల సహకారం, నాయకుల కృషి, కార్యకర్తల అంకితభావంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ మరింత ప్రజాబలాన్ని సంపాదించి, ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వస్తుందని మహేష్ కుమార్ గౌడ్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు పార్టీకి మరింత ప్రజాదరణ తీసుకొస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, దామోదర రాజనర్సింహ, శ్రీధర్ బాబు, వివేక్ వెంకటస్వామి, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్, ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ఉన్నతాధికారులు, పాల్గొన్నారు.

తెలంగాణ క్రైస్తవ నాయకుల ఐక్యతకు పిలుపు -- నవంబర్ 12న సికింద్రాబాద్‌లో ప్రత్యేక సమావేశం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:



తెలంగాణ రాష్ట్రంలో క్రైస్తవులపై జరుగుతున్న దాడులు, మతపరమైన వేధింపులు, బెదిరింపుల నేపథ్యంలో క్రైస్తవ సమాజ ఐక్యత, భద్రత, రాజ్యాంగబద్ధమైన హక్కుల పరిరక్షణ, న్యాయం కోసం తెలంగాణ క్రైస్తవ నాయకులు ఐక్యంగా ముందుకు రావాలని తెలంగాణ క్రైస్తవ ఐక్య వేదిక పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిషప్‌లు, ఆర్చ్‌బిషప్‌లు, సీనియర్ పాస్టర్లు, ప్రముఖ క్రైస్తవ నాయకులు, సంఘ పెద్దలు, వివిధ క్రైస్తవ సంఘాల ప్రతినిధులతో నవంబర్ 12 (గురువారం) ఉదయం 10:30 గంటలకు సికింద్రాబాద్‌లోని వైఎంసీఏ 3వ అంతస్తులో తెలంగాణ రాష్ట్ర క్రైస్తవ నాయకుల ఐక్య సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలంగాణ క్రైస్తవ ఐక్య వేదిక
అధ్యక్షుడు బిషప్ భాస్కర్ ములకల ప్రకటించారు. ఈ మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సికింద్రాబాద్ డీసీసీ ప్రెసిడెంట్ దీపక్ జాన్ మర్యాదపూర్వకంగా కలిసి కార్యక్రమానికి రావాల్సిందిగా
తెలంగాణ క్రైస్తవ ఐక్య వేదిక అధ్యక్షులు బిషప్ భాస్కర్
ఆహ్వానించారు. ఈ సందర్భంగా బిషప్ భాస్కర్ మాట్లాడుతూ, ఆల్మాస్‌గూడలో ఇద్దరు క్రైస్తవ మహిళలపై జరిగిన దాడి ఘటనను సమావేశం దృష్టికి తీసుకువచ్చి, బాధితులకు న్యాయం జరిగేలా ఐక్యంగా ప్రభుత్వాన్ని కోరేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి, హోంమంత్రి తక్షణమే స్పందించి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడంతో పాటు, రాష్ట్రంలోని క్రైస్తవుల రాజ్యాంగబద్ధమైన హక్కులు, మత స్వేచ్ఛ, ప్రాణ ఆస్తి భద్రతకు తగిన రక్షణ కల్పించాలని ఐక్య తీర్మానం చేయనున్నట్లుగా బిషప్ భాస్కర్ వెల్లడించారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో క్రైస్తవ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత -

రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి

రంగారెడ్డి, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:



సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున, ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై సంబంధిత శాఖల అధికారులు తక్షణమే స్పందించి, నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో రెవెన్యూ శాఖకు సంబంధించి 19, ఇతర శాఖలకు సంబంధించి 07, మొత్తం 26 దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు డాక్టర్ కె. కిరణ్మయి, చంద్ర రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ టవర్స్ ప్రాజెక్ట్ లలో "మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి" వేడుకలు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:





హైదరాబాద్ మహానగర పరిధిలోని ఆల్పాదయ వర్గాల సొంత ఇంటి కలలు నిజం చేస్తున్న ఇందిరమ్మ ఇల్లు టవర్స్ ప్రాజెక్టులలో దీపావళి వేడుకలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా దీపావళి నాడు 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి ' కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇల్లు టవర్స్ వద్ద హౌసింగ్ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకున్నారు. హైదరాబాద్ పరిసరాల్లో నివసిస్తున్న అల్పాదాయ వర్గాల కోసం లక్ష ఇండ్ల నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా పైలట్ ప్రాజెక్టు కింద నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాల్లో ఇల్లు కేటాయించిన లబ్ధిదారులతో కలిసి దీపావళి పండుగను ఆనందంతో జరుపుకున్నట్లు బోర్డు వైస్ చైర్మన్ మరియు హౌసింగ్ కమిషనర్ (వీసీ అండ్ హెచ్ సీ) వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని బండ్లగూడ, కార్వాన్‌లోని కుల్సుంపురా, కూకట్‌పల్లిలోని కేపీహెచ్‌బీ కాలనీ, మలక్‌పేటలోని గడ్డిఅన్నారం, మల్కాజిగిరిలోని కౌకూర్, మేడ్చల్‌లోని పోచారం, నాంపల్లిలోని రెడ్‌హిల్స్, రాజేంద్రనగర్‌లోని మైలార్‌దేవ్‌పల్లి, శేరిలింగంపల్లిలోని రాయదుర్గం ప్రాజెక్టు స్థలాల్లో చీఫ్ ఇంజినీర్, సంబంధిత ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, అసిస్టెంట్ ఎస్టేట్ అధికారులు వేడుకలను నిర్వహించి, వాటిలో పాల్గొన్నారు.

లాటరీ ద్వారా ఎంపికైన ఇండ్ల కేటాయింపుదారులు తమకు ఫ్లాట్లు నిర్మించనున్న ప్రాజెక్టు స్థలాలకు కుటుంబ సభ్యులతో కలిసి వచ్చి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. అక్కడ దీపావళిని జరుపుకోవడం పట్ల హాజరైన కేటాయింపుదారులందరూ సంతోషం వ్యక్తం చేశారు.
కుల మతాలకు అతీతంగా పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు పాల్గొని, కాబోయే తమ ఇరుగు పొరుగు వారితో సంతోషంగా గడిపారు.

ఐఎన్ఎస్ చిల్కాలో అతిపెద్ద అగ్నివీరుల బ్యాచ్ పాసింగ్ అవుట్ పరేడ్



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

భారత నౌకాదళ ప్రధాన ప్రాథమిక శిక్షణ కేంద్రం ఐఎన్ఎస్ చిల్కాలో నవంబర్ 13న తొమ్మిదో బ్యాచ్ అగ్నివీరులు, భారత తీర రక్షక దళం నావిక్‌ల పాసింగ్ అవుట్ పరేడ్ నిర్వహించనున్నారు. నౌకాదళాధిపతి అడ్మిరల్ కృష్ణ స్వామినాథన్ ముఖ్య అతిథిగా హాజరై పరేడ్‌ను సమీక్షించనున్నారు.

మొత్తం 3,300 మందికి పైగా శిక్షణార్థులు 16 వారాల ప్రాథమిక శిక్షణను పూర్తి చేసుకోనున్నారు. ఐఎన్ఎస్ చిల్కా నుంచి శిక్షణ ముగించుకుంటున్న అతిపెద్ద బ్యాచ్ ఇదే. యువతను క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యం, వృత్తిపరమైన నైపుణ్యాలు కలిగిన సముద్ర యోధులుగా తీర్చిదిద్దేలా శిక్షణ అందించారు.

విద్యాబోధన, శారీరక వ్యాయామం, ఈత, పరేడ్, బహిరంగ కార్యకలాపాలు, శిబిరాలతోపాటు నాయకత్వం, వ్యక్తిత్వ వికాసం, సమష్టి కృషికి ప్రాధాన్యం ఇచ్చారు. కర్తవ్యం, గౌరవం, ధైర్యం అనే నౌకాదళ విలువలను పెంపొందించారు.దక్షిణ నౌకాదళ కమాండ్ అధిపతి వైస్ అడ్మిరల్ సమీర్ సక్సేనా అధ్యక్షతన ముగింపు కార్యక్రమం జరగనుంది. ప్రతిభావంతులైన శిక్షణార్థులు, విజేత డివిజన్, ఉత్తమ శిక్షకుడికి పురస్కారాలు అందజేయనున్నారు. శిక్షణార్థుల ద్విభాషా పత్రిక 'అంకుర్'ను ఆవిష్కరించనున్నారు.

శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, నౌకాదళ మాజీ సిబ్బంది, ప్రముఖులు పాల్గొనే ఈ పరేడ్‌ను నౌకాదళ అధికారిక సామాజిక మాధ్యమాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు.

నసీమ్ అల్ బహర్ విన్యాసాలకు మస్కట్ చేరుకున్న ఐఎన్ఎస్ సూరత్

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:



భారత్--ఒమన్ నౌకాదళాల మధ్య జరిగే 15వ 'నసీమ్ అల్ బహర్' (సముద్రపు గాలి) ద్వైపాక్షిక సముద్ర విన్యాసాల్లో పాల్గొనేందుకు భారత యుద్ధనౌక ఐఎన్ఎస్ సూరత్ నవంబర్ 8న ఒమన్‌లోని మస్కట్ చేరుకుంది. విన్యాసాల అనంతరం ఇరు దేశాల నౌకాదళాలు సమన్వయ గస్తీ (కార్పాట్) నిర్వహించనున్నాయి.

నౌకాశ్రయ, సముద్ర దశల్లో జరిగే ఈ విన్యాసాల్లో పరస్పర నౌకల సందర్శనలు, కార్యాచరణ అంశాలపై చర్చలు, క్రీడా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇరు నౌకాదళాల సిబ్బంది అనుభవాలు, ఉత్తమ పద్ధతులను పంచుకోవడంతోపాటు సంయుక్తంగా పనిచేసే సామర్థ్యాన్ని, పరస్పర అవగాహనను పెంపొందించుకోనున్నారు.

భారత్--ఒమన్ మధ్య చిరకాల సంబంధాలపై ఏర్పడిన బలమైన సముద్ర భాగస్వామ్యానికి ఈ పర్యటన నిదర్శనంగా నిలుస్తోంది. ప్రాంతాల మధ్య భద్రత, అభివృద్ధికి సమగ్ర సహకారాన్ని ప్రోత్సహించే భారత ప్రభుత్వ 'మహాసాగర్' దృక్పథానికి అనుగుణంగా ఈ కార్యక్రమం సాగనుంది. 2025 నవంబర్ 24న జరిగిన 13వ సంయుక్త సైనిక సహకార కమిటీ సమావేశంలో ఏర్పడిన సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ఈ పర్యటన దోహదపడనుంది.

ఓల్డ్ సఫిల్‌గూడలో ఉచిత కంటి వైద్య శిబిరం

200 మందికి కంటి పరీక్షలు.. 20 మందికి క్యాటరాక్ట్ ఆపరేషన్లకు సిఫార్సు



మల్కాజిగిరి పరిధిలోని ఓల్డ్ సఫిల్‌గూడలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో లయన్స్ క్లబ్ ఆఫ్ సఫిల్‌గూడ గ్రేటర్ ఆధ్వర్యంలో మౌలాలి హౌసింగ్ బోర్డులోని ఎం.ఎస్. రెడ్డి లయన్స్ ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరంలో సుమారు 200 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి వైద్యులు తగిన సలహాలు, సూచనలు అందించారు. పరీక్షల్లో 20 మందికి క్యాటరాక్ట్ (కంటిలో శుక్లాలు) ఆపరేషన్లు అవసరమని గుర్తించి, తదుపరి చికిత్స నిమిత్తం ఎం.ఎస్. రెడ్డి లయన్స్ ఆసుపత్రికి సిఫార్సు చేశారు.ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ ఆఫ్ సఫిల్‌గూడ గ్రేటర్ అధ్యక్షుడు లయన్ బి. ప్రకాష్ రెడ్డి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా లయన్ డాక్టర్ జానిగ అశోక్ యాదవ్ పాల్గొన్నారు. అలాగే లయన్స్ క్లబ్ సభ్యులు శ్రావణి, అర్చన, నరేందర్, పాఠశాల ఇన్‌చార్జ్ ఆర్. వెంకటేశం, వైస్ ప్రిన్సిపాల్ తదితరులు పాల్గొన్నారు.పేదలకు, అవసరమైన వారికి ఉచితంగా కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరానికి స్థానికుల నుంచి మంచి స్పందన లభించింది. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఇటువంటి వైద్య శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

ఇదా ప్రజా పాలన..మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి...!





చావుకు కూడా పోలివ్వకుండా అడ్డుపడడం దుర్మార్గమైన చర్య అంటూ కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అన్నారు.సోమవారం తాను పరిగి మీదుగా వెళుతుంటే బహార్ పేట్ చౌరస్తాలో అడ్డుకున్న పోలీసులు.ఈ విషయం తెలుసుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకున్నారు. అనంతరం వారు విలేకరులతో మాట్లాడుతూ... మహబూబ్ నగర్ జిల్లా ఆస్పత్రిలో కోస్గి మండల పార్టీ అధ్యక్షులుగా పని చేసిన మాజీ సర్పంచ్, ఉద్యమకారుడు మరణించడంతో వారి అంత్యక్రియలకు వెళుతుంటే పోలీసులు అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.ఇది ప్రజా పాలన నా దుర్మార్గమైన పాలన నా అని ప్రశ్నించారు.మా పార్టీ నాయకులు చనిపోతే పరామర్శించే హక్కు కూడా మాకు లేదా అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత మూడు రోజులుగా 150 కోట్ల రూపాయలు ప్రజాధనం ఖర్చు చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్నారు అని అన్నారు.జన్మదిన వేడుకలకు ఇంత ఆర్భాటం అవసరమా అని అన్నారు. మీకు ఓటమి భయమే పట్టుకున్నదని నీవు ఖర్చుపెట్టిన ప్రజాధనం వృధాగా ఖర్చు పెట్టకుండా సన్న వడ్లకు ఇస్తానన్న బోనస్ ఇవ్వడం జరుగుతుంది అని అన్నారు.కొడంగల్ నియోజకవర్గం కొరకు 150 కోట్లు ఖర్చు చేసి జన్మదిన వేడుకలు జరుపు కుంటున్నావు కానీ రైతులకు మాత్రం రైతుబంధు ఎందుకు ఇవ్వడం లేదని అన్నారు.కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ... కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించడానికి వెళ్లే సమయంలో పోలీసులు అడ్డుకోవడం అప్రజా సామ్యం అని అన్నారు. రాష్ట్ర పరిపాలనలో పూర్తిస్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని అన్నారు.రానున్న రోజుల్లో రేవంత్ రెడ్డి ఓటమి ఖాయం తప్పదని మహేష్ రెడ్డి అన్నారు.

చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో క్రాకర్ దుకాణంలో భారీ అగ్నిప్రమాదం

భారీగా చెలరేగిన మంటలు
పేలుళ్లతో ఉలిక్కిపడ్డ చిలకలగూడ ప్రజలు
డీబీఆర్ షోరూం పక్కనే ప్రమాదం..
పూర్తిగా దగ్ధమైన బాణసంచా దుకాణం



సికింద్రాబాద్: చిలకలగూడ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీబీఆర్ షోరూం పక్కన ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో దుకాణంలోని బాణసంచా భారీ శబ్దాలతో పేలుతూ పూర్తిగా దగ్ధమైంది. మంటలు, పేలుళ్లతో పరిసర ప్రాంత ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ ఘటనతో సికింద్రాబాద్ ప్రాంతంలో ఒక్కసారిగా కలకలం రేగింది.

జనావాసాల మధ్య బాణసంచా దుకాణాల ఏర్పాటుపై ఆందోళన

ఈ ఏడాది జనావాసాల మధ్య, రద్దీగా ఉండే ప్రాంతాల్లో, ఫుట్‌పాత్‌లపై పెద్ద సంఖ్యలో బాణసంచా దుకాణాలు ఏర్పాటు చేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. గతంలో బాణసంచా దుకాణాలకు నిర్దిష్ట గార్డెన్ ప్రాంతాల్లోనే అనుమతులు ఇచ్చేవారని, ఈసారి మాత్రం ఎక్కడపడితే అక్కడ దుకాణాలకు అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రద్దీ ప్రాంతాల్లో బాణసంచా నిల్వలు ఉంచడం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

అనుమతులు ఎవరిచ్చారు? నిబంధనలు పాటించారా?

డీబీఆర్ షోరూం పక్కనే ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణానికి సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా? జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతంలో దుకాణం ఏర్పాటు చేయడానికి ఏ నిబంధనల ప్రకారం అనుమతి ఇచ్చారు? బాణసంచా నిల్వ విషయంలో భద్రతా ప్రమాణాలు పాటించారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

ప్రమాదంపై పూర్తి వివరాలు వెల్లడించాలి

అగ్నిప్రమాదానికి గల కారణాలు ఏమిటి? ఈ ఘటనలో ఎవరైనా గాయపడ్డారా? ప్రాణనష్టం ఏమైనా జరిగిందా? ఆస్తి నష్టం ఎంత జరిగింది? దుకాణానికి లైసెన్స్ ఉందా? అనే వివరాలను చిలకలగూడ పోలీసులు, సంబంధిత అగ్నిమాపక శాఖ అధికారులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రద్దీ ప్రాంతాలు, జనావాసాల మధ్య ఏర్పాటు చేసిన బాణసంచా దుకాణాలపై తనిఖీలు నిర్వహించి, నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

మెట్టుగూడలో ఘనంగా సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

లీర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకుని సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మెట్టుగూడ డివిజన్‌లో ఉన్న సెయింట్ ఆన్స్ ప్రేమ్ నివాస్ హోమ్ ఫర్ ది స్ట్రీట్‌లో ఘనంగా నిర్వహించారు.సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ జనరల్ సెక్రటరీ ర్యాల రాజేందర్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకలకు సికింద్రాబాద్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చేస్తున్న కృషిని నాయకులు కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో మరింత అభివృద్ధి సాధించాలని, ముఖ్యమంత్రి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు ప్రజలకు సేవలందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు బెన్న ఆంథోనీ, ప్రీతివ్ రాజ్, శ్రీను రెడ్డి, శైలేష్, అబ్దుల్ భాయ్, రఘు శ్రీను, టెంపుల్ శ్రీను, శ్రీధర్ రెడ్డి, గడ్డం మహేందర్, దీపక్, రఘు, వినయ్, గుంటి కృష్ణ, రాము, హనుమంతు రెడ్డి, రాజు, మహిళా నాయకురాళ్లు రూప, రూత్ క్లారి, కస్తూరి, సంతోషి తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీ తీగుల్ల పద్మారావు గౌడ్ గారిని కలిసిన

బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి. చంద్రశేఖర్ రావులి జీఎస్ఆర్ టీమ్ సభ్యులతో కలిసి పద్మారావు గౌడ్ గారికి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు



సికింద్రాబాద్: దీపావళి పండుగను పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ తీగుల్ల పద్మారావు గౌడ్‌ను బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జి.చంద్రశేఖర్ రావు జీఎస్ఆర్ టీమ్ సభ్యులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ అన్నగారికి దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జీఎస్ఆర్ టీమ్ సభ్యులు మరిపల్లి రవి, సయ్యద్ సద్దాం, వినోద్ కుమార్, మహమ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొని ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.

ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టుదాం

గ్రామ సర్పంచ్ అంజమని బాల్ రాజ్



వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు పడిపోతుండటంతో శాశ్వత పరిష్కారం చూపాలనే ఆలోచనతో ఇంటింటా ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టాలని నరసయ్యగూడ గ్రామ సర్పంచ్ అంజమోని బాల్ రాజ్ అన్నారు. నిర్ణయించారు. పల్లె ప్రగతిలో నిర్ణయం తీసుకుని ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వారు మాట్లాడుతూ.. వర్షపాతం తక్కువగా ఉన్న సమయంలో పంటలకు నీటి కొరత ఏర్పడకుండా నీటిని నీలువ చేసినచో ఉపయోగపడుతుందని వివరించారు.వర్షపు నీటిని సంరక్షించుకోవడం ద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతవరకు అధిగమించవచ్చని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ నగేష్, గ్రామ సెక్రెటరీ రేణుక, శ్రీరంగాపురం నర్సింలు, గ్రామ మహిళలు పాల్గొన్నారు.

మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తీగుల పద్మారావు గౌడ్ గారిని కలిసిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వేములవాడ మహాత్మ చారి గారు



దీపావళి పండుగ సందర్భంగా సికింద్రాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు మాజీ డిప్యూటీ స్పీకర్ శ్రీ తీగుల పద్మారావు గౌడ్ గారి ఇంటికి బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మరియు శ్రీ విరాట్ విశ్వకర్మ పరిరక్షణ సమితి అధ్యక్షులు శ్రీ వేములవాడ మహాత్మ చారి గారు వెళ్లి, పద్మారావు గారిని మరియు వారి కుటుంబ సభ్యులను కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వేములవాడ వంశీ కృష్ణ, జియా భాయ్, గౌస్ భాయ్, రాంబాబు, అస్గర్ అలీ, అజం భాయ్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సభకు బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



కొడంగల్ లో జరిగే సీఎం రేవంత్ రెడ్డి రైతు సభకు పరిగి మండలం రాపోలు గ్రామం నుండి రైతులతో కలిసి కాంగ్రెస్ పార్టీ మండల జాయింట్ సెక్రెటరీ గండు వెంకటేష్ ఆధ్వర్యంలో భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున బయలుదేరడం జరిగింది. గ్రామ ఉపాధ్యక్షుడు రాకేష్,పార్టీ సీనియర్ నాయకులు వీ. నరసింహారెడ్డి, వార్డు సభ్యులు రఫీ, గండు రాములు,పార్టీ సీనియర్ నాయకులు గండు రామచంద్రయ్య, కంచి రాములు, ఈశ్వరయ్య, షబ్బీర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ప్రధాని

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 09:

ఉత్తరాఖండ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఆ రాష్ట్ర ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దేవభూమి ఉత్తరాఖండ్ ఆధ్యాత్మిక వారసత్వం, అసాధారణ ప్రకృతి సౌందర్యానికి నిలయమని పేర్కొన్నారు. సుందరమైన పర్వతాలు, పవిత్ర నదులు, ప్రఖ్యాత చార్‌ధామ్ క్షేత్రాలు, ఘనమైన సాంస్కృతిక వారసత్వం రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపును తెచ్చాయని కొనియాడారు.

కష్టపడే తత్వం, ప్రతిభ, ప్రగతిశీల ఆలోచనలు కలిగిన ప్రజల భాగస్వామ్యంతో ఉత్తరాఖండ్ అన్ని రంగాల్లో అభివృద్ధి శిఖరాలను అధిరోహిస్తోందని ప్రధాని అన్నారు. రాష్ట్రం మరింత వేగంగా పురోగమిస్తుందన్న విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు, శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు.

అంతర్జాతీయ వాతావరణ సదస్సులో ప్రజల భాగస్వామ్యానికి ప్రాధాన్యం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

క్షేత్రస్థాయి సమస్యలు, ప్రజల అనుభవాల ఆధారంగా వాతావరణ విధానాలు రూపొందించాలి



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

వాతావరణ మార్పులపై రూపొందించే విధానాలు క్షేత్రస్థాయి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అంతర్జాతీయ వాతావరణ సదస్సు నిర్వహణకు ముందు ప్రజల అభిప్రాయాలు, స్థానిక సమస్యలు, సమాజంలోని వివిధ వర్గాల అనుభవాలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. ఈ నేపథ్యంలో నవంబర్ 28న వివిధ రంగాలకు చెందిన సుమారు 100 మంది ప్రతినిధులతో ప్రత్యేకంగా క్షేత్రస్థాయి సంప్రదింపుల సమావేశం నిర్వహించాలని ప్రతిపాదించారు. వాతావరణ మార్పుల ప్రభావాన్ని నేరుగా ఎదుర్కొంటున్న ప్రజల అభిప్రాయాలు, అవసరాలు అంతర్జాతీయ సదస్సులో ప్రతిబింబించాలన్నదే ఈ సమావేశం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. కేవలం నిపుణుల ప్రసంగాలు, సాంకేతిక అంశాలకే సదస్సును పరిమితం చేయకుండా ప్రజల అనుభవాలు, క్షేత్రస్థాయిలో అమలవుతున్న విజయవంతమైన కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మణికొండలోని ఓ నివాస సముదాయం చేపట్టిన భూగర్భ జలాల పునఃభర్తీ కార్యక్రమాన్ని; కన్హా శాంతివనంలో చేపడుతున్న మొక్కల పెంపకం, నేల సంరక్షణ కార్యక్రమాలను మంత్రి ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఇటువంటి ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలు విస్తృత గుర్తింపు పొందాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

రెండు రోజుల పాటు అంతర్జాతీయ సదస్సు

అంతర్జాతీయ వాతావరణ సదస్సును రెండు రోజుల పాటు నిర్వహిస్తూ, తక్కువ సంఖ్యలో ఉన్నప్పటికీ అత్యంత కీలకమైన అంశాలపై లోతైన చర్చలు జరిగేలా చూడాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి సూచించారు. అధిక సంఖ్యలో సమావేశాలు, ప్రసంగాలతో కార్యక్రమాన్ని గందరగోళంగా మార్చడం కంటే స్పష్టమైన లక్ష్యాలు, ఆచరణాత్మక పరిష్కారాలు, కొలవగల ఫలితాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు.

కీలక అంశాలపై చర్చలు

సదస్సులో ప్రధానంగా కింది అంశాలను చర్చించాలని ప్రతిపాదించారు.

- కరువు పరిస్థితులు, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనే ముందస్తు ప్రణాళికలు.
- నీటి భద్రత, భూగర్భ జలాల సంరక్షణ.
- వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యం పెంపు.
- అటవీ విస్తరణ, మొక్కల పెంపకం.
- ఎడారీకరణ నివారణ, నేల సంరక్షణ.
- స్వచ్ఛమైన గాలి, కాలుష్య నియంత్రణ.
- పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం.
- వాతావరణ పరిరక్షణకు అవసరమైన ఆర్థిక వనరుల సమీకరణ.
- వ్యర్థాల నుంచి విలువైన ఉత్పత్తుల తయారీ (వేస్ట్ టు వెల్త్).

వాతావరణ మార్పులపై చర్చలు కేవలం సమావేశాలకే పరిమితం కాకుండా, ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చే కార్యాచరణ ప్రణాళికలుగా మారాలని మంత్రి ఆకాంక్షించారు. స్థానిక స్థాయిలో విజయవంతమైన కార్యక్రమాలను గుర్తించి, వాటిని ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేసేలా అంతర్జాతీయ సదస్సు వేదిక కావాలని సూచించారు.

ప్రజానాయకుడు రేవంత్ అన్న గారి జన్మదిన వేడుకలు

ఇట్టి కార్యక్రమం 19వ డివిజన్ అధ్యక్షుడు పోలెపాకా అంజయ్య గారి అధ్వర్యములో జరిగింది.

గౌరవనీయులైన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారికి జన్మదిన శుభాకాంక్షలు. మరియు దేవుడు మీకు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలను, ప్రజా సేవలో మరిన్ని విజయాలను చేకూర్చాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాము సర్వదా మీ సేవలో...”

“మన ముఖ్యమంత్రి, నిరంతర శ్రామికుడు రేవంత్ అన్నకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తు మీ పాలనలో రాష్ట్రం సుభిక్షంగా, ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ.. హ్యాపీ బర్త్ డే అన్న! అని కేక్ కటింగ్ కార్యక్రమం చేసినారు.

ఇ కార్యక్రమములో ఆదివాసీ కాంగ్రెస్ రాష్ట్ర వైస్ చైర్మన్ కూరాకుల మల్లికార్జున్ గారు,మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మైనార్టీ చైర్మన్ (19 డివిజన్ కోఆర్డినేటర్)అజీజ్ బై గారు,శ్రీనివాస్ గారు, మల్లేష్, నవీన్, జెమినీ, అనిల్, సురేష్ గౌడ్, రమేష్,అంజయ్య, యాకుబ్, యదైయా, ఎలియా,కృష్ణ, వేణు,లాజర్,ఎం అంజయ్య, గణేష్, సమ్మయ్య,రాణి,స్వర్ణలత,ఆదము మరియు నాయకులు అభిమానులు కార్యకర్తలు పలుగొన్నారు.

మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం మాదారం గ్రామం..!

పరిగి మండలం మాదారం గ్రామానికి చెందిన గాండ్ల ఈశ్వరయ్య కి అనుకోని కారణాల వల్ల కాలును తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఆయన ఇబ్బందులను గుర్తించిన పెద్ద మాదారం గ్రామ ప్రజలు ఆయనకు అండగా నిలవాలని గొప్ప సంకల్పంతో ముందుకు వచ్చారు.గ్రామ సర్పంచ్ రాములు, ఉపసర్పంచ్, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు,గ్రామ ప్రజలు కలిసి తమ వంతు ఆర్థిక సహకారం అందించి గాండ్ల ఈశ్వరయ్య కి స్కూటీని కొనుగోలు చేసి అందించడం జరిగింది.ఒకరి కష్టాన్ని మన కష్టంగా భావించి, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు అని వారన్నారు.పెద్ద మాదారం గ్రామ ఐక్యత ఇలాగే కొనసాగాలి అని ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ మనమంతా అండగా నిలవాలి అని అదే నిజమైన మానవత్వం అని గ్రామస్తులు తెలిపారు.

ఆర్ఎన్ఐ కలిగిన పత్రికల్లో పనిచేసే విలేకరులను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి.

సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య..



తొర్రూర్:అక్రిడిటేషన్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని.. జర్నలిస్టు సంఘాలు కూడా సభ్యత్వం కోసమే సంఘంలో చేర్చుకోవడం కాకుండా ఉచిత వైద్యం ఉచిత విద్య అన్ని ప్రైవేటు ఆసుపత్రులు అన్ని ప్రైవేటు స్కూళ్లలో అందించే విధంగా సంఘటితంగా కృషి చేయాలని సీనియర్ వర్కింగ్ జర్నలిస్ట్ కొమ్మనబోయిన యాకయ్య, మాదిగ జర్నలిస్టుల ఫోరం జిల్లా నాయకులు వెల్తూరి పూర్ణ రామ్ చందర్ లు కోరారు. ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో వైద్యం చేయించుకుని ఇంటికి వచ్చిన మన ప్రగతి రిపోర్టర్ రాయిశెట్టి ఉపేందర్ ను తొర్రూరు పట్టణ కేంద్రంలోని అతని స్వగృహంలో సోమవారం వర్కింగ్ జర్నలిస్టులు ప్రమార్శించి ఆరోగ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ గుర్తింపు కలిగిన పత్రికల్లో పనిచేసే రిపోర్టర్లకు అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో రిపోర్టర్గా పనిచేసే వ్యక్తితో పాటు అతని కుటుంబ సభ్యులందరికీ అన్ని రకాల ఉచిత వైద్యం అందించాలని. రిపోర్టర్గా పనిచేసే ప్రతి విలేకరికి పాఠశాలల్లో ఉచిత విద్యా సౌకర్యం కల్పించే విధంగా జర్నలిస్టు సంఘాలు సంఘటితంగా కృషి చేయాలని అన్నారు. జర్నలిస్టు సంఘం సభ్యత్వం కోసం అవసరంలేని అక్రిడేషన్ కార్డు వైద్యం విద్యల కోసం అక్రిడేషన్ కార్డు ప్రామాణికం చేయడం ఎంతవరకు సమంజసమని అన్నారు. జర్నలిస్ట్ సంఘాలు అన్ని సంఘటితమై ఇలాంటి హక్కులను సాధించేలా ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ఈ పరామర్శలో జర్న లిస్ట్ మహంకాళి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా "మా ఇందిరమ్మ ఇంటి దీపావళి"



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "మా ఇందిరమ్మ ఇంటి దీపావళి" కార్యక్రమం పరిగి మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో దోమ వరలక్ష్మి ఇంట్లో మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, వైస్ చైర్మన్ హనుమంతు కమల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరి ఇంట్లో దీపావళి వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది అని ప్రతి పేద కుటుంబం ఆనందంగా పండుగ జరుపుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని వారు అన్నారు. ఈకార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ అయూబ్, నాయకులు గనేమోని శ్రీనివాస్,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దోమ శ్రీనివాస్, రాజేందర్,శంకర్,ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

13 ఏళ్లుగా అన్నదానం.. గొప్ప పుణ్యకార్యం

డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి



కోదాడ : నియమ నిష్ఠలతో దీక్షలో ఉన్న అయ్యప్ప స్వాములకు గత 13 ఏళ్లుగా నిరంతరాయంగా అన్నదానం చేయడం గొప్ప పుణ్యకార్యమని కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలంలో ఏర్పాటు చేసిన 13 వ సంవత్సరం అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నిర్వాహకుడు గాలి శ్రీనివాస్ నాయుడుతో కలిసి ప్రారంభించారు.
మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర పుల్లారెడ్డి – సుధారాణి, వారి కుమారుడు ప్రమోద్ రెడ్డిల ఆర్థిక సహకారంతో ప్రారంభమైన ఈ అన్నదానంలో మొదటి రోజు దాదాపు 1000 మంది స్వాములు అన్నప్రసాదం స్వీకరించారు. నేటి నుంచి 60 రోజుల పాటు నిరంతరాయంగా జరిగే ఈ అన్నదానాన్ని స్వాములు సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు, సీతారాం సింగ్, గంగిరెడ్డి రాకేష్ రెడ్డి కోరారు.



కిష్టాపురంలో అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం



చింతలపాలెం: మండలం కిష్టాపురం గ్రామంలో అధిక సాంద్రత పత్తి సాగుపై అవగాహన కార్యక్రమం, క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. హుజూర్‌నగర్ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చంద్రశేఖర్ పాల్గొని.. దగ్గర సాళ్లలో విత్తడం వల్ల కలిగే ప్రయోజనాలు, మొక్కలు అధిక ఎత్తు పెరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. అనంతరం అధిక సాంద్రత పత్తి క్షేత్రాన్ని సందర్శించి క్షేత్రస్థాయిలో సాగు విధానాలను వివరించారు.
ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా తక్కువ నీటితో, తక్కువ కాలంలో పండే పెసర, మినుము, అలసందలు, బొబ్బర్లు వంటి అపరాల పంటలు సాగు చేయాలని, పంట మార్పిడితో నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని సూచించారు. పత్తి కోత అనంతరం కట్టెలను తగులబెట్టకుండా రోటోవేటర్‌తో భూమిలో కలియదున్నితే సేంద్రియ పదార్థం పెరిగి నేల సారవంతమవుతుందన్నారు. మిరపలో పురుగులు, తెగుళ్ల నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి భవన్, గ్రామ సర్పంచ్, రైతులు పాల్గొన్నారు.

: వంద రోజుల వరి విత్తనాలకు వెతుకులాట



కోదాడ సాధారణంగా వరి పంట 120 రోజులకు చేతికొస్తుంది. యాసంగిలో నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకుని రైతులు 100 నుంచి 110 రోజుల్లో పంట చేతికొచ్చే రకాలపై ఆసక్తి చూపుతున్నారు. దీంతో ఆయా విత్తనాలకు డిమాండ్ పెరిగి కొరత ఏర్పడింది. కోదాడలో విత్తనాలు దొరక్క ఖమ్మం జిల్లా రైతులు హుజూర్నగర్లోనూ ఆరా తీస్తున్నారు. మార్చి, ఏప్రిల్లో నీటి ఎద్దడి, విద్యుత్ కోతల భయంతో స్వల్పకాలిక రకాల వైపు రైతులు మొగ్గ చూపుతున్నారు.

అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తున్న ఏడు ట్రాక్టర్ లను పట్టుకున్న రెవెన్యూ అధికారులు



సాలుర మండలంలోని ఇసుకు పాయింట్ల వద్ద నుండి వే బిల్ లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తు బోధన్ పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో అమ్ముతున్న ఏడు ఇసుక ట్రాక్టర్ లను బోధన్ రెవెన్యూ అధికారులు పట్టుకొని బోధన్ తహసీల్దార్ కార్యాయానికి తీసుకొచ్చి ఉంచారు. మరి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ఇట్టి ట్రాక్టర్ ల మీద రెవెన్యూ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే మరి

పథకం పనుల పురోగతిపై ప్రత్యేక దృష్టి సారించాలి

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



VB-G RAM G పథకంలో కూలీలకు పెద్దఎత్తున ఉపాధి పనులు కల్పించడంతో పాటు అభివృద్ధి పనుల అంచనాల రూపకల్పనను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయతీలో రోజుకు కనీసం 60 మంది కూలీలకు పనులు కల్పించేలా ఎంపీడీఓలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.అన్ని గ్రామ పంచాయతీల్లో మేట్లు, క్షేత్ర సహాయకుల వివరాలు, మొబైల్ నంబర్లను తప్పనిసరిగా నమోదు చేయాలన్నారు. జిల్లాలోని 1,800 చిన్న నీటిపారుదల చెరువులు, కాలువల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిబంధనల ప్రకారం అంచనాలు రూపొందించాలని, ఇందిరమ్మ ఇళ్లు, మ్యాజిక్ సోక్ పిట్స్, మహిళా సంఘాల గ్రామ సమాఖ్య భవనాల్లో మరుగుదొడ్ల నిర్మాణ అంచనాలను నవంబర్ 10లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

చేగుంటలో ఘనంగా ఆర్టీఐ చట్ట దినోత్సవ వేడుకలు

ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఆర్టిఐ
ప్రజలకు ప్రభుత్వాలకు వారధిగా ఆర్టీఐ





చేగుంట మండలం, ప్రభుత్వ పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించడంలో సమాచార హక్కు చట్టం కీలకపాత్ర పోషిస్తుందని ఎంపీడీఓ చిన్న రెడ్డి అన్నారు,అధికారులు, ఆర్టీఐ చట్టం దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆర్టీఐ సాధన కమిటీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు; ఈ సందర్భంగా సమాచార హక్కు చట్టం ప్రాముఖ్యత, ప్రభుత్వ విభాగాల నుంచి ప్రజలు సమాచారాన్ని పొందే హక్కు, చట్టం ద్వారా అవినీతిని అరికట్టే విధానాలపై ఎంపీడీవో చిన్నారెడ్డి, ఆర్టీఐ మండల బాధ్యులు సమగ్రంగా చర్చించారు; ప్రజాస్వామ్యంలో ప్రజలే సర్వోన్నతులని, సామాన్య పౌరుడు చట్టపరమైన హక్కులను సద్వినియోగం చేసుకుని సమాజహితానికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కొమ్ము సురేందర్ ఆర్టీఐ మండల అధ్యక్షుడు బిక్షపతి, , కార్యదర్శి చిక్కుడు మహేష్, ఎంపీడీవో చిన్నారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వేరో ఆత్మీయ సమ్మేళనం పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరించిన బీఆర్ఎస్ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిష నాగ రమేష్

ఈ నెల 22న హనుమకొండలోని కాళోజీ కళాక్షేత్రంలో నిర్వహించనున్న స్వేరో ఆత్మీయ



సమ్మేళనానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి బాడిష నాగ రమేష్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా స్వేరో అధ్యక్షుడు వావిలాల రవితేజ మాట్లాడుతూ జ్ఞాన సమాజ నిర్మాణంలో స్వేరోల పాత్ర కీలకమని పేర్కొన్నారు. జ్ఞాన సమాజ నిర్మాణమే స్వేరోల ప్రధాన లక్ష్యమని, ఈ లక్ష్య సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ నెల 22న జరిగే స్వేరో ఆత్మీయ సమ్మేళనానికి పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కొమురం ధనలక్ష్మి, జిల్లా యువ నాయకులు వావిలాల కిషోర్ కుమార్, వాజేడు మండల అధ్యక్షుడు తిప్పనపల్లి అనంత్, స్వేరో నాయకులు కొమురం పుల్లారావు, నితిన్, వికాస్, రమేష్, సంతోష్, ప్రదీప్, సుశాంత్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘంలో ఆధ్యాత్మిక శోభతో దీపావళి వేడుకలు

బిఆర్ఎస్ నాయకులు మంద జగన్



సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దీపావళి పండుగను పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం సభ్యులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి, దీపాలు వెలిగించి దీపావళి వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. సమాజంలో ఐకమత్యం, సోదరభావం, ప్రేమానురాగాలు పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ తౌటమ్ సతీష్, ఆమంచి రామకృష్ణ, పులి శివకుమార్, తిరుమల రవి, తిరుమల సంతోష్, మంద పాపయ్య, దిండిగల రమేష్, చింతకింది కృష్ణ, ఆమంచి రమణ తదితరులు పాల్గొన్నారు.

అంబానగర్‌లో మంద భవాని మురళి ఇంట్లో ఘనంగా లక్ష్మీ పూజ



సికింద్రాబాద్: దీపావళి పండుగను పురస్కరించుకుని బౌద్ధనగర్ డివిజన్ పరిధిలోని అంబానగర్‌లో ఉపాధ్యక్షులు మంద భవాని మురళి తమ నివాసంలో లక్ష్మీ పూజను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
ఈ సందర్భంగా లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు

వైద్య సదుపాయాల మెరుగుదలకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





జిల్లాలో ప్రభుత్వ వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, ప్రభుత్వ వైద్య కళాశాల, జనరల్ ఆసుపత్రిని రాష్ట్రంలోనే ఆదర్శ వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి మంజూరు చేసిన 2 నూతన అంబులెన్సులను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్, మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అశోక్, ఆర్.ఎం.ఓ. శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాణేష్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో డిస్ట్రిక్ట్ మినరల్ ఫౌండేషన్ (డిఎంఎఫ్) నిధుల నుంచి వైద్య రంగానికి 9 కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. గతంలో కొనుగోలు చేసిన వైద్య పరికరాలకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. వెంటిలేటర్ల కొరతను అధిగమించేందుకు 10కి పైగా నూతన వెంటిలేటర్లను కొనుగోలు చేయడం జరిగిందని, మాతా శిశు ఆసుపత్రి కోసం 4, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కోసం 6 చొప్పున మొత్తం 10 వెంటిలేటర్లను అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పటికే 4 కోట్ల రూపాయలకు పైగా విలువైన వైద్య పరికరాల కొనుగోలు పూర్తయిందని, అదనంగా 4.2 కోట్ల రూపాయల నిధులు మంజూరు కాగా, త్వరలోనే మరిన్ని ఆధునిక వైద్య పరికరాలను కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు మెరుగైన శస్త్రచికిత్స సేవలు అందించేందుకు సుమారు 80 లక్షల రూపాయల వ్యయంతో 2 ల్యాపరోస్కోపీ యూనిట్లను కొనుగోలు చేయడం జరుగుతుందని, వీటి ద్వారా తక్కువ రక్తస్రావంతో శస్త్రచికిత్సలు నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. హెచ్ఐవి, హెపటైటిస్-బి వంటి హైరిస్క్ రోగులకు మెరుగైన చికిత్స అందించేందుకు మాతా శిశు ఆసుపత్రిలో ప్రత్యేక ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, ఇందుకు సంబంధించిన నిధులు ఇప్పటికే మంజూరయ్యాయని తెలిపారు. ప్రజలకు అవసరమైన వైద్య పరికరాలు, శస్త్రచికిత్స సదుపాయాలను ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని, ఇతర ప్రాంతాలకు రిఫర్ చేయవలసిన పరిస్థితులు తగ్గించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రిలో రోజుకు సుమారు 1 వేయి 700 నుంచి 2 వేల మంది వరకు అవుట్ పేషెంట్లు వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాతో పాటు పొరుగు జిల్లాలు, ఇతర రాష్ట్రాల నుంచి కూడా రోగులు వస్తున్నారని, ఎలాంటి వివక్ష లేకుండా అందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. క్రిటికల్ కేర్ బ్లాక్ పూర్తయిన అనంతరం ఆసుపత్రిలో మొత్తం పడకల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని తెలిపారు. కొత్త ప్రభుత్వ ఆసుపత్రి భవనంలో ఆధునిక మౌలిక సదుపాయాలతో పాటు సాధారణ ఆక్సిజన్ సిలిండర్లపై ఆధారపడకుండా లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంక్ ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ట్రామా కేర్, క్రిటికల్ కేర్, ఐసియూ, మాతా శిశు వైద్య సేవలు, సాధారణ శస్త్రచికిత్సలు, డయాలసిస్, బ్లడ్ బ్యాంక్ తదితర అన్ని రకాల వైద్య సదుపాయాలు ఒకే ప్రాంగణంలో అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. ప్రధానంగా రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు పి.ఎం. రాహత్ పథకం అమలులో మంచిర్యాల జిల్లా రాష్ట్రంలో ముందంజలో ఉందని, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం వైద్య రంగానికి అందిస్తున్న సహకారంతో ఇద్దరు న్యూరాలజిస్టులు, ఒక యూరాలజిస్టు నియామకం జరిగిందని, సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు 15 పి.జి. సీట్లు మంజూరయ్యాయని, గైనకాలజీ, పిడియాట్రిక్స్, జనరల్ మెడిసిన్ విభాగాలలో వైద్య విద్యార్థులకు పి.జి. విద్యనభ్యసించే అవకాశం కలిగిందని తెలిపారు. వచ్చే ఏడాది సర్జరీ, అనస్థీషియా తదితర విభాగాలలో పి.జి. సీట్లు, భవిష్యత్తులో సూపర్ స్పెషాలిటీ కోర్సులు తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కార్డియాలజిస్టు నియామకంతో పాటు క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు దిశగా ప్రయత్నాలు కొనసాగుతున్నాయని తెలిపారు. లక్షెట్టిపేట ఆసుపత్రిలో ప్రస్తుతం రోజుకు కనీసం 300 మంది నుంచి 500 మంది వరకు వైద్య సేవలు పొందుతున్నారని, సీజన్‌లో రోగుల సంఖ్య మరింత పెరుగుతుందని తెలిపారు. వైద్య కళాశాల, ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి జనవరి 26, 2027వ తేదీ నాటికి అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేసి కొత్త భవనంలో వైద్య సేవలు ప్రారంభించే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. మంచిర్యాల జిల్లాను వైద్య రంగంలో రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపేందుకు సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నామని తెలిపారు.

మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మాట్లాడుతూ ప్రజలకు అత్యంత అవసరమైన రంగాలు వైద్యం, విద్య అని, ఈ రంగాలలో ప్రభుత్వ సేవలను బలోపేతం చేయడమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది పరిమిత వనరులతోనూ అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనులు మరో 2, 3 నెలలలో పూర్తయితే ప్రస్తుతం ఉన్న సమస్యలలో దాదాపు 50 శాతం పరిష్కారమవుతాయని తెలిపారు. క్యాత్‌ల్యాబ్ ఏర్పాటు చేసి, కార్డియాలజిస్టును నియమించేలా చర్యలు తీసుకుంటే గుండె సంబంధిత వ్యాధులకు జిల్లాలోనే మెరుగైన వైద్యం అందించవచ్చని తెలిపారు. హైదరాబాద్‌లో లభించే ఆధునిక వైద్య సదుపాయాలను ఇక్కడే అందుబాటులోకి తీసుకువచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పేదలకు ఉచితంగా వైద్యం అందించేలా కృషి చేస్తామని తెలిపారు. ప్రైవేట్ అంబులెన్స్ వారు వ్యాపార దృక్పథంతో కాకుండా సేవాభావంతో పని చేయాలని, రోగులను అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రులకు తరలిస్తూ, కమీషన్ల కోసం ప్రయత్నించే విధానాలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని తెలిపారు. అంబులెన్స్ సేవల నిర్వహణ, వివిధ మండలాల నుంచి ఆసుపత్రులకు రోగులను తరలించే దూరాలు, ఛార్జీలపై రాబోయే 10 రోజులలో సంబంధిత అధికారులతో సమావేశమై స్పష్టమైన నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడే విధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ప్రభుత్వ ఆసుపత్రికి 2 అంబులెన్సులను అందించడం జరిగిందని, అంతర్ జిల్లా రోగుల తరలింపుతో పాటు దూర ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు రవాణా సౌకర్యం కల్పించేందుకు ఇవి ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన ప్రారంభోత్సవాన్ని జనవరి 26వ తేదీన నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ వైద్య సేవలను మరింత విస్తరించి జిల్లాను వైద్య రంగంలో ఆదర్శంగా నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, సంబంధిత

ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో వ్యవహరించాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై అధికారులు సమన్వయంతో వ్యవహరించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశం మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. హాజీపూర్ మండలం గుడిపేట గ్రామానికి చెందిన దొమ్మటి సువర్ణ, దొమ్మటి అర్జున్ లు తాము 2015లో భూమి క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం డి.డి. తీశామని, ఇట్టి మొత్తాన్ని 2022లో ప్రభుత్వం అమలు చేసిన జి.ఓ.59 కు బదలాయించి తమ భూమిని క్రమబద్ధీకరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మందమర్రి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన పురుషోత్తం సంపత్ జాతీయ రహదారి 63 విస్తరణలో తన భూమి, గదులు పోతున్నాయని, పరిహారంతో పాటు భూమిని ఇప్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. లక్షెట్టిపేట మండలం సూరారం గ్రామానికి చెందిన తాటిపర్తి రమాదేవి గ్రామంలోని ఇండ్లను క్షేత్రస్థాయిలో విచారించి ఇంటి పన్ను నిబంధనల ప్రకారం విధించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. జనసేన పార్టీ ప్రతినిధులు ఆవుల సాగర్ జిల్లాలోని మందమర్రి – లంబడితండా మార్గంలో గల పెద్దవాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మండలం చౌటపల్లి గ్రామానికి చెందిన గుడెల్లి యశోద తమ తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూములకు ఉమ్మడి వారసులుగా ఉన్నామని, తమకు తెలియకుండా ఉమ్మడి భూముల క్రయవిక్రయాలు జరుపకుండా నిలుపుదల చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కోటపల్లి మండల కేంద్రానికి చెందిన మంత్రి సురేఖ ప్రభుత్వం ఉత్తర్వులు 59 ప్రకారం భూముల క్రమబద్ధీకరణ కొరకు చేసుకున్న దరఖాస్తును పరిశీలించి క్రమబద్ధీకరించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో 18 దరఖాస్తు వచ్చాయని, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కార చర్యలు వేగవంతం చేసి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వేయి స్తంభాల ఆలయంలో రేపటి నుంచి కార్తీక మాసోత్సవాలు

•నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, లక్ష దీపోత్సవం



చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో పరాభవ నామ సంవత్సర కార్తీక మాసోత్సవాలు నవంబర్ 10 మంగళవారం నుంచి డిసెంబర్ 8 వరకు నెల రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి డి. అనిల్ కుమార్ తెలిపారు.ఉత్సవాల సందర్భంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో భక్తుల కోసం క్యూలైన్లు, మంచినీటి సౌకర్యం, విద్యుత్ అలంకరణలు ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం ప్రముఖుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించనున్నారు.భక్తులు దీపాలు వెలిగించేందుకు ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు.ఈ నెల రోజుల పాటు కార్తీక పౌర్ణమి వేడుకలు, సామూహిక రుద్రాభిషేకాలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు, లక్ష దీపోత్సవం, సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించనున్నారు. ప్రతి సోమవారం కార్తీక పురాణ ప్రవచనాలతో పాటు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు ఏర్పాటు చేయనున్నారు.

ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు స్వామివారికి రుద్రాభిషేకాలు, ధాత్రి నారాయణ కళ్యాణోత్సవం, రుద్రేశ్వరి సమేత రుద్రేశ్వర స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకొని అభిషేకాదులు నిర్వహించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ డి. అనిల్ కుమార్ కోరారు.

హుజూర్‌నగర్ నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు ఉదయ బాబు చైర్మన్ మంద భిక్షం బెంజిమెన్ ఆధ్వర్యంలోఅన్ని మండలాలలో కేంద్రాలలో క్రైస్తవులకు స్మశాన వాటికలను కేటాయించాలి



హుజూర్‌నగర్ రెవెన్యూ డివిజన్ అధికారి వారికి నమస్కరించి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని క్రైస్తవుల మేము హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో గౌరవనీయులు మన ప్రియతమ నాయకులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రివర్యులు సహాయ సహకారాలతో 70 లక్షలతో స్మశాన వాటిక కేటాయించి అభివృద్ధి చేసినందుకు మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అలాగే మన నియోజకవర్గంలోని క్రైస్తవులు చనిపోతే ఖననం చేయించుటకు రోడ్డు పక్కనే దయానీయమైన పరిస్థితులను ఖననం చేసుకుంటు ఎన్నోఇబ్బందులు ఎదుర్కొంటున్నాము కావున మంత్రి వర్యులు కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి గారి సహాయ సహకారాలతో మిగిలిన గరిడేపల్లి మఠంపల్లి మేళ్లచెరువు చింతలపాలెం మండలాలలో ప్రభుత్వ భూమి కేటాయించి మాకు స్మశాన స్థలం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం విన్నవించుకుంటున్నాము ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సతీష్ మంద బెంజిమెన్ బిక్ష ం చైర్మన్ పాస్టర్స్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

అనుమతిలేని ఇటుక బట్టీలపై చట్టపరమైన చర్యలు: తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి.



– అనుమతి పత్రాలు సమర్పించాలని నిర్వాహకులకు ఆదేశాలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలంలో మండలంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలను మండల తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత కొన్ని సంవత్సరాలుగా పట్టించుకోని ఇటుక బట్టీల వ్యవహారంపై రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో దృష్టి సారించారు. ఇందులో భాగంగా ఇటుక బట్టీల నిర్వహణ ప్రాంతాలను తహసిల్దార్ పరిశీలించారు. బట్టీల నిర్వాహకుల నుంచి వివరాలు సేకరించడంతో పాటు, వాటి నిర్వహణకు సంబంధించిన అనుమతి పత్రాలను సమర్పించాలని ఆదేశించారు.ఏడూళ్ల బయ్యారం కేంద్రంగా మండల పరిధిలో పలు ఇటుక బట్టీలు కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బట్టీలు నిర్వహిస్తున్నారనే సమాచారంపై స్పందించిన రెవెన్యూ అధికారులు బట్టీలకు సంబంధించిన అనుమతులు, నిర్వహణకు అవసరమైన ధ్రువపత్రాలపై ఆరా తీస్తున్నారు. నిర్ణీత గడువులోగా పత్రాలు సమర్పించాలని నిర్వాహకులకు స్పష్టం చేసినట్లు తెలిసింది.

– అధికారుల తదుపరి చర్యలపై ఉత్కంఠ.

అధికారుల క్షేత్రస్థాయి పరిశీలనతో ఇటుక బట్టీల నిర్వాహకుల్లో చర్చ మొదలైంది. కేవలం పత్రాలు అడిగి వదిలేస్తారా? లేక నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న బట్టీలపై పూర్తిస్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకుంటారా? అన్నది ఇప్పుడు మండల ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. అనుమతులు లేని బట్టీలపై విచారణ జరిపి, ప్రభుత్వ ఆదాయానికి గండి పడకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అధికార యంత్రాంగం కదలడంతో, ఇకనైనా అక్రమ ఇటుక బట్టీల వ్యవహారానికి అడ్డుకట్ట పడుతుందా? అన్నది వేచి చూడాలి.

మండల కేంద్రంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం.



పినపాక ప్రాంతంలో నూతనంగా అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయనున్న నేపథ్యంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ ఏ ఈ వేణుగోపాల్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పినపాక ప్రభుత్వ ఆసుపత్రి, జూనియర్ కళాశాల, హైస్కూల్, బీసీ హాస్టల్, ఎస్సీ హాస్టల్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు.

అదనపు ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు పనుల కారణంగా ఈ అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ పినపాక అధికారి జి. వేణుగోపాల్ వెల్లడించారు. కావున సంబంధిత ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ శాఖకు సహకరించాలని కోరారు.

చలో నల్లగొండను జయప్రదం చేయాలి : అన్నవరపు కనకయ్య.



అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను, భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, అఖిల భారత కిసాన్ సభ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన చలో నల్లగొండ ప్రచార కార్యక్రమంలో ఆయన పినపాక మండలం, సీతారాంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. 2026 నవంబర్ 15 నుంచి 18 వరకు నల్లగొండ పట్టణంలో నిర్వహించనున్న అఖిల భారత కిసాన్ సభ 36వ జాతీయ మహాసభలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతులు, వ్యవసాయ కూలీల సమస్యలపై అనేక పోరాటాలకు పురిటిగడ్డగా నిలిచిన నల్లగొండలో జరిగే ఈ మహాసభలకు రాష్ట్రవ్యాప్తంగా రైతులు, వ్యవసాయ కార్మికులు, ప్రజాసంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరతో పాటు బోనస్ అందించాలని, అర్హులైన రైతులు, కౌలు రైతులకు రైతు భరోసా అమలు చేయాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు తక్షణమే పంటల బీమా అందించాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతులు, వ్యవసాయ కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాటాలు కొనసాగించాలని, చలో నల్లగొండ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నవరపు కనకయ్య పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మల వెంకన్న, మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, బోటుగూడెం సర్పంచ్ నూప బాపనమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు ఓర్సు ముత్యాలు



మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి ని నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలం వడ్డెర గూడెం బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు,యువ నాయకులు ఓర్సు ముత్యాలు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జగదీశ్వర్ రెడ్డి తో ఆత్మీయంగా మాట్లాడి పార్టీకి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.బిఆర్ఎస్ పార్టీ యువత మరింత చురుకుగా పనిచేయాలని,పార్టీ అధినేత కెసిఆర్ నాయకత్వంలో పార్టీ కోసం ప్రతి ఒక్కరు కృషిచేసి బిఆర్ఎస్ జెండా ఎగరేయాలని జగదీశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి,

•మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,





జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి, ఇంచార్జ్ జిల్లా పంచాయతీ అధికారి కిషన్, గృహ నిర్మాణ శాఖ పి.డి. బన్సీలాల్ లతో కలిసి మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, హౌసింగ్ ఏఈ లతో ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పింఛన్లు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యవేక్షిస్తున్నారని, అధికారులు క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని వేగవంతం చేయాలని తెలిపారు. 2వ విడత ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి అర్హులైన లబ్ధిదారులను త్వరితగతిన గుర్తించాలని, సంబంధిత ప్రజాప్రతినిధుల నుంచి వివరాలు సేకరించి క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపిన అనంతరం అర్హులైన పేదలకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించాలని తెలిపారు. ఇండ్లు మంజూరై నిర్మాణ పనులు ప్రారంభించని లబ్ధిదారుల వివరాలు సేకరించి, పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకోవాలని, అనర్హుల స్థానంలో అర్హులైన పేదలను గుర్తించి ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. హౌసింగ్ ఏఈలు ప్రతి ఇంటి నిర్మాణాన్ని దశల వారీగా ఫోటోలు తీసి ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని, పూర్తయిన ఇళ్ల వివరాలను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నిర్మాణాల పురోగతిని స్పష్టంగా చూపించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శులు జాబ్ కార్డుల వెరిఫికేషన్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని, ఇసుక, సిమెంట్ తదితర నిర్మాణ సామగ్రి, సదుపాయాలు అందుబాటులో ఉన్నందున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలలో ఆశించిన పురోగతి సాధించాలని తెలిపారు.
చేయూత పింఛన్ల పంపిణీ సక్రమంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించి, ఈ నెల 12వ తేదీలోగా అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏవైనా సాంకేతిక సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ నెల 12వ తేదీన కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని, 12 నుంచి 18వ తేదీ వరకు సంబంధిత ప్రజాప్రతినిధుల సమక్షంలో పింఛన్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ చేయాలని తెలిపారు. అర్హులైన పింఛనుదారుల ఖాతాలలో ఈ నెల 19వ తేదీన నగదు జమ అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.
ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతలు, పంట కుంటలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని, పట్టణ ప్రాంతాలలో రూఫ్‌టాప్ రెయిన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలని తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని వరి సాగును తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని, సాగునీటి చెరువులు, కాలువలలో పూడికతీత పనులు చేపట్టాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకోవాలని, పశువులకు అవసరమైన పశుగ్రాసం, త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు.
పంచాయతీ కార్యదర్శులు విధుల పట్ల చిత్తశుద్ధితో వ్యవహరిస్తూ తమ పనితీరును మెరుగుపరచుకోవాలని, సరైన కొలతల పుస్తకం (ఎం.బి.) నమోదు చేయకుండా బిల్లులు సమర్పించినా, చెల్లింపులు చేసినా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శులతో గూగుల్ మీట్ నిర్వహించి గ్రామాలలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, పనుల పురోగతి, పెండింగ్ సమస్యలపై సమీక్ష నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా, అభివృద్ధి పనులు నిర్దేశిత సమయంలో పూర్తి అయ్యేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు

బడుగు బలహీన వర్గాలకు, మహిళలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి గోదావరి హారతి సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం.









ఇందిరమ్మ ఇళ్ళు, సబ్సిడీ రేటుకు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 200 యూనిట్స్ విద్యుత్ వినియోగదారులకు ఉచిత కరెంటు, ప్రత్యేకించి నేటి నుండి లక్షలాదిమందికి, ప్రత్యేకించి మహిళలకు నూతనంగా ఆసరా పింఛన్లు అమలు చేస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రి బడుగు బలహీన వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన మధ్యతరగతి ప్రజలకు సన్న బియ్యం పేరుతో చేయూతనిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల రవికుమార్, కార్యదర్శి రామాచార్యులు తెలిపారు.
ఉభయ తెలుగు రాష్ట్రాల అభివృద్ధి, సకల జన సంక్షేమం కోసం దివ్య క్షేత్రం భద్రాద్రిలో ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న గోదావరి హారతి కార్యక్రమం నిర్వహిస్తున్న సందర్భంగా ఆదివారం దీపావళి పండుగ కావడం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినోత్సవం కావడంతో ముఖ్యమంత్రి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని శ్రీ సీతారామచంద్ర స్వామి వారికి, మహాలక్ష్మి దేవికి, గోదావరి మాతకు ప్రత్యేక పూజలు జరిపినట్లు పురోహితులు తెలిపారు.
సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు, మరియు శుభాశీస్సులు తెలియజేస్తున్నట్లు, భద్రాద్రి బ్రాహ్మణ పురోహిత సంఘం వారు తెలిపారు.
సర్వేజనా సుఖినోభవంతు.

తుంగపాడు మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగంపై ఆర్డీవోకి ఫిర్యాదు..



తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు ధీరావత్ శ్రీను నాయక్ మిర్యాలగూడ మండలం తుంగపాడు మోడల్ స్కూల్ నిధుల దుర్వినియోగం అలాగే అవకతవకలపై ఆర్డిఓకి ఫిర్యాదు చేసి వినతిపత్రం అందజేశారు,అనంతరం మాట్లాడుతూ కెరీర్ గైడెన్స్ కార్యక్రమానికి సంబంధించిన ఖర్చులు
కెరీర్ గైడెన్స్ కార్యక్రమం నిర్వహణ కోసం ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడిని పాఠశాలకు ఆహ్వానించి ఆయన బ్యాంకు ఖాతాలో రూ.5,000 జమ చేసారని అదేవిధంగా ఒక రిటైర్డ్ ప్రిన్సిపాల్ బ్యాంకు ఖాతాలో కూడా రూ.5,000 జమ చేసినట్లు సమాచారం ఉందని అన్నారు,పాఠశాలతో ప్రత్యక్ష సంబంధం లేని ఒక పాస్టర్ బ్యాంకు ఖాతాలో కూడా డబ్బులు జమ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని ఈ చెల్లింపులు ఏ ప్రాతిపదికన చేశారని వాటికి సంబంధించి అధికారిక అనుమతులు,బిల్లులు,వోచర్లు ఉన్నాయా అని అదే విదంగా మోడల్ స్కూల్ లో అనేక అంశాలపై విచారణ జరిపించవలసిందిగా కోరుతున్నామని
వివిధ వ్యక్తుల పేర్లపై బిల్లులు సమర్పించినట్లు ఆరోపణలు ఉన్నాయని లెక్చరర్స్ పేరుతో బిల్లులు తయారు చేసినట్లు అన్నారు,అదేవిధంగా ఇద్దరు ఉపాధ్యాయుల సతీమణుల పేరుతో ఎస్టీ నిధులకు సంబంధించిన బిల్లులు సమర్పించారని ఈ వ్యక్తుల పేర్లతో సమర్పించిన బిల్లుల వివరాలు వారి వెండర్ నమోదు వాస్తవంగా వస్తువులు లేదా సేవలు సరఫరా చేసిన ఆధారాలు చెల్లింపుల వివరాలను పరిశీలించాలని ఒక బుక్ స్టాల్ పేరుతో అధిక సంఖ్యలో బిల్లులు సమర్పించినట్లు అన్నారు,ఈ బిల్లుల ద్వారా ఏయే వస్తువులు కొనుగోలు చేసారో వాటిని పాఠశాలకు వాస్తవంగా సరఫరా చేశారా సంబంధిత స్టాక్ రిజిస్టర్లలో నమోదు చేశారా అనే అంశాలపై సమగ్ర విచారణ జరిపించాలని అన్నారు.

ఘనవిజయం చేకూర్చిన వాటర్లకు ధన్యవాదాలు

•సీతారాంపురం సౌత్ ఎంపీటీసీ చెరుకూరి స్రవంతి





పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం మండలం సీతారాంపురం సౌత్ గ్రామ ఎంపీటీసీ స్థానాలకి జరిగిన ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన చెరుకూరి ప్రసాదరాజు సతీమణి చెరుకూరి స్రవంతి విజయం సాధించడం పట్ల సీతారాంపురం సౌత్ గ్రామం చెరుకూరి నరసింహారాజు స్వగృహంలో శుభాకాంక్షలు సందడి గత మూడు రోజుల నుండి కొనసాగుతోంది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పశ్చిమగోదావరి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముదునూరి ప్రసాద్ రాజు సారధ్యంలో పోటీ చేసిన చెరుకూరి ప్రసాదరాజు సతీమణి స్రవంతి విజయం సాధించడం పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు ఎంపీటీసీగా గెలుపొందిన చెరుకూరి స్రవంతినీ కలసి శుభాకాంక్షలు పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు కొనసాగుతున్నాయి. సోమవారం సీతారాంపురం సౌత్ గ్రామం పిల్లి వారి పేటకు చెందిన గ్రామస్తులు మేడిది సంపత్ కుమార్, పిల్లి రఘు శాంతి, జోజుల సుశీల, దొండపాటి అమల, పిల్లి బేబీ సరోజిని, పట్టా భాగ్యలక్ష్మి మరి కొంతమంది పెద్దలు అభిమానులు ప్రత్యేక ఆటోలో ఎంపీటీసీ చెరుకూరి స్రవంతి స్వగృహానికి వచ్చి పూలదండలు వేసి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి ప్రార్థన జరిపి అభినందించారు. ఎంపీటీసీ పరిధిలో ప్రజలకు కావలసిన అభివృద్ధి కార్యక్రమాలు అతివేగంగా నిర్వహించి ఎంపిటిసి అభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వారు కోరారు. సీతారాంపురం సౌత్ ఎంపీటీసీ సభ్యురాలు చెరుకూరి స్రవంతి మాట్లాడుతూ నరసాపురం మండలం సీతారాంపురం సౌత్ గ్రామంలో ఎంపీటీసీ స్థానానికి జరిగిన ప్రతిష్టాత్మకంగా ఎన్నికలలో గెలిపించిన ఓటర్లకు మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెద్దలకు నాయకులకు అభిమానులకు కార్యకర్తలకు మరియు తమ విజయానికి సహకరించిన సీతారాంపురం సౌత్ గ్రామ పెద్దలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. అందరి సహకారంతో అభివృద్ధి కార్యక్రమాలు అత్యంత వేగంగా అమలు పరిచి ప్రజలకు విశిష్టమైన సేవలు అందించేందుకు తమ శక్తి వంచన లేకుండా పని చేస్తానని ప్రకటించారు. అలాగే భీమవరం నియోజవర్గం వెంప గ్రామము నుండి చెరుకూరి ప్రసాదరాజు అభిమానులు పెద్ద ఎత్తున ప్రత్యేక వాహనంలో తరలివచ్చి నూతనముగా ఎంపీటీసీ సభ్యురాలుగా ఎంపికైన చెరుకూరి స్రవంతిని కలిసి "శుభాకాంక్షలు" తెలిపారు. నరసాపురం నియోజకవర్గంలో నరసాపురం మొగల్తూరు మండలాల్లో ఏ ఎంపీటీసీ సభ్యునికి జరగని విధముగా ఇక్కడ ఎంపీటీసీ సభ్యురాలుగా ఎంపికైన చెరుకూరి స్రవంతి ఇంటి నందు మూడు రోజుల నుండి శుభాకాంక్షల చెబుతూ

నూతన ఎస్సై రఘును, సి ఐ వెంకటేశ్వరరావును సన్మానించిన సర్పంచ్ అరిగేల అలివేలు.





పినపాక మండలం, ఏడుళ్ల బయ్యారం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన రఘును, సిఐ వెంకటేశ్వరరావును పినపాక గ్రామ సర్పంచ్ అరిగేల అలివేలు, స్థానిక నాయకులతో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై , సి ఐ ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీస్ శాఖ మరింత సమర్థవంతంగా పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్ కోరారు.అలాగే ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో శాంతియుత వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ అసాంఘిక కార్యకలాపాలు, అక్రమాలకు అడ్డుకట్ట వేయడంలో పోలీస్ శాఖకు గ్రామపంచాయతీ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన ఎస్సై రఘు బాధ్యతల నిర్వహణలో విజయవంతం కావాలని సర్పంచ్ అరిగేల అలివేలు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల స్వతంత్ర రెడ్డి, వార్డు మెంబర్ సోంబోయిన చిన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఇచ్చిన తీర్పు ఇది.. అభివృద్ధికే ఓటు

•ద్వారకాతిరుమల మండలంలో కూటమి జయభేరి
•20కి 19 ఎంపీటీసీలు కైవసం
•8,590 మెజారిటీతో జడ్పీటీసీగా కరటూరి సత్య శ్రావణి విజయం





ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి అపూర్వ విజయం సాధించింది. మొత్తం 20 ఎంపీటీసీ స్థానాలకు గాను 19 స్థానాలను కూటమి కైవసం చేసుకుని తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుకుంది. ఇందులో టీడీపీ 16, జనసేన 2, బీజేపీ 1 స్థానంలో గెలుపొందగా, వైఎస్సార్‌సీపీకి కేవలం ఒక్క స్థానం మాత్రమే దక్కింది.మండల జడ్పీటీసీ స్థానంలో కూటమి బలపరిచిన అభ్యర్థి కరటూరి సత్య శ్రావణి 8,590 ఓట్ల భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఫలితాలు వెలువడగానే కూటమి శ్రేణుల్లో సంబరాలు మిన్నంటాయి. కార్యకర్తలు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవం జరుపుకున్నారు.

విజేతలు వీరే...

ద్వారకాతిరుమల 1 నుంచి పాకనాటి శేషుబాబు (751), ద్వారకాతిరుమల 2 నుంచి అందుగుల రాములు (333), చెలికనివారిపోతేపల్లి నుంచి సూరనేని మంజుల (435 మెజారిటీ), దొరసానిపాడు నుంచి ప్రశాంతి లక్కబత్తుల (97),గుండుగొలనుకుంట నుంచి యేపూరి పావని (459), పంగిడిగూడెం 1 నుంచి మద్దాల వీర వెంకట సుబ్బారావు (570), పంగిడిగూడెం 2 నుంచి పిల్లెల్లి వీరమ్మ (552), మంచిరాజుల నాగులపల్లి నుంచి నందమూరి శ్రీ త్రినాథ సుబ్బారావు (900), గున్నంపల్లి నుంచి గంజి కాశీ విశ్వనాథం (289), నారాయణపురం నుంచి కేతా విష్ణు కుమారి (1397), తిరుమలంపాలెం 1 నుంచి వడ్లమూడి హేమలత (ఏకగ్రీవం), తిరుమలంపాలెం 2 నుంచి చిలుకూరి సుబ్బారావు (76), తిమ్మాపురం నుంచి మల్లాది మల్లేశ్వరి (277), జాజులకుంట నుంచి మానుకొండ నరసింహం (250), కొమ్మర నుంచి గోతూరి సుగుణి (129), రామసింగవరం నుంచి కలసాని జగదీశ్వరి (651) టీడీపీ తరపున విజయం సాధించారు.పోతుగుచ్చివారి కన్నాపురం నుంచి పాము భోగేశ్వరరావు (457), గవర్నమెంట్ కొత్తపల్లి నుంచి తోటకూర తులసి (40) జనసేన తరపున, ఇడుగుల సాగం వంతు రాఘవపురం నుంచి బొడపాటి లిల్లీ పుష్ప (30) బీజేపీ తరపున గెలుపొందారు. రామన్నగూడెం నుంచి నార్ని నాగేశ్వరరావు (174) వైఎస్సార్‌సీపీ తరపున విజయం సాధించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ.. ఈ విజయం మండల ప్రజలందరి విజయమని పేర్కొన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీ నాయకత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకానికి ఇదే నిదర్శనమని అన్నారు. విజయం కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతకు ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు.

మాచర్ల కోర్టులో ఘనంగా లీగల్ సర్వీసెస్ డే

మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమం నిర్వహణ
ప్రతి పౌరుడికి న్యాయం పొందే హక్కు ఉంది -- న్యాయమూర్తి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్



మాచర్ల పట్టణంలోని స్థానిక ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) కోర్టు ప్రాంగణంలో సోమవారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో లీగల్ సర్వీసెస్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తులు, న్యాయవాదులు, పోలీసు అధికారులు పాల్గొని చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రిన్సిపల్ సివిల్ జడ్జి శ్రీరామ్ శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రతి పౌరుడికి సహజ న్యాయ సూత్రాలకు అనుగుణంగా న్యాయం పొందే హక్కు ఉందని తెలిపారు. న్యాయం అందరికీ సమానంగా అందించడమే న్యాయ సేవాధికార చట్టం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. లోక్ అదాలత్‌ల నిర్వహణ, వాటి ద్వారా కేసుల పరిష్కార విధానం, ప్రజలకు అందించే ఉచిత న్యాయ సేవల గురించి వివరించారు.అదనపు సివిల్ జడ్జి పి. ప్రశాంత్ మాట్లాడుతూ, వివిధ చట్టాలు, వాటి అమలు విధానాలపై అవగాహన కల్పించారు. రానున్న జాతీయ లోక్ అదాలత్‌లో అధిక సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు పరస్పర సహకారంతో కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వై. రమేష్ బాబు, ఎస్.కె. గౌస్ పాషా, సీనియర్ న్యాయవాది చలమకూరి నాగిరెడ్డి, జి. శ్రీనివాసరావు, జి.వెంకటేశ్వర్లు, పేర్ల వెంకటేశ్వర్లు, ఏ.ఉదయ్ కుమార్ రెడ్డి, పి.అనిల్ కుమార్, భీమా నరసింహారావు, టౌన్ ఎస్ఐ జి.జ్యోతి, డి.భూలక్ష్మి తదితర న్యాయవాదులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

నరసాపురంలో కూటమి క్లీన్ స్వీప్ ప్రజల నమ్మకానికి నిదర్శనం.. తుఫాన్ బాధితులకు ప్రతి పైసా పరిహారం అందిస్తాం: ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్

- రాజకీయ వివక్ష లేకుండా 36 వార్డులు, ప్రతి గ్రామాన్నీ ఆదర్శంగా తీర్చిదిద్దుతాం -- మీడియా సమావేశంలో ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్
- అభివృద్ధికి పట్టం కట్టిన నరసాపురం ప్రజానీకం.. 'అర్నబ్' తుఫాన్ నష్టం నుంచి నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో ఆదుకుంటాం: ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్
- మున్సిపల్, పరిషత్ ఎన్నికల్లో కూటమి విజయదుందుభి.. పంచాయతీ ఎన్నికల్లోనూ అదే స్ఫూర్తిని కొనసాగించాలి: ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్
- సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి పాలన.. నరసాపురం డంపింగ్ యార్డ్, శానిటేషన్ సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం: ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్





నరసాపురం నరసాపురం నియోజకవర్గ ప్రజలు 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన ఘనవిజయాన్ని కొనసాగిస్తూ, తాజాగా జరిగిన మున్సిపల్ మరియు స్థానిక సంస్థల (జడ్పీటీసీ, ఎంపీటీసీ) ఎన్నికల్లోనూ ఎన్డీఏ కూటమికి తిరుగులేని మెజారిటీని కట్టబెట్టారని రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పేర్కొన్నారు. నేడు నరసాపురం జనసేన పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు శిరస్సు వంచి పాదాభివందనాలు తెలియజేస్తూ, మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడిన ముఖ్యాంశాలు మున్సిపాలిటీ మరియు మండల పరిషత్ ఎన్నికల్లో కూటమి ఘనవిజయం. నరసాపురం మున్సిపల్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన కొత్తపల్లి శైలజ పట్టణ ప్రజలు 18 వేలకు పైచిలుకు ఓట్ల భారీ మెజారిటీని అందించారు. మున్సిపాలిటీలోని మొత్తం 36 వార్డులలో కూటమి ధర్మం ప్రకారం జనసేన 17 వార్డుల్లో పోటీ చేసి 15 వార్డులు, తెలుగుదేశం పార్టీ 17 వార్డుల్లో పోటీ చేసి 15 వార్డులు, బీజేపీ 2 వార్డుల్లో పోటీ చేసి 1 వార్డు గెలుచుకుని.. మొత్తం 31 వార్డులలో కూటమి విజయదుందుభి మోగించింది. ప్రత్యేకంగా పట్టణంలోని 5 ఎస్సీ వార్డులను (18, 22, 24, 33, 34 వార్డులు) కూటమి కైవసం చేసుకోవడం శుభపరిణామం. నరసాపురం మండల జడ్పీటీసీగా అద్దాల శ్రీసత్య 9 వేలకు పైచిలుకు ఓట్ల మెజారిటీతో గెలుపొందగా, నరసాపురం ఎంపీపీగా కొల్లాటి ఉషారాణి మొగల్తూరు జడ్పీటీసీ, ఎంపీపీ మరియు ఎంపీటీసీ అభ్యర్థులు భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈ నెల 23న మున్సిపల్ ప్రమాణ స్వీకారం మరియు వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది.

గత వైఎస్సార్సీపీ పాలనలో కేవలం తమ పార్టీ కౌన్సిలర్లు ఉన్న వార్డులకే పరిమితమైన తీరుకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం మొత్తం 36 వార్డులను సమాన దృష్టితో అభివృద్ధి చేస్తుంది. కూటమి కౌన్సిలర్లు లేని 5 వార్డుల్లో ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను నియమించి ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం. పట్టణ ప్రజలను ఏళ్లుగా వేధిస్తున్న డంపింగ్ యార్డ్ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపుతాం. పారిశుద్ధ్యం (శానిటేషన్), తాగునీరు, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాం. ఇప్పటికే మున్సిపల్ కమిషనర్, అధికారులతో కలిసి 31, 36 వార్డుల్లో పర్యటించి తక్షణ చర్యలు చేపట్టాం. 2019--24 మధ్య రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైఎస్సార్సీపీకి ప్రజలు 11 సీట్లతో బుద్ధి చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో రాష్ట్రం సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా ముందుకు సాగుతోంది. అమరావతి రాజధాని నిర్మాణంతో పాటు, 2027 గోదావరి పుష్కరాల నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. 1969 తర్వాత మళ్లీ ఆ స్థాయిలో నరసాపురం తీర ప్రాంతాన్ని 'అర్నబ్' తుఫాన్ అతలాకుతలం చేసింది. అయినప్పటికీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ముందస్తు ఆదేశాలతో తీర ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ఒక్క ప్రాణనష్టం కూడా జరగకుండా కాపాడుకున్నాం. ముఖ్యమంత్రి స్వయంగా నరసాపురం పర్యటించి దెబ్బతిన్న పంటలను పరిశీలించి, మెట్రేవు పునరావాస కేంద్రంలో మత్స్యకారులకు ధైర్యం చెప్పారు. విద్యుత్ పునరుద్ధరణ: తుఫాన్ ధాటికి నియోజకవర్గంలో సుమారు 2,000 విద్యుత్ స్తంభాలు నేలమట్టమయ్యాయి. పీఎం సూర్య ఘర్ పథకం కింద ఏర్పాటు చేసిన 500కు పైగా సోలార్ సిస్టమ్స్ దెబ్బతిన్నాయి. విద్యుత్ పునరుద్ధరణ కోసం ఆంధ్రప్రదేశ్ నుంచే కాకుండా తెలంగాణ నుంచి వచ్చిన 800 మందితో కలిపి మొత్తం 1,800 మందికి పైగా విద్యుత్ సిబ్బంది రేయింబవళ్లు శ్రమిస్తున్నారు. అతి త్వరలోనే అన్ని గ్రామాలకు పూర్తిస్థాయి విద్యుత్ అందిస్తాం. తుఫాన్ బాధిత మత్స్యకారులు మరియు చేనేత కార్మికులకు 50 కేజీల చొప్పున బియ్యం, కూరగాయలు, నిత్యావసరాలు అందజేశాం. పాక్షికంగా ఇళ్లు దెబ్బతిన్న వారికి, పునరావాస కేంద్రాల్లో ఉన్నవారికి 25 కేజీల బియ్యం ఇచ్చాం. వీటితో పాటు నియోజకవర్గంలోని మొత్తం 67,004 రేషన్ కార్డుదారులందరికీ 25 కేజీల చొప్పున ఉచిత బియ్యం అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. తుఫాన్ వల్ల 2,711 హెక్టార్లలో వ్యవసాయ పంటలు, 700 హెక్టార్లలో ఉద్యానవన పంటలు, 30,000 కొబ్బరి చెట్లు, వందలాది మామిడి, సపోటా తోటలు దెబ్బతిన్నాయి. గోదావరిలో 445 బోట్లు, 450 వలలు దెబ్బతిన్నాయి. నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం తరపున ప్రతి కొబ్బరి చెట్టుకు రూ. 1,500, మామిడి చెట్టుకు రూ. 3,000, కూరగాయల సాగుకు హెక్టారుకు రూ. 25,000 చొప్పున పరిహారం అందిస్తాం. అలాగే ఆక్వా రైతులకు, బోట్లు మరియు వలలు నష్టపోయిన మత్స్యకార సోదరులకు ప్రభుత్వ పరంగా పూర్తి పరిహారం అందించి ఆదుకుంటాం. ఈ నెల 24, 26 తేదీల్లో నరసాపురం మండలంలోని 28 పంచాయతీలు, మొగల్తూరు మండలంలోని 17 పంచాయతీలకు ఎన్నికలు జరగనున్నాయి. మున్సిపల్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో కూటమికి ఎలాగైతే అఖండ విజయాన్ని అందించారో, గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ కూటమి బలపరిచిన సర్పంచ్, వార్డు మెంబర్ అభ్యర్థులను గెలిపించి గ్రామాల సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జడ్పీటీసీలు, ఎంపీపీలు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోండి - జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీదేవి





బాల్య వివాహాలపై ప్రతిజ్ఞ

జాతీయ న్యాయ సేవల దినోత్సవం సందర్భంగా ఏలూరు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ భవనంలో సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కోర్టు న్యాయమూర్తి శ్రీమతి ఎన్.శ్రీదేవి మాట్లాడుతూ.. జాతీయ న్యాయ సేవల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఉచిత న్యాయ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని న్యాయ సేవలు పొందాలని పిలుపునిచ్చారు.జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఎన్.శ్రీలక్ష్మి మాట్లాడుతూ.. సమాజంలో జరుగుతున్న అకృత్యాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఇబ్బందుల్లో ఉన్నవారు ఎవరైనా ఉచిత న్యాయ సేవలను వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల వ్యతిరేకంపై ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ జి.నాగేశ్వరరావు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ పి.వెంకటేశ్వరరావు, నేతల రమేష్ బాబు, చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ (క్రాఫ్) జిల్లా సమన్వయకర్త ఆర్.వినోద్ కుమార్, జి.రాజ్యలక్ష్మి, సీనియర్ న్యాయవాది కూన కృష్ణారావు, అంగన్వాడీ, ఆశా వర్కర్లు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

మాచర్లలో 12 అక్రమ గ్యాస్ సిలిండర్లు సీజ్ - హోటల్ యజమానులపై కేసులు



మాచర్ల పట్టణంలోని వివిధ హోటళ్లలో అక్రమంగా నిల్వ ఉంచిన 12 గ్యాస్ సిలిండర్లను అధికారులు సీజ్ చేశారు. సోమవారం పల్నాడు జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి మాచర్ల పట్టణంలోని పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా అక్రమంగా నిల్వ ఉంచిన గ్యాస్ సిలిండర్లను గుర్తించారు. వెంటనే 12 సిలిండర్లను సీజ్ చేయడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన సంబంధిత హోటల్ యజమానులపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా అధికారి మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా గ్యాస్ సిలిండర్లను నిల్వ చేయడం, వాణిజ్య అవసరాలకు అక్రమంగా వినియోగించడం చట్టరీత్యా నేరమన్నారు. ఇటువంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అక్రమ నిల్వలపై తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.

దీపావళి కాంతుల్లో గ్రామోత్సవం



ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో దీపావళిని పురస్కరించుకుని స్వామివారి గ్రామోత్సవం వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అలంకరణలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఉత్సవ విగ్రహాలను పల్లకీలో ఉంచి ఆలయ ప్రదక్షిణగా గ్రామోత్సవం నిర్వహించారు.గ్రామోత్సవంలో స్వామివారి ముందు భక్తులు బాణసంచా, టపాసులు వెలిగించి సంబరాలు జరుపుకున్నారు. దీపావళి కాంతులతో ఆలయ ప్రాంగణం శోభాయమానంగా వెలిగిపోయింది.గ్రామోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. దీపావళి పండుగ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.

గుంటూరులో వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వర్ ని కలిసిన కొమెర, ఎన్నికైన కౌన్సిలర్లు





మాచర్లలో వడ్డెర కులం నుంచి ఎన్నికైన కౌన్సిలర్లు.. 17వ వార్డ్ మంజుల వెంకటేశ్వర్లు,15వ వార్డ్ తమ్మిశెట్టి ఏడుకొండలు,13వ వార్డ్ చల్లా నాగమణి భర్త చల్లా రాంబాబు,10వ వార్డ్ చల్లా రమణ కుమారుడు చల్లా సాంబ, యూనిట్ ఇంచార్జ్ పిట్ల వెంకట దుర్గా కిరణ్ కుమార్ లు కలిసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వడ్డెర సంక్షేమ కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మాచర్ల టిడిపి పార్టీ అధ్యక్షులు కొమెర దుర్గారావు, ఎన్నికైన కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

విక్రమ్ కాంగ్ కార్యకర్తను సత్కరించిన ఎంపీటీసీ పిచ్చుక రాజు



కుక్కునూరు: ఎన్నికల ప్రచారంలో తన కోసం కష్టపడిన కార్యకర్తల సేవలను గుర్తిస్తూ కుక్కునూరు--1 ఎంపీటీసీగా విజయం సాధించిన కూటమి టీడీపీ అభ్యర్థి పిచ్చుక రాజు, వికలాంగ కార్యకర్తను సయ్యద్ యాకూబ్ పాషాను తన నివాసంలో ఘనంగా సత్కరించారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయనకు పూలమాల వేసి, శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచార సమయంలో యాకూబ్ పాషా తన మూడు చక్రాల సైకిల్‌పై గ్రామంలో తిరుగుతూ కూటమి తరపున టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన పిచ్చుక రాజుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా తడుస్తూనే ప్రచారంలో పాల్గొని తన అంకితభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పిచ్చుక రాజు మాట్లాడుతూ.. యాకూబ్ పాషాతో పాటు తన విజయానికి సహకారం అందించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఎన్నికల సమయంలో తనకు అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఓటర్లను ఎప్పటికీ మరువబోనని, ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకుంటానని అన్నారు. తన విజయానికి సహకరించిన వారందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,

అక్రమ నాటుసారా తయారీకి తరలిస్తున్న 750 కిలోల బెల్లం పట్టివేత

అశోక్ లేలాండ్ ట్రక్కు స్వాధీనం.. ముగ్గురిపై కేసు నమోదు

నాటుసారా తయారీకి అక్రమంగా బెల్లం తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను ఎక్సైజ్ అధికారులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 750 కిలోల బెల్లంతో పాటు అశోక్ లేలాండ్ ట్రక్కును స్వాధీనం చేసుకున్నారు.

డిప్యూటీ కమిషనర్ దత్తురాజ్ గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ నవీన్ చంద్ర ఆదేశాల మేరకు, మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి కరంచంద్ పర్యవేక్షణలో అధికారులు ఈ తనిఖీలు చేపట్టారు. మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలో దర్గా తండా నుంచి ఈదులపూసపల్లి వెళ్లే రహదారిపై వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అశోక్ లేలాండ్ ట్రక్కులో అక్రమంగా బెల్లం తరలిస్తున్న బదావత్ రాంప్రసాద్, భూక్య సాగర్, బదావత్ బిచ్చ పట్టుబడ్డారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి, బెల్లం, ట్రక్కును స్వాధీనం చేసుకున్నట్లు మహబూబాబాద్ఎక్సైజ్ సీఐ రాంప్రసాద్ తెలిపారు.

ఈ దాడుల్లో డీటీఎఫ్ ఇన్‌స్పెక్టర్ గురునాథ్, మహబూబాబాద్ ఎస్ఐ శ్రీనివాస్, సిబ్బంది బలరాం, శ్రీనివాస్, నాగరాజు పాల్గొన్నారు.

దాడులు చేస్తున్నా ఆగని నాటుసారా తయారీ.. బెల్లం సరఫరాపై నిఘా ఏదీ?

మహబూబాబాద్ ప్రాంతంలో గుడుంబా, నాటుసారా తయారీకి ఉపయోగించే బెల్లం అక్రమ విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే విమర్శలు వినిపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో నాటుసారా



తయారీ కొనసాగుతుండగా, ఎక్సైజ్ అధికారులు తరచూ దాడులు నిర్వహించి బెల్లం నిల్వలను, తరలింపుదారులను పట్టుకుంటున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇతర ప్రాంతాల నుంచి లారీలు, ట్రక్కుల ద్వారా భారీ మొత్తంలో బెల్లం మహబూబాబాద్ ప్రాంతానికి చేరుతున్నట్లు స్థానికంగా ఆరోపణలు ఉన్నాయి. ఇక్కడికి చేరిన బెల్లాన్ని చిన్నచిన్న భాగాలుగా విడగొట్టి వివిధ ప్రాంతాలకు తరలిస్తూ విక్రయిస్తున్నారనే ప్రచారం ఉంది. దీంతో కేవలం రహదారులపై వాహన తనిఖీలు నిర్వహించి, బెల్లం పట్టుకోవడంతోనే అక్రమ నాటుసారా తయారీని అరికట్టడం సాధ్యం కాదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

బెల్లం ఎక్కడి నుంచి వస్తోంది? ఎవరికి సరఫరా అవుతోంది?

భారీ వాహనాల ద్వారా బెల్లం దిగుమతి అవుతున్న వ్యూహాలను గుర్తించి, సరఫరా వ్యవస్థపై సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. బెల్లం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేయడంతో పాటు, నిల్వ కేంద్రాలు, టోకు వ్యాపారులు, అక్రమ విక్రయదారులపై నిరంతర నిఘా పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

నాటుసారా తయారీదారులను పట్టుకోవడమే కాకుండా, ఆ తయారీకి అవసరమైన ముడిసరుకు సరఫరా వ్యవస్థను కూడా పూర్తిస్థాయిలో నియంత్రించినప్పుడే గుడుంబా తయారీకి అడ్డుకట్ట పడుతుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు సమగ్ర కార్యాచరణ రూపొందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

శర్మ కృష్ణ పద్మ కే మా మద్దతు



మాచర్ల మండలం లోని పశువేముల గ్రామ టీడీపీ సర్పంచ్ అభ్యర్థి గా శర్మ కృష్ణ పద్మ కే మా మద్దతు అని గ్రామ టీడీపీ నాయకులు పోచమల్ల చెన్నకేశవులు, పండ్ల సైదులు, మట్టపల్లి కొండ తెలిపారు. ఈ విషయం పై ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆలోచించి నిర్ణయం తీసుకుంటారని ఆశిస్తున్నాను అని అన్నారు.

'రామాయణ' రికార్డు... దీపావళి రోజు భారీ వసూళ్లు...



బాలీవుడ్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కిన 'రామాయణ' సినిమా బాక్సాఫీస్ వద్ద రికార్డుల వేట కొనసాగిస్తోంది. విడుదలైన నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.500 కోట్ల మార్కుకు చేరువైంది. ముఖ్యంగా దీపావళి సందర్భంగా భారీ వసూళ్లు సాధించి సరికొత్త రికార్డును సృష్టించింది.

దీపావళి ఆదివారం కావడంతో సినిమాకు ప్రేక్షకుల నుంచి భారీ స్పందన లభించింది. ఒక్కరోజే భారత్‌లో రూ.56.15 కోట్ల నెట్ వసూళ్లను సాధించింది. దీంతో 2023లో సల్మాన్ ఖాన్ నటించిన 'టైగర్ 3' దీపావళి రోజు సాధించిన రూ.44.50 కోట్ల రికార్డును అధిగమించింది. ఇప్పటి వరకూ దీపావళికి బాలీవుడ్‌లో అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాల లిస్ట్ మొదటి స్థానంలో నిలిచింది. 2024లో వచ్చిన 'సింగమ్ ఎగైన్' రూ.43.50 కోట్ల వసూళ్లతో టాప్ 2లో ఉంది.'రామాయణ' విడుదలైన తొలి రోజు భారత్‌లో రూ.64.85 కోట్ల నెట్ వసూళ్లు సాధించింది. రెండో రోజు రూ.48.05 కోట్లు, మూడో రోజు రూ.69.80 కోట్లు రాబట్టింది. ఇక నాలుగో రోజు దీపావళి సందర్భంగా రూ.56.15 కోట్లను ఖాతాలో వేసుకుంది. దీంతో భారత్‌లో మొత్తం నెట్ వసూళ్ల రూ.238.85 కోట్లకు చేరాయి. గ్రాస్ వసూళ్లు రూ.285.20 కోట్లుగా నమోదయ్యాయి. ఓవర్సీస్‌లో రూ.214 కోట్ల గ్రాస్ వసూళ్లు రావడంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం కలెక్షన్లు రూ.499.20 కోట్లకు చేరుకున్నాయి. ఇక గతంలో ప్రభాస్ నటించిన 'ఆదిపురుష్' తొలి నాలుగు రోజుల్లో భారత్‌లో సాధించిన రూ.237 కోట్ల నెట్ వసూళ్లను కూడా 'రామాయణ' అధిగమించింది.

ముక్కు సర్జరీ తర్వాత అమ్మ ఓకే చెప్పింది: జాన్వీ కపూర్



బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవితో ఉన్న అనుబంధం గురించి పంచుకున్నారు. సినిమాల్లోకి రావాలన్న తన నిర్ణయంపై మొదట ఆమె అంతగా ఆసక్తి చూపలేదన్నారు. 2018లో 'ధడక్'తో జాన్వీ ఇండస్ట్రీలోకి అడుగుపెట్టారు. అయితే తాను సినిమాల్లోకి వస్తానని చెప్పగానే తన తల్లి సంకోచించారని జాన్వీ తెలిపారు. "నేను సినిమాల్లోకి రావాలనుకుంటున్నానని అమ్మకు చెప్పినప్పుడు ఆమె ఆశ్చర్యపోయింది. 'ఈ రంగంలోకి వస్తే నీ జీవితాన్ని పూర్తిగా దీనికే అంకితం చేయాలి' అని చెప్పింది. అంతకుముందు నా విషయంలో ఆమెకు అంత నమ్మకం ఉండేది కాదు. కానీ నేను ముక్కుకు సర్జరీ చేయించుకున్న తర్వాత మాత్రం నాలో నటిగా కొనసాగే లక్షణాలున్నాయని ఓకే చెప్పింది" అని జాన్వీ గుర్తుచేసుకున్నారు.

తన అందం, వ్యక్తిగత రూపానికి సంబంధించిన విషయాల్లోనూ తన తల్లి ప్రభావం ఉందని జాన్వీ గతంలో పలుమార్లు వెల్లడించారు. అదే సమయంలో సోషల్ మీడియాలో కనిపించే అందానికి సంబంధించిన ప్రమాణాలను చూసి యువతులు ప్రభావితం కావొద్దని సూచించారు.



ఆ ఘటనతో బాధపడ్డా: ఉత్తరాఖండ్ వివాదంపై స్పందించిన సింగర్

ప్రముఖ పంజాబీ గాయకుడు దలేర్ మెహందీ ఉత్తరాఖండ్ వివాదంపై స్పందించారు. తన ప్రదర్శన సందర్భంగా చోటుచేసుకున్న పరిణామాలపై దీపావళి సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ఓ భావోద్వేగ పోస్ట్ పెట్టారు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచిన అభిమానులకు, కుటుంబ సభ్యులకు, సంగీత పరిశ్రమకు కృతజ్ఞతలు తెలిపారు.

"ఇన్నేళ్లుగా నన్ను ఆదరిస్తున్నారు. ప్రదర్శనలు ఇచ్చిన ప్రతి వేదికపై ఎంతో ప్రేమను అందించారు. కానీ, ఇటీవల నేను ఎదుర్కొన్న అనుభవం మాత్రం మాటల్లో చెప్పలేనంతగా బాధపెట్టింది. మీరు నాకు అండగా నిలిచిన తీరు, నా తరఫున మాట్లాడిన విధానం, నాపై మీరు చూపించిన నమ్మకం, ప్రేమ అన్నీ నాకు ఎంత ధైర్యాన్ని ఇచ్చాయో మాటల్లో చెప్పలేను. మీ సందేశాలన్నీ చదివాను. నా మనసు కృతజ్ఞతతో నిండిపోయింది" అని అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. "ఆ సమయంలో నా కుటుంబమే నాకు అతిపెద్ద బలంగా మారింది. నా సోదరుడు నాకు అండగా నిలబడ్డాడు. మొత్తం సంగీత ప్రపంచం నాకోసం నిలబడింది. ఇలాంటి వారు పక్కన ఉన్నందుకు ఎంతో అదృష్టవంతుడిని. ఒక కళాకారుడి ప్రయాణం గురించి, ఆయన సాధించిన విజయాల గురించి ఆయన ఈ లోకంలో లేనప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటారు. కానీ, నేను బతికుండగానే ఈ ప్రేమను చూడగలిగాను. ప్రతి సందేశానికి సమాధానం ఇవ్వలేకపోయి ఉండొచ్చు. కానీ, మీ ప్రేమను, అభిమానాన్ని నేను ఎప్పటికీ మర్చిపోలేను" అని దలేర్ మెహందీ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు.

ఇండస్ట్రీలో తన మార్క్ పాటలతో సినీ ప్రియులను అలరించిన దలేర్ మెహందీ.. తెలుగులోనూ పలు హిట్ సాంగ్స్ పాడారు. గేమ్ ఛేంజర్ (జరగండి.. జరగండి), బాహుబలి 2 (సాహోరే బాహుబలి), బాద్‌షా (బంతి పూల జానకి)లతో తెలుగు ఆడియన్స్‌ను ఆకట్టుకున్నారు.

సూరీడే చిమ్మచీకట్లోన నా చూపుల్లా ఉదయించాలి!



కథానాయకుడు నాగచైతన్య.. దర్శకుడు కార్తీక్ దండు కలయికలో రూపొందుతోన్న సినిమా 'వృషకర్మ'. బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మించారు. మీనాక్షి చౌదరి కథానాయిక. స్పర్శ్ శ్రీవాస్తవ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం డిసెంబరు 4న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శనివారం 'స్వాగ్ ఆఫ్ అర్జున్' పేరుతో ఈ చిత్ర తొలి గీతాన్ని విడుదల చేశారు. "సూరీడే చిమ్మచీకట్లోన నా చూపుల్లా ఉదయించాలి.." అంటూ సాగిన ఈ పాటకి అజనీష్ లోక్‌నాథ్ స్వరాలందించడంతో పాటు స్వయంగా ఆలపించారు. అభినవకవి సాహిత్యమందించారు. విజయ్ బిన్నీ నృత్యరీతులు సమకూర్చారు. ఓ అసాధారణ సాహస యాత్రకి సిద్ధమవుతున్న ట్రెజర్ హంటర్‌గా ఈ పాటలో చైతన్యని పరిచయం చేసిన తీరు ఆకర్షణగా నిలిచింది. "ఇది పురాణాంశాలతో ముడిపడిన హారర్ యాక్షన్ థ్రిల్లర్. ప్రేక్షకులకు ఓ సరికొత్త అనుభూతిని అందించేలా ఉంటుంది" అని చిత్ర బృందం తెలిపింది.

ఓటీటీలోకి కొత్త సినిమాలు... 'రణబాలి' ఎప్పుడంటే!



ఇటీవల విడుదలై ఆదరణ సొంతం చేసుకున్న సినిమాలు ఇప్పుడు ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. వాటిలో విజయ్ దేవరకొండ ప్రధానపాత్రలో నటించిన రణబాలి ఒకటి కాగా.. సీనియర్ నటి ఆమని, అన్నపూర్ణ నటించిన 'హ్యాపీ జర్నీ' మరోటి. ఈ రెండూ ఒకేరోజు డిజిటల్ ప్రేక్షకుల ముందుకు రానున్నాయి.

విజయ్ దేవరకొండ, రష్మిక నటించిన రణబాలి సినిమా నెట్‌ఫ్లిక్స్ వేదికగా అందుబాటులోకి రానుంది. ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్‌పై ఎన్నో రోజులుగా వార్తలు వస్తున్నప్పటికీ తాజాగా నెట్‌ఫ్లిక్స్ అధికారిక విడుదల తేదీని ప్రకటించింది. నవంబర్ 13 నుంచి అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది . తెలుగుతో పాటు హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో 'రణబాలి' స్ట్రీమింగ్ కానుంది.

నవంబర్ 13నే హ్యాపీ జర్నీ..

ఇక ఆమని, ఝాన్సీ, అన్నపూర్ణ నటించిన తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. సెప్టెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకాదరణ సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీ ఖరారైంది. నవంబర్ 13 నుంచి సన్ నెక్స్ట్ వేదికగా అందుబాటులోకి రానుంది. అభిరామ్ నాయుడు దర్శకత్వం వహించిన 'హ్యాపీ జర్నీ' తెలుగుతో పాటు మలయాళ, కన్నడ, తమిళ భాషల్లోనూ స్ట్రీమింగ్ కానుంది.



అందమైన ప్రేమకథ

సాత్విక్ వర్మ, అనీ జంటగా తెరకెక్కుతున్న చిత్రం - 'తొలి ప్రేమకథ'. సాయిలక్ష్మణ్ అల్లు దర్శకత్వం వహిస్తున్నారు. లతా.కె నిర్మాత. ఈ సినిమా టీజర్ ఆవిష్కరణ వేడుక ఇటీవల హైదరాబాద్‌లో జరిగింది. కథానాయకుడు ఆకాష్ పూరి, దర్శకుడు శైలేష్ కొలను ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. శైలేష్ కొలను మాట్లాడుతూ "ప్రేమకథల కోసం ప్రేక్షకులు ఎదురు చూస్తున్న సమయంలోనే ఈ చిత్రం వస్తోంది. టీజర్ చాలా బాగుంది. సంగీతం, విజువల్స్ చూస్తుంటే... కచ్చితంగా థియేటర్లలో చూడాల్సిన సినిమా అనిపిస్తోంది. నేను థియేటర్‌లో ఈ సినిమా చూస్తా" అన్నారు. "సంగీత ప్రధానమైన ప్రేమకథ ఇది" అన్నారు సాత్విక్ వర్మ. అందమైన కథతో రూపొందిన ఓ అందమైన చిత్రమిదన్నారు దర్శకుడు.

సూర్య ఖాతాలో మరో బ్లాక్‌బస్టర్... వసూళ్లలో 'సీన్' హవా



సూర్య మరోసారి బాక్సాఫీస్ వద్ద తన సత్తా చాటుతున్నారు. ఆయన నటించిన తాజా చిత్రం 'సీన్' భారీ వసూళ్లతో దూసుకెళ్తోంది. విడుదలైన మూడు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.145 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను రాబట్టినట్లు మేకర్స్ వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు.

ఈ ఏడాది వరుసగా.. సూర్య నటించిన మూడో చిత్రం కూడా భారీ విజయాన్ని అందుకోవడం విశేషం. ఇప్పటికే 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాలతో విజయాలు అందుకున్న ఆయన.. ఇప్పుడు 'సీన్'తో మరో బ్లాక్‌బస్టర్‌ను తన ఖాతాలో వేసుకున్నారు. త్వరలోనే ఈ సినిమా రూ.200 కోట్ల క్లబ్‌లోకి చేరుతుందని ట్రేడ్ వర్గాల అంచనా.

ఇక ఈ చిత్రంలో సూర్య డీఎస్పీ ప్రేమ్‌రాజ్‌గా విభిన్నమైన పోలీసు పాత్రలో కనిపించారు. జీతూ మాధవన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో నజ్రియా నజీమ్, నస్లెన్, అనంద్‌రాజ్, లాల్, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ రాజ్‌ప్రియన్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. 2డీ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై జ్యోతిక, సూర్య స్వయంగా ఈ సినిమాను నిర్మించడం విశేషం.

'రామాయణ'ను వెనక్కి నెట్టిన 'గాడ్జిల్లా'..



జపాన్‌కు చెందిన టోహో సంస్థ నిర్మించిన భారీ చిత్రం 'గాడ్జిల్లా మైనస్ జీరో' . నవంబరు 6న విడుదలైన ఈ మూవీ.. వసూళ్ల ప్రభంజనం సృష్టిస్తోంది. ఉత్తర అమెరికా బాక్సాఫీస్ వద్ద రణ్‌బీర్ కపూర్ నటించిన 'రామాయణ' ను వెనక్కి నెట్టి అగ్రస్థానంలో నిలిచింది. శుక్రవారం నుంచి ఆదివారం వరకు అక్కడ ఈ చిత్రం 31.6 మిలియన్ డాలర్లు వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాల అంచనా. మరోవైపు 'రామాయణ' 8.7 మిలియన్ డాలర్లతో ఐదో స్థానానికి పరిమితమైంది. నాలుగు రోజుల ఓపెనింగ్ వీకెండ్‌తో కలిపి ఈ సినిమా అక్కడ 12.2 మిలియన్ డాలర్లు రాబట్టింది.

'గాడ్జిల్లా మైనస్ జీరో'ను కేవలం 19 మిలియన్ డాలర్ల బడ్జెట్‌తో తెరకెక్కించారు. 'రామాయణ' నిర్మాణానికి సుమారు 210 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు సమాచారం. అంటే 'రామాయణ' బడ్జెట్‌లో దాదాపు తొమ్మిదో వంతు ఖర్చుతో ఈ చిత్రాన్ని రూపొందించారు. ప్రపంచవ్యాప్తంగా తొలి వారాంతపు వసూళ్లలో మాత్రం 'గాడ్జిల్లా' 63 మిలియన్ డాలర్లు రాబట్టగా.. 'రామాయణ' నాలుగు రోజుల్లో 55 మిలియన్ డాలర్లు (సుమారు రూ.500 కోట్లు) వసూలు చేసింది. ఇందులో భారత్ నుంచే 30 మిలియన్ డాలర్లకు పైగా వచ్చినట్లు అంచనా. ఇక, 2023లో వచ్చిన విజయవంతమైన 'గాడ్జిల్లా మైనస్ వన్' చిత్రానికి సీక్వెల్ ఇది. ఈ సినిమాకు తకాషి యమజాకి దర్శకత్వం వహించారు.

ఇంతకీ 'గాడ్జిల్లా మైనస్ జీరో' కథేంటి?

ఈ చిత్రం 1949 నేపథ్యంలో సాగుతుంది. రెండో ప్రపంచ యుద్ధం నుంచి జపాన్ కోలుకుంటున్న సమయంలో మరో భారీ ముప్పు ఎదురవుతుంది. భయంకర రాక్షస జీవి కింగ్ ఘిడోరా రూపంలో ఆ ప్రమాదం ఎదురవుతుంది. ఆ ప్రమాదాన్ని ఎలా ఎదుర్కొన్నారు? ఎలాంటి పోరాటం చేశారు? అనేది కథ.

నూతన ప్రజాస్వామిక విప్లవం తోనే సమూల మార్పు : సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి భూతం వీరయ్య





ప్రస్తుతం దేశంలో గాని ప్రపంచంలో గాని నెలకొన్న సకల సమస్యలకు నూతన ప్రజాస్వామ్య విప్లవంతోనే మార్పు సాధ్యమై పరిష్కారం చెందుతాయని సిపిఐ (ఎంఎల్) రాష్ట్ర కార్యదర్శి భూతం వీరయ్య అన్నారు . సోమవారం హోటల్ శ్రీధర్ కాన్ఫరెన్స్ హాల్లో ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కర్ణ రామన్న అధ్యక్షతన చంద్ర పుల్లారెడ్డి 42వ వర్ధంతి కార్యక్రమం జరిగింది . ఈ సందర్భంగా భూతం వీరయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగిస్తూ భారత విప్లవోద్యమ నాయకుడిగా రాణించిన చంద్ర పుల్లారెడ్డి సారధ్యంలో జరిగిన గోదావరి లోయ ప్రతిఘటన పోరాటం , వ్యవసాయ , సాయుధ ప్రక్రియ మేళవింపు ఆయన దార్శ నికతను చాటుతోందన్నారు . ఆనాడు ఆయన చెప్పిన దానిని అపహాస్యం చేసిన వారంతా నేడు అనుసరిస్తున్నారని తెలిపారు . మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమాన్ని , దాని తీరుతెనులకు రూపకల్పన చేయాల్సిన ఆవశ్యకతను చంద్ర పుల్లారెడ్డి ఆనాడే స్పష్టం చేశారని పేర్కొన్నారు . దేశంలో ప్రస్తుతం కొనసాగుతున్న బిజెపి విధానాలు , మోడీ సాగిస్తున్న ఆరాచకాలు , పెరుగుతున్న నిరుద్యోగం , ద్రవ్య లోభనం , మత దురభిమానాలు , అసమానతలు తదితర అనేక సామాజిక రుగ్మతలకు పెట్టుబడి దారి వ్యవస్థ కారణంగా అభివర్ణించారు . కమ్యూనిస్టు పార్టీ ఒక చీలిక నుండి మరో చీలికకు అలాగే విప్లవోద్య పార్టీ సైతం అనేక చీలికలుగా మారిందన్నారు . మారుతున్న కాలంలో మారుతున్న పరిస్థితుల నేపథ్యంలో మార్పులు సహజంగా జరుగుతుంటాయని వీటన్నిటికీ , ఈ సమస్యల పరిష్కారం కు.... నూతన ప్రజాస్వామిక విప్లవం తో వచ్చే మార్పుతోనే సాధ్యపడుతుందన్నారు . ఏ ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు కర్ణ రామన్న , సిపిఐ (ఎంఎల్) మహబూబాబాద్ కార్యదర్శి కర్నాటి మల్లేష్ , రైతు కూలీ సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి వేమూరి భాస్కర్ , రాష్ట్ర నాయకులు గణిత కోటేశ్వరరావు , భద్రాద్రి – కొత్తగూడెం రైతు కూలీ సంఘం నాయకులు దారావత్ వెంకన్న , పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి మోకాళ్ళ పద్మ , నాయకురాలు జిన్న మంజుల , పి డి ఎస్ యు విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకురాలు కర్నాటి సౌమ్య లు మాట్లాడుతూ ప్రస్తుత దేశ కాలమాన పరిస్థితుల నేపథ్యంలో మరో విప్లవం రావాల్సిన అవసరం ఉందని , ఇందుకోసం సంఘటితం గా ముందుకు రావాల్సిన అవశ్యకత ఎంతో ఉందని , అందుకు కార్మికులు , కర్షకులు , విద్యార్థులు , మహిళలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు బానోతు భద్రు నాయక్ , నకరికంటి సంజీవరావు తదితరులు పాల్గొన్నారు .

ఉప్పల్‌లో నూతన ఆధార్ సేవా కేంద్రం ప్రారంభం

రోజుకు 500 నుంచి 600 మందికి సేవలు అందించే సామర్థ్యం.. ఆన్‌లైన్‌లో ముందస్తు టోకెన్ బుకింగ్ సౌకర్యం





ఉప్పల్: మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా ప్రజలకు ఆధార్ సేవలను మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఉప్పల్ మెట్రో స్టేషన్ పిల్లర్ నంబర్ జ-870 (నాగోల్ వైపు) వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆధార్ సేవా కేంద్రాన్ని సోమవారం డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీమతి పి. సంగీత, ఐఏఎస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె జ్యోతి ప్రజ్వలన చేసి కేంద్రాన్ని ప్రారంభించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా రోజుకు సుమారు 500 నుంచి 600 మంది వరకు ఆధార్ సంబంధిత సేవలు పొందవచ్చని తెలిపారు. దీంతో మేడ్చల్--మల్కాజిగిరి జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఆధార్ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు.

ప్రజల సౌకర్యార్థం ఆన్‌లైన్ ద్వారా ముందస్తు టోకెన్ బుకింగ్ సదుపాయాన్ని కల్పించినట్లు తెలిపారు. ప్రజలు ముందుగానే అపాయింట్‌మెంట్ బుక్ చేసుకుని నిర్దీత సమయానికి కేంద్రానికి చేరుకోవడం ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవచ్చని సూచించారు. టోకెన్ బుకింగ్ కోసం ఖ×ణూ× అధికారిక వెబ్‌సైట్‌ను వినియోగించుకోవాలని కోరారు.

ఆధార్ సేవలు.. నిర్దీత రుసుములు

నూతన ఆధార్ నమోదు పూర్తిగా ఉచితమని, ఐదు సంవత్సరాలు, 15 సంవత్సరాల వయస్సులో నిర్వహించే తప్పనిసరి బయోమెట్రిక్ అప్‌డేట్ కూడా ఉచితంగానే ఉంటుందని అధికారులు వెల్లడించారు. ఇతర సేవలకు డెమోగ్రాఫిక్ అప్‌డేట్‌కు రూ.75, బయోమెట్రిక్ అప్‌డేట్‌కు రూ.125 చొప్పున రుసుము ఉంటుందని తెలిపారు. ప్రజలు నిర్దీత రుసుములు మాత్రమే చెల్లించాలని, అదనపు చార్జీలు వసూలు చేసే మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు.

కేంద్రానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలను క్రమబద్ధంగా, పారదర్శకంగా, వేగవంతంగా అందించాలని డిప్యూటీ డైరెక్టర్ జనరల్ అధికారులకు సూచించారు. ముందస్తు టోకెన్ విధానాన్ని సమర్థవంతంగా అమలు చేసి ప్రజలు ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా చూడాలని ఆదేశించారు. వృద్ధులు, దివ్యాంగులు, మహిళలు, చిన్నపిల్లలతో వచ్చే తల్లిదండ్రులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.

ఆధార్ సేవలకు అవసరమైన పత్రాలు, సేవల విధానం, ఇతర వివరాలను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ప్రజలు మధ్యవర్తులను ఆశ్రయించకుండా అధికారిక ఆధార్ సేవా కేంద్రాల ద్వారానే సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖ×ణూ× హైదరాబాద్ ప్రాంతీయ కార్యాలయ డైరెక్టర్ శ్రీమతి కె.ఎం. భారతి, డిప్యూటీ డైరెక్టర్ శ్రీ నాయిని శ్రీ రంగనాథ్ రెడ్డి, ఐఆర్‌టీఎస్, తెలంగాణ ప్రాజెక్ట్ మేనేజర్ నరేష్ చంద్ర, అసిస్టెంట్ మేనేజర్ పి. రత్నాకర్ పాల్గొన్నారు. అలాగే దీూా ఇంటర్నేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ రీజినల్ మేనేజర్ శ్రీనివాస్ కుమార్, క్లస్టర్ మేనేజర్ దుగ్గి హరినాథ్, మేడ్చల్--మల్కాజిగిరి ఆపరేషన్స్ మేనేజర్ సి. కార్తీక్, సెంటర్ మేనేజర్ బి. వెంకన్నతో పాటు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆన్‌లైన్ అపాయింట్‌మెంట్: https://appointments.uidai.gov.in/bookappointment.aspx

వెలుగుమట్ల బాధితులపై కేసులు కాదు.. ఇళ్లు కూల్చిన అధికారులపై కేసులు పెట్టాలి

మాపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి.. బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి : డాక్టర్ విశారదన్ మహరాజ్





ఖమ్మం, నవంబర్ 9: వెలుగుమట్ల భూదాన భూముల పోరాటానికి సంబంధించి డాక్టర్ విశారదన్ మహరాజ్‌పై ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో ఆయన పోలీస్ స్టేషన్‌కు హాజరయ్యారు . ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. గత 15 ఏళ్లుగా వెలుగుమట్ల భూదాన భూముల్లో నివాసముంటున్న పేదలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తెల్లవారుజామున ఇళ్ల నుంచి బయటకు పంపించి ఇళ్లను కూల్చివేయడం అన్యాయమని అన్నారు . రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించిన అధికారులు, ప్రభుత్వంపై కేసులు నమోదు చేయాల్సిందిపోయి, బాధితుల తరఫున పోరాడుతున్న తమపై కేసులు పెట్టడం రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు. తమ పోరాటాల ఫలితంగా 300 మంది బాధితులకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వడం ప్రభుత్వం గతంలో చేసిన తప్పును అంగీకరించినట్లేనని పేర్కొన్నారు . తమపై పెట్టిన కేసులను తక్షణమే ఉపసంహరించుకొని బాధితులకు ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు . వెలుగుమట్లలో ఇంకా 20 ఎకరాల భూమి అందుబాటులో ఉందని , అర్హులైన మిగతా బాధితులను గుర్తించి వారికి కూడా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని , లేనిపక్షంలో మరో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు . జేఏసీ రాష్ట్ర కార్యదర్శి పొడకంటి రాంబాబు మాట్లాడుతూ.. ఇది అణగారిన కులాల ఆత్మగౌరవ పోరాటమని, స్థానిక ఎమ్మెల్యే ఇకనైనా తన వైఖరిని మార్చుకొని మిగిలిన అర్హులైన బాధితులకు అదే ప్రాంతంలో ఇళ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు . ప్రముఖ న్యాయవాది వంజాకుల లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. పోరాట యోధులపై పెట్టిన తప్పుడు కేసులను పోలీసులు వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో పోలీసులపై న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో సామాజిక విశ్లేషకులు గర్జన్ , జేఏసీ జిల్లా కన్వీనర్ కేతవరపు కృష్ణారావు , కో-కన్వీనర్ రాజేష్ , కమిటీ సభ్యులు కటకం లక్ష్మి , కృష్ణ , ఉదయ్ , నవ్య , నరేష్ , ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

ఘనంగా దీపావళి వేడుకలు లంబాడీల ఐక్య వేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు లావుడియా పల్లవి రాజు నాయక్, శారద రాము నాయక్





దీపావళి పండుగను పురస్కరించుకొని హనుమకొండ జిల్లా గుండ్ల సింగారం బాలాజీ బంజారా కాలనీ లో రిటైర్డ్ హెడ్మాస్టర్ లావుడియా శారదా రాము నాయక్, లంబాడీల ఐక్యవేదిక లైవ్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు రాష్ట్ర ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ లావుడియా పల్లవి రాజు నాయక్, జీవన శ్రీ, కుటుంబ సభ్యులు ఘనంగా సాంప్రదాయ పద్ధతిగా దీపావళి వేడుకలను నిర్వహించారు.

ఈ సందర్భంగా కుటుంబంతో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలిచే దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.

ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం వెల్లివిరియాలని, కుటుంబ సభ్యుల మధ్య ప్రేమానురాగాలు, ఐకమత్యం పెంపొందాలని కోరుకున్నారు. దీపాల వెలుగులతో బాలాజీ బంజారా కాలనీ పండుగ శోభను సంతరించుకుంది.

ఈ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఆశలు, అభివృద్ధికి కొత్త వెలుగులు తీసుకురావాలని కుటుంబ సభ్యులు ఆకాంక్షించారు

కీసర పోలీస్ స్టేషన్‌లో అవినీతి కలకలం.. రూ.2 లక్షల లంచం తీసుకుంటూ ఎస్ఐ ఏసీబీకి చిక్కినట్లు సమాచారం!

ఒకే పోలీస్ స్టేషన్‌లో వరుసగా లంచం కేసులు.. మారని అవినీతి తీరు!

నాగారం శిల్పానగర్‌లో ఏసీబీ మెరుపు దాడి.. పోలీస్ కీసర





పోలీస్ స్టేషన్‌లో అవినీతి వ్యవహారం మరోసారి తీవ్ర కలకలం రేపింది. బాధితుడి నుంచి రూ.2 లక్షలు లంచం తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్ఐ శ్రీనివాస్‌ను ఏసీబీ అధికారులు నాగారం శిల్పానగర్‌లో పట్టుకున్నట్లు సమాచారం. ఒకే పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా లంచం కేసులు వెలుగులోకి వస్తుండటం స్థానికంగా తీవ్ర చర్చకు దారితీస్తోంది.

చార్జిషీట్ పేరుతో రూ.2 లక్షల డిమాండ్?

వివరాల్లోకి వెళితే.. పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక కేసుకు సంబంధించి చార్జిషీట్ దాఖలు చేసే విషయంలో ఎస్ఐ శ్రీనివాస్ బాధితుడి నుంచి రూ.2 లక్షలు డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. లంచం ఇవ్వకపోతే తన పని జరగదనే పరిస్థితి ఎదురుకావడంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించినట్లు తెలిసింది.

శిల్పానగర్‌లో ఏసీబీ మెరుపు దాడి


బాధితుడి ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు పక్కా ప్రణాళికతో నాగారం శిల్పానగర్‌లో నిఘా ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఎస్ఐ శ్రీనివాస్ రూ.2 లక్షల లంచం తీసుకుంటుండగా అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు సమాచారం. లంచం సొమ్మును స్వాధీనం చేసుకుని తదుపరి విచారణ చేపట్టినట్లు తెలిసింది.

ఒకే స్టేషన్‌లో వరుస అవినీతి ఘటనలు.. ప్రజల్లో ఆందోళన!

కీసర పోలీస్ స్టేషన్‌లో గతంలోనూ అవినీతి ఆరోపణలు, ఏసీబీ చర్యలు వెలుగులోకి రావడం, తాజాగా మరో ఎస్ఐ లంచం కేసులో పట్టుబడినట్లు సమాచారం రావడం పోలీస్ శాఖలో చర్చనీయాంశంగా మారింది. ప్రజలకు రక్షణ కల్పించాల్సిన పోలీస్ వ్యవస్థలోనే ఇలాంటి ఆరోపణలు పునరావృతం కావడం పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అవినీతికి పాల్పడే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్లలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

మలేరియా, డెంగ్యూ నియంత్రణ చర్యలపై రాష్ట్ర స్థాయి అధికారుల ఆకస్మిక తనిఖీ

మల్కాజిగిరి పీహెచ్‌సీలో కేసుల నమోదు, ల్యాబ్ రికార్డులు, ఇంటింటి సర్వే పరిశీలన



మల్కాజిగిరి: మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ కార్యక్రమాల అమలు తీరును సమీక్షించేందుకు రాష్ట్ర స్థాయి అధికారులు మల్కాజిగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. కె. ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లాలో అమలవుతున్న మలేరియా నియంత్రణ కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు.

తనిఖీలో భాగంగా ఆరోగ్య కేంద్రంలో నమోదైన మలేరియా, డెంగ్యూ కేసుల సంఖ్య, ల్యాబొరేటరీ రికార్డులు, కేసుల జాబితా, నిర్వహించిన పరీక్షల వివరాలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాధుల గుర్తింపు, నిర్ధారణ, కేసుల నమోదు, తదుపరి పర్యవేక్షణకు సంబంధించిన వివరాలను వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఆరోగ్య కేంద్రం పరిధిలో నిర్వహిస్తున్న ఇంటింటి ఆరోగ్య సర్వేను పరిశీలించారు. సర్వేను సమర్థవంతంగా నిర్వహిస్తూ జ్వర లక్షణాలున్న వ్యక్తులను గుర్తించాలని, అవసరమైన పరీక్షలు చేపట్టాలని, అనుమానిత కేసులను తక్షణమే నమోదు చేసి తగిన వైద్య చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణకు క్షేత్రస్థాయిలో నిరంతర నిఘా కొనసాగించాలని, ఇంటింటి సర్వే, దోమల లార్వా నిర్మూలన, కేసుల పర్యవేక్షణతో పాటు ప్రజల్లో వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలను మరింత పటిష్టంగా నిర్వహించాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోనల్ మలేరియా అధికారి డా. చంద్రశేఖర్, జిల్లా మలేరియా అధికారి డా. బి. నాగరాజు, ఎంటమాలజిస్ట్/కన్సల్టెంట్ మలేరియా అధికారి సైదులు, డిప్యూటీ డైరెక్టర్ విజయ్ కుమార్, వైద్యాధికారులు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక



మంగళవారం నవంబర్ 10, 2026
www.trinetnews.com

స్థానిక ఎన్నికల్లో కూటమికి ఘన విజయం..

ప్రజల ఆదరణకు నిదర్శనం: సీఎం చంద్రబాబు

అమరావతి, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

రాష్ట్రంలో జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం ప్రజలు తమ ప్రభుత్వ పాలనకు ఇచ్చిన ఆమోదమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సుపరిపాలన, అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. 2024 సాధారణ ఎన్నికలతో పోలిస్తే ఇప్పుడు కూటమికి మరింత ప్రజాదరణ లభించిందని, వైఎస్సార్సీపీని ప్రజలు మరింతగా తిరస్కరించారని వెల్లడించారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలపై అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడారు.

గుడ్ గవర్నెన్స్ లీడ్స్ టు గుడ్ పాలిటిక్స్ (సుపరిపాలనతోనే మంచి రాజకీయాలు సాధ్యమవుతాయి) అన్నది తన నమ్మకమని చంద్రబాబు పేర్కొన్నారు. పట్టణ స్థానిక సంస్థలు, పరిషత్ ఎన్నికలు ఏవైనా ప్రజలు కూటమికే మద్దతు తెలిపారని చెప్పారు. అన్ని జిల్లాల్లోనూ కూటమి వైపు ప్రజలు మొగ్గుచూపారని, అనకాపల్లి, కోనసీమ, కాకినాడ, పల్నాడు, పశ్చిమగోదావరి, విశాఖ జిల్లాల్లో వైసీపీకి ప్రజాదరణ దక్కలేదన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ పత్రాలు, పోస్టల్ బ్యాలెట్లు.. ఏ విధానంలో ఎన్నికలు జరిగినా ప్రజల మద్దతు కూటమికే ఉందని తెలిపారు.

100 స్థానాల్లో 94 కూటమి ఖాతాలోకి

రాష్ట్రంలోని 100 మేయర్, చైర్పర్సన్ పదవుల్లో 94 స్థానాలను కూటమి గెలుచుకుందని చంద్రబాబు వివరించారు. మొత్తం 13 మేయర్ పదవుల్లో 12, 87 చైర్పర్సన్ పదవుల్లో 82 స్థానాలను కైవసం చేసుకున్నట్లు తెలిపారు. ఇందులో టీడీపీ 70, జనసేన 20, బీజేపీ నాలుగు పదవులు సాధించాయని వెల్లడించారు.

మొత్తం 3,941 వార్డులకు గాను కూటమి 3,233 వార్డులను గెలుచుకుందని, ఇది 82 శాతానికి సమానమని చెప్పారు. 100 పట్టణ స్థానిక సంస్థల్లో 95 చోట్ల కూటమికి కౌన్సిల్లో మెజారిటీ లభించిందన్నారు. 16 పట్టణ స్థానిక సంస్థల్లో అన్ని వార్డులనూ కూటమి గెలుచుకుందని పేర్కొన్నారు.

విశాఖపట్నంలో 2,47,817, విజయవాడలో 1,30,872, గుంటూరులో 96,294 ఓట్ల మెజారిటీ సాధించినట్లు వివరించారు. వైసీపీ 100 స్థానాల్లో కేవలం నాలుగింటికే పరిమితమైందని, 13 మేయర్ పదవుల్లో ఒక్కటి మాత్రమే గెలుచుకుందని చెప్పారు. 3,941 వార్డుల్లో 558 స్థానాలు మాత్రమే సాధించి 14.2 శాతం వార్డులకే పరిమితమైందన్నారు. 22 పట్టణ స్థానిక సంస్థల్లో వైసీపీ ఒక్క వార్డునూ గెలుచుకోలేకపోయిందని తెలిపారు.

పులివెందుల, కడపలోనూ కూటమి ప్రభంజనం



వైసీపీకి కంచుకోటగా భావించే పులివెందులలోనూ కూటమి ఘన విజయం సాధించిందని చంద్రబాబు చెప్పారు. అక్కడ 13,875 ఓట్ల మెజారిటీతో చైర్పర్సన్ పదవిని దక్కించుకోవడంతో పాటు, మొత్తం 40 వార్డుల్లో 37 గెలుచుకుందని తెలిపారు. కడప కార్పొరేషన్లో 65,588 ఓట్ల మెజారిటీతో విజయం సాధించి, 66 వార్డులకు గాను 64 స్థానాలను కూటమి కైవసం చేసుకుందని వెల్లడించారు. కడప జిల్లాలోని తొమ్మిది పట్టణ స్థానిక సంస్థలూ కూటమి ఖాతాలోకి వచ్చాయని, 345 వార్డులకు గాను వైసీపీ కేవలం తొమ్మిది స్థానాలకే పరిమితమైందని చెప్పారు. ప్రజాస్వామ్యబద్ధంగా, స్వేచ్ఛగా ఎన్నికలు జరిగితే ఫలితాలు ఇలాగే ఉంటాయని వ్యాఖ్యానించారు.

మహిళలకు పెద్దపీట.. 60 శాతం ప్రాతినిధ్యం

కూటమి విజయంలోనే కాకుండా, నాయకత్వ ఎంపికలోనూ మహిళలకు ప్రాధాన్యం ఇచ్చామని చంద్రబాబు తెలిపారు. టీడీపీ నుంచి మేయర్లు, చైర్పర్సన్లుగా ఎన్నికైన 70 మందిలో 42 మంది మహిళలేనని, ఇది 60 శాతానికి సమానమని పేర్కొన్నారు. టీడీపీ గెలుచుకున్న పది మేయర్ పదవుల్లో ఎనిమిది పదవులను మహిళలు చేపట్టనున్నారని చెప్పారు. విశాఖపట్నం, విజయనగరం, మచిలీపట్నం, గుంటూరు, ఒంగోలు, కడప, కర్నూలు, చిత్తూరు నగరాలకు మహిళలు నాయకత్వం వహించనున్నారని వివరించారు. మహిళలకు అవకాశాలు కల్పించడంలో తమ ప్రభుత్వం ముందుందని పేర్కొన్నారు.

సామాజిక న్యాయానికి ప్రాధాన్యం

ఎన్నికైన నాయకత్వంలో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపిస్తోందని చంద్రబాబు అన్నారు. టీడీపీ నుంచి గెలిచిన 70 మంది మేయర్లు, చైర్పర్సన్లలో 44 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందినవారని తెలిపారు. వీరికి 62.9 శాతం ప్రాతినిధ్యం కల్పించినట్లు చెప్పారు. బీసీలకు 25 పదవులు, ఎస్సీలకు తొమ్మిది, మైనారిటీలకు తొమ్మిది, ఎస్టీలకు ఒక పదవి దక్కిందని వివరించారు. మొత్తం 27 సామాజిక వర్గాలకు చెందినవారు టీడీపీ తరఫున మేయర్లు, చైర్పర్సన్లుగా ఎన్నికయ్యారని వెల్లడించారు. టీడీపీ నుంచి ఎన్నికైన పది మంది మేయర్లు పది విభిన్న సామాజిక వర్గాలకు చెందినవారని, వారిలో నలుగురు బీసీలు, నలుగురు ఓసీలు, ఒకరు ఎస్సీ, మరొకరు మైనారిటీ వర్గానికి చెందినవారని చెప్పారు.

యువతకు అవకాశాలు.. విద్యావంతులకు ప్రాధాన్యం

కొత్త నాయకత్వానికి యువతను ప్రోత్సహించామని చంద్రబాబు తెలిపారు. టీడీపీ నుంచి మేయర్లు, చైర్పర్సన్లుగా ఎన్నికైన 70 మందిలో 31 మంది 45 ఏళ్లలోపు వారేనని, ఎనిమిది మంది 35 ఏళ్లలోపు వారని చెప్పారు. పది మంది టీడీపీ మేయర్ల సగటు వయసు 39 సంవత్సరాలుగా ఉందన్నారు.

రాజంపేటలో 26 ఏళ్ల డాక్టర్ దొంతం గాయత్రి, మచిలీపట్నంలో 29 ఏళ్ల షేక్ అబ్దుల్ అబీదా, విజయనగరంలో 31 ఏళ్ల అవనాపు భార్గవి, విశాఖపట్నంలో 32 ఏళ్ల డాక్టర్ ముక్కా శ్రావణి మేయర్లుగా ఎన్నికయ్యారని వివరించారు. ఒంగోలులో 24 ఏళ్ల చావలి చార్వితా కార్పొరేటర్గా ఎన్నికయ్యారని పేర్కొన్నారు. విద్యార్హతల విషయంలోనూ ఎన్నికైన నాయకత్వం ముందుందని చెప్పారు. టీడీపీ నుంచి గెలిచిన 70 మందిలో 55 మంది డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ విద్యార్హతలు కలిగి ఉన్నారని, వీరిలో 11 మంది పీజీ చదివారని తెలిపారు. అంటే 78.6 శాతం మంది ఉన్నత విద్యావంతులేనని వివరించారు. మేయర్లు, చైర్పర్సన్లుగా ఉన్నత ఉద్యోగులు, పేదలు, రోజువారీ కూలీలు, రాజకీయ నేపథ్యం లేనివారు, సమాజంలో మంచి పేరు సంపాదించినవారికి అవకాశాలు దక్కాయని చెప్పారు.

మరో 30 ఏళ్లకు సరిపోయే నాయకత్వం

రాజకీయాల్లో తాము చేసిన ప్రయోగాలు మంచి ఫలితాలను ఇచ్చాయని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఎన్నికల ద్వారా ఎంపికైన నాయకత్వం వచ్చే 30 ఏళ్ల పాటు రాష్ట్రానికి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. తుఫాన్లు, ఎన్నికలు వంటి పరిస్థితుల్లోనూ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి, సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిరంతరం పనిచేసిందని, ప్రజలు ఆ కృషిని గుర్తించారని చెప్పారు.

రెండున్నరేళ్లుగా రాష్ట్ర అభివృద్ధి, సుపరిపాలన కోసం చేసిన కృషికి ఈ ఫలితాలు గుర్తింపుగా నిలిచాయని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించిన రాష్ట్ర ప్రజలందరికీ శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానని చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు.

జిల్లాల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

రాష్ట్రంలోని ప్రజలకు అన్ని రకాల వైద్య సేవలు వారి జిల్లాల్లోనే అందుబాటులోకి తీసుకురావాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ స్పష్టం చేశారు. ఈ లక్ష్య సాధనలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ఏరియా హాస్పిటళ్లు, జిల్లా హాస్పిటళ్లు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి పేర్కొన్నారు. ఇందుకు అనుగుణంగా ఈ హాస్పిటళ్లలో మౌలిక సదుపాయాలు, స్పెషలిస్ట్ వైద్య సేవలు, అవసరమైన వైద్య సిబ్బంది, డయాగ్నస్టిక్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు. సెకండరీ హెల్త్ కేర్ వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా రోగులు చిన్న చిన్న సమస్యలకు కూడా హైదరాబాద్కు, మెడికల్ కాలేజీ హాస్పిటళ్లకు వెళ్లే పరిస్థితి తగ్గుతుందని మంత్రి పేర్కొన్నారు. సోమవారం, సెక్రటేరియట్లో డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ కేర్ (తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టీవీవీపీ)పునర్వ్యవస్థీకరణపై నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి మాట్లాడారు. డీఎస్హెచ్ పునర్వ్యవస్థీకరణపై అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా రూపొందించిన అధ్యయన నివేదికలోని ప్రతిపాదనలను మంత్రి సమీక్షించారు.

డీఎస్హెచ్ పరిధిలోని హాస్పిటళ్లలో ఇటీవలే 1,616 మంది స్పెషలిస్ట్ డాక్టర్లను రిక్రూట్ చేశామని, అవసరమైన మేర నర్సులు, టెక్నీషియన్ల నియామకాలు కూడా చేపట్టామని మంత్రి గుర్తుచేశారు. ప్రభుత్వం చేపట్టిన ఈ నియామకాల ఫలితాలు ప్రజలకు అందాలంటే ప్రతి హాస్పిటల్లో అందుబాటులో ఉన్న సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. ఏ హాస్పిటల్లో ఏ



స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి? ఇంకా ఏయే విభాగాల్లో వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది అవసరం ఉంది? ఏయే వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు కల్పించాల్సి ఉంది? అనే అంశాలపై హాస్పిటల్ వారీగా సమగ్ర సమీక్ష చేపట్టాలని ఆదేశించారు. స్పెషలిస్ట్ వైద్యులు ఉన్నప్పటికీ అవసరమైన పరికరాలు, సిబ్బంది లేక వైద్య సేవలు అందించలేని పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. 30 పడకలు, 50 పడకలు, 100 పడకలు, అంతకంటే ఎక్కువ సామర్థ్యం కలిగిన హాస్పిటళ్లకు వాటి స్థాయికి అనుగుణంగా వైద్య సేవల పరిధిని నిర్ణయించాలని మంత్రి సూచించారు. సీహెచ్సీలు, ఏరియా హాస్పిటళ్లు, జిల్లా హాస్పిటళ్లలో అందుబాటులో ఉండాల్సిన స్పెషాలిటీ విభాగాలు, వైద్య సేవలు, పడకలు, ఆపరేషన్ థియేటర్లు, ల్యాబ్లు, ఇతర సదుపాయాలపై స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని అధికారులకు సూచించారు.

రాష్ట్రంలోని సెకండరీ హెల్త్ కేర్ హాస్పిటళ్లను కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన ఇండియన్ పబ్లిక్ హెల్త్ స్టాండర్డ్స్ మార్గదర్శకాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలని మంత్రి సూచించారు. ప్రతి హాస్పిటల్లో అవసరమైన వైద్యులు, నర్సులు, టెక్నీషియన్లు, మందులు, వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రస్తుతం ఉన్న సిబ్బంది, మంజూరై పోస్టులు, ఐపీహెచ్ఎస్ ప్రమాణాల ప్రకారం అవసరమైన సిబ్బంది సంఖ్యను పోల్చి చూసి, లోటుపాట్లను గుర్తించాలని సూచించారు. ఇప్పటికే ఉన్న పోస్టులను అవసరాలకు అనుగుణంగా పునర్వ్యవస్థీకరించడంతో పాటు, అదనంగా అవసరమైన పోస్టులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

ప్రతి జిల్లాలో డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డీసీహెచ్ఎస్) కార్యాలయాలను ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను సమీక్షించిన మంత్రి, రాష్ట్రస్థాయి డైరెక్టరేట్ నుంచి జిల్లా స్థాయి వరకు స్పష్టమైన పరిపాలనా బాధ్యతలు ఉండాలని సూచించారు. ప్రతి జిల్లాలోని హాస్పిటళ్ల పనితీరు, వైద్య సేవల నాణ్యత, మౌలిక సదుపాయాల అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షించే వ్యవస్థ ఉండాలని పేర్కొన్నారు. హాస్పిటళ్లలో రోగులకు ఎదురవుతున్న సమస్యలు, వైద్య సేవల్లో లోటుపాట్లు, సిబ్బంది అవసరాలను ఎప్పటికప్పుడు గుర్తించి పరిష్కరించేలా జిల్లా స్థాయి అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఈ సమావేశంలో ప్రముఖ ఆంకాలజిస్ట్, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ఫౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీనాథ్ రెడ్డి, జీఏడీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ మహేశ్ దత్ ఎక్కా, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ క్రిస్టినా జడ్. చొంగ్తు, ఆర్థికశాఖ స్పెషల్ సెక్రటరీ సిక్తా పట్నాయక్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ ముషారఫ్ అలీ, ఆస్కి డైరెక్టర్ డాక్టర్ సుబోధ్ తదితరులు పాల్గొన్నారు.

బొమ్డిలాకు చేరుకున్న బుద్ధుడి పవిత్ర అవశేషాలు

నవంబర్ 13 వరకు టీజీఎల్ మఠంలో ప్రజల దర్శనానికి అవకాశం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 09:

శాక్యముని బుద్ధుడి పవిత్ర అవశేషాలు అరుణాచల్ప్రదేశ్లోని బొమ్డిలా పట్టణానికి చేరుకున్నాయి. నవంబర్ 8న థుబ్చోగ్ గాట్సెల్ లింగ్ (టీజీఎల్--లోయర్ గొంపా) మఠంలో వాటిని ప్రతిష్ఠించారు. ఈ నెల 13 వరకు భక్తులకు దర్శన అవకాశం కల్పించారు. కేంద్ర సాంస్కృతిక శాఖ, న్యూఢిల్లీలోని జాతీయ మ్యూజియం, అరుణాచల్ప్రదేశ్ ప్రభుత్వం, అంతర్జాతీయ బౌద్ధ సమాఖ్య సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి.

తొలిరోజు సుమారు నాలుగు వేల మంది భక్తులు పవిత్ర అవశేషాలను దర్శించుకున్నారు. బౌద్ధ భిక్షువులు, ప్రముఖులు, వృద్ధులు, దివ్యాంగులు ప్రార్థనలు నిర్వహించారు. నవంబర్ 9 నుంచి 13 వరకు బొమ్డిలా, పరిసర నియోజకవర్గాల భక్తులు దర్శనానికి రానున్నారు.

తవాంగ్ నుంచి భారత వాయుసేనకు చెందిన చినూక్



హెలికాప్టర్లో పవిత్ర అవశేషాలను తరలించారు. రూపాలోని ఆర్మీ హెలిప్యాడ్ వద్ద రాష్ట్ర మంత్రి పసాంగ్ దోర్జీ సోనా అధికారిక లాంఛనాలతో స్వాగతం పలికారు. గౌరవ వందనం అనంతరం అప్పర్ గొంపా వద్ద సంప్రదాయ కార్యక్రమం నిర్వహించి, అవశేషాలను టీజీఎల్ మఠానికి తీసుకెళ్లారు.

ప్రతిష్ఠాపన అనంతరం పద్మశ్రీ పురస్కార గ్రహీత 12వ గురు తుల్కు రిన్పోచే సమక్షంలో మంత్రి రెండు ప్రత్యేక ప్రదర్శనలను ప్రారంభించారు. బౌద్ధమత చారిత్రక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ఈ ప్రదర్శనలు వివరిస్తున్నాయి.

తవాంగ్ మఠంలో ఏడు రోజుల దర్శన కార్యక్రమం నవంబర్ 7న ముగిసింది. బొమ్డిలా అనంతరం నామ్సాయ్లోని గోల్డెన్ పగోడాలో నవంబర్ 14 నుంచి 20 వరకు పవిత్ర అవశేషాలను ప్రజల దర్శనార్థం ఉంచనున్నారు. నవంబర్ 21న వాటిని తిరిగి న్యూఢిల్లీలోని జాతీయ మ్యూజియానికి తరలించనున్నారు.

చెన్నైలో ముగిసిన భారత్--మయన్మార్ 'రాహత్ మిత్ర' విన్యాసాలు

విపత్తు సహాయక చర్యల్లో సమన్వయం బలోపేతమే లక్ష్యం



న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 09:

భారత్--మయన్మార్ రక్షణ దళాల మధ్య తొలిసారిగా నిర్వహించిన త్రివిధ దళాల మానవతా సహాయం, విపత్తు ఉపశమన విన్యాసాలు 'రాహత్ మిత్ర' చెన్నైలో ముగిశాయి. నవంబర్ 5, 6 తేదీల్లో జరిగిన ఈ విన్యాసాల్లో భారత నౌకాదళం, సైన్యం, వాయుసేనతోపాటు మయన్మార్ రక్షణ దళాల ప్రతినిధులు పాల్గొన్నారు. విపత్తుల సమయంలో సంయుక్త కార్యాచరణ, సమన్వయం పెంపొందించుకోవడం, ఉత్తమ విధానాలను పంచుకోవడం ప్రధాన లక్ష్యాలుగా కార్యక్రమం సాగింది.

తొలిరోజు తీవ్ర తుఫాను పరిస్థితిని ఆధారంగా చేసుకుని నిర్వహించిన టేబుల్టాప్ విన్యాసంలో సంయుక్త విపత్తు నిర్వహణ విధానాలపై చర్చించారు. అడ్డంకుల తొలగింపు, తాత్కాలిక వంతెనల ఏర్పాటు సామర్థ్యాలను భారత సైన్యం ప్రదర్శించింది. ఐఎన్ఎస్ సుకన్యను సందర్శించిన ప్రతినిధులు నౌకల ద్వారా చేపట్టే సహాయక చర్యలను పరిశీలించారు.

రెండోరోజు సముద్ర, భూ, వాయు మార్గాల్లో సమన్వయంతో చేపట్టే సహాయక చర్యలను ప్రదర్శించారు. ఐఎన్ఎస్ అడయార్, చెన్నై కమ్యూనికేషన్ నెట్వర్క్ సెంటర్ అత్యవసర సమాచార వ్యవస్థల పనితీరును వివరించాయి. చెన్నై మిలిటరీ ఆసుపత్రి బాధితుల వైద్య అవసరాల ఆధారంగా ప్రాధాన్య క్రమం నిర్ణయించడం, సహాయ శిబిరాల నిర్వహణను ప్రదర్శించింది.

నౌకాదళ వరద సహాయక బృందాలు ప్రత్యేక పరికరాల వినియోగాన్ని చూపించాయి. చేతక్ హెలికాప్టర్, ఐఎన్ఎస్ బిత్రా సముద్ర గాలింపు, రక్షణ విన్యాసాల్లో పాల్గొన్నాయి. భారత వాయుసేన క్షతగాత్రుల తరలింపు సామర్థ్యాలను ప్రదర్శించింది.

ఈ విన్యాసాలు ఇరుదేశాల రక్షణ సహకారాన్ని బలోపేతం చేయడంతోపాటు విపత్తులను సమర్థంగా ఎదుర్కొనే సంయుక్త సన్నద్ధతను పెంపొందించాయి.

నవంబర్ 11న స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డుల ప్రదానం

పరిశుభ్ర నగరాలను సత్కరించనున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 09:

దేశంలో పరిశుభ్రతకు పెద్దపీట వేసిన నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ 2025--26 అవార్డులను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రదానం చేయనున్నారు. నవంబర్ 11న న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్లో జరిగే కార్యక్రమంలో కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాలు, విద్యుత్ శాఖ మంత్రి మనోహర్లాల్, కేంద్ర సహాయ మంత్రి తోఖన్ సాహు పాల్గొననున్నారు.'పరిశుభ్రతకు కొత్త చొరవ--చేతులు కలుపుదాం, కలిసి శుభ్రం చేద్దాం' అనే ఇతివృత్తంతో పదో విడత స్వచ్ఛ సర్వేక్షణ్ నిర్వహించారు. స్వచ్ఛ భారత్ మిషన్--అర్బన్ లక్ష్యాల సాధనలో విశేష కృషి చేసిన నగరాలను వివిధ విభాగాల్లో సత్కరించనున్నారు. 2016లో 73 పట్టణ స్థానిక సంస్థలతో ప్రారంభమైన ఈ సర్వే తాజా విడతలో 4,751కు పైగా నగరాలకు విస్తరించింది.

వ్యర్థాల వేర్పాటు, సేకరణ, రవాణా, ఘన వ్యర్థాల నిర్వహణ, పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్య సదుపాయాలు, వినియోగించిన నీటి నిర్వహణ, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమం తదితర పది ప్రధాన అంశాల్లో 43 సూచికల ఆధారంగా మూల్యాంకనం చేశారు. మూడు వేల మందికి పైగా శిక్షణ పొందిన మదింపుదారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జీపీఎస్ ఆధారిత పర్యవేక్షణతో పూర్తిగా డిజిటల్ విధానంలో ఈ ప్రక్రియ సాగింది.

ఈసారి పౌరుల అభిప్రాయాలు, నదీతీరాలు, సముద్రతీరాలు, జలవనరుల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇచ్చారు. బహిరంగ మలమూత్ర విసర్జన నివారణ, పర్యాటక--వారసత్వ ప్రాంతాల పరిశుభ్రత, పాఠశాలల్లో ప్రవర్తనా మార్పు కార్యక్రమాలను కూడా పరిశీలించారు.

'స్వచ్ఛ షహర్ జోడే' కార్యక్రమంలో ఉత్తమ పనితీరు కనబరిచిన నగరాలకూ పురస్కారాలు అందించనున్నారు. ఈ కార్యక్రమం ద్వారా 33 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో 70 మార్గదర్శక నగరాలు మరో 191 నగరాలకు సహకారం అందించాయి. మార్గదర్శకత్వం పొందిన నగరాల్లో పరిసరాల పరిశుభ్రత సూచిక 48 నుంచి 70 శాతానికి, ఇంటింటి చెత్త సేకరణ 52 నుంచి 74 శాతానికి మెరుగుపడింది. అవార్డు విజేతలను నవంబర్ 11న ప్రకటించనున్నారు.

ప్రత్యేక కార్యక్రమం--6లో న్యాయ వ్యవహారాల శాఖ పురోగతి

15,679 పాత ఫైళ్ల తొలగింపు.. తుక్కు విక్రయంతో రూ.4.71 లక్షల ఆదాయం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 09:

కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ పరిధిలోని న్యాయ వ్యవహారాల శాఖ ప్రత్యేక కార్యక్రమం--6 కింద కార్యాలయాల పరిశుభ్రత, పెండింగ్ అంశాల పరిష్కారం, దస్త్రాల నిర్వహణలో గణనీయమైన ఫలితాలు సాధించింది. నిరుపయోగ వస్తువులు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, తుక్కు విక్రయం ద్వారా రూ.4,71,881 ఆదాయం సమకూర్చుకుంది.కార్యక్రమంలో భాగంగా 13,523 భౌతిక ఫైళ్ల సమీక్షను లక్ష్యంగా నిర్దేశించుకోగా, ఏకంగా 27,289 ఫైళ్లను పరిశీలించింది. వీటిలో కాలం చెల్లిన 15,679 ఫైళ్లను తొలగించింది. అలాగే 15,188 ఈ--ఫైళ్ల సమీక్ష లక్ష్యాన్ని అధిగమించి 20,572 ఫైళ్లను పరిశీలించగా, 17,798 ఫైళ్లను మూసివేసింది. ఈ చర్యలతో రికార్డుల నిర్వహణ మెరుగుపడి, అవసరమైన సమాచారాన్ని వేగంగా పొందేందుకు అవకాశం ఏర్పడింది.



వివిధ కార్యాలయాల్లో 30 పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. నిరుపయోగంగా మారిన 1,484 సమాచార సాంకేతిక, విద్యుత్ పరికరాలను తొలగించారు. పాత రికార్డులు, ఫర్నిచర్, ఇతర పనికిరాని సామగ్రిని తొలగించడం ద్వారా 4,889 చదరపు అడుగుల కార్యాలయ స్థలం అందుబాటులోకి వచ్చింది.పార్లమెంట్ సభ్యుల నుంచి వచ్చిన 58 సూచనలు, 19 ఐఎంసీ రిఫరెన్స్లను పరిష్కరించి ఆయా విభాగాల్లో వందశాతం లక్ష్యాన్ని సాధించారు. మొత్తం 14 పార్లమెంటరీ హామీల్లో ఏడింటికి సంబంధించిన అమలు నివేదికలను ఓఏఎంఎస్ పోర్టల్లో పొందుపరిచారు. మరో రెండు హామీలను సంబంధిత మంత్రిత్వ శాఖలకు బదిలీ చేసే ప్రక్రియ కొనసాగుతోంది.ప్రజా ఫిర్యాదుల పరిష్కారంలోనూ నిర్దేశిత లక్ష్యాన్ని అధిగమించారు. 512 ఫిర్యాదులను పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకోగా, 534 ఫిర్యాదులను పరిష్కరించారు. ఈ కార్యక్రమం ద్వారా సాధించిన మెరుగుదలను కొనసాగిస్తూ సమర్థత, పారదర్శకత, జవాబుదారీతనం, ప్రజా కేంద్రిత పరిపాలనకు ప్రాధాన్యం ఇస్తామని శాఖ తెలిపింది.

ట్రైనెట్ తెలంగాణ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

సాంస్కృతికం
మన సంస్కృతి.. మన గర్వం..

మంగళవారం నవంబర్ 10, 2026
www.trinetnews.com

అభివృద్ధిని అడ్డుకునే కుట్రలకు ప్రజలు బలికావొద్దు: కేంద్రమంత్రి బండి సంజయ్

కరీంనగర్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

కరీంనగర్ అభివృద్ధిని అడ్డుకునేందుకు కొందరు లేనిపోని వివాదాలు సృష్టిస్తున్నారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండిపడ్డారు. డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కారానికి అమృత్ పథకం కింద రూ.17 కోట్లు, యూసీఎఫ్ కింద మరో రూ.80 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. టెండర్ ప్రక్రియ ప్రారంభం కాగానే పనులను అడ్డుకునేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లతో కలిసి కరీంనగర్‌లో పలు అభివృద్ధి పనులకు బండి సంజయ్ శ్రీకారం చుట్టారు. రాంనగర్ డివిజన్‌లో రూ.1.5 కోట్లతో చేపట్టనున్న బాక్స్ టైప్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ పాలనలో మ్యాచింగ్ గ్రాంట్ కేటాయించకపోవడంతో కేంద్రం మంజూరు చేసిన నిధులు వెనక్కి వెళ్లిపోయాయని విమర్శించారు. డంపింగ్ యార్డ్ సమస్యను అప్పట్లో పట్టించుకోలేదని, ఇప్పుడు పరిష్కరిస్తుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని అన్నారు. అభివృద్ధి విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. కరీంనగర్ ప్రజలు లేనిపోని వివాదాలు సృష్టించే వారి



మాటలు నమ్మకుండా వాస్తవాలను గమనించాలని కోరారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి సహకరించాలని, ఏడాదిలోగా నగరంలోని ప్రతి గల్లీలో అంతర్గత రోడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని బండి సంజయ్ వెల్లడించారు.

ఎన్నికల వరకే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే లక్ష్యం: మంత్రి పొన్నం ప్రభాకర్

ఎన్నికల వరకే రాజకీయాలు.. ఎన్నికల తర్వాత అభివృద్ధి లక్ష్యంగా అందరం కలిసి పనిచేద్దామని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. కేంద్ర మంత్రి బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులతో కలిసి కరీంనగర్ ఉమ్మడి జిల్లా అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామని తెలిపారు. వ్యక్తిగత రాజకీయాలకు అతీతంగా జిల్లా అభివృద్ధి కోసం పనిచేయాలని నిర్ణయించుకున్నామని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలబెడతామని పేర్కొన్నారు. 70 నుంచి 90 శాతం పూర్తయి పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పారు. విద్యారంగంలో భీమదేవరపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లో నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశామని, జమ్మికుంట, హుస్నాబాద్‌లో కేంద్రీయ విద్యాలయాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అసంపూర్తిగా ఉన్న మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు.

వేములవాడ, కొండగట్టు, ధర్మపురి, కాళేశ్వరం, కొత్తకొండ ఆలయాలతో పాటు ఎలగందుల ఖిల్లా, ఇతర పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. కరీంనగర్‌లో అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జర్నలిస్టులు, ప్రజలు జిల్లా అభివృద్ధికి అవసరమైన సూచనలు అందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి వీలైనన్ని నిధులు తీసుకొచ్చి ఉత్తర తెలంగాణలో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన జిల్లాగా ఉమ్మడి కరీంనగర్‌ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: మంత్రి వివేక్ వెంకటస్వామి

నర్సాపూర్‌లో 630 మందికి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు.. 412 మందికి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీలిలి

నర్సాపూర్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరచడంతో పాటు ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు భరోసా కల్పించేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. మెదక్ జిల్లా నర్సాపూర్ మండలం తుల్జారాంపేట గ్రామ పంచాయతీ నూతన భవనాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అనంతరం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్‌తో కలిసి లబ్ధిదారులకు సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందజేశారు. ఈ సందర్భంగా 630 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను, 412 మంది లబ్ధిదారులకు రూ.4,12,47,792 విలువైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు.

గుడిసెల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాలకు సొంతింటి



కలను సాకారం చేయాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాలు భారంగా మారకుండా కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నామని వివరించారు. జీరో విద్యుత్ బిల్లులు, సన్నబియ్యం పంపిణీ, నూతన పెన్షన్లు, మహాలక్ష్మి పథకం వంటి కార్యక్రమాల ద్వారా పేదలకు ప్రభుత్వం అండగా ఉంటోందని పేర్కొన్నారు.

విద్యార్థులు, యువతకు ప్రత్యేక కార్యక్రమాలు

విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ అందిస్తున్నట్లు వెల్లడించారు. యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడం ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.

ఇందిరమ్మ ఇంట్లో గృహప్రవేశం

అనంతరం నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారుడి గృహప్రవేశ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ సుహాసిని రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మి రాజు యాదవ్, నర్సాపూర్ ఆర్డీవో రామకృష్ణ, హౌసింగ్ పీడీ మాణిక్యం, తహసీల్దార్ శ్రీనివాస్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

స్వచ్ఛతలో లక్ష్యాన్ని అధిగమించిన వ్యవసాయ శాఖ

దేశవ్యాప్తంగా 1,179 ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు.. 2 వేలకుపైగా మొక్కల నాటకం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రచారం--6 కింద స్వచ్ఛత, పెండింగ్ అంశాల పరిష్కారం, ఈ--వ్యర్థాల నిర్వహణలో గణనీయ పురోగతి సాధించింది. దేశవ్యాప్తంగా 999 ప్రాంతాల్లో పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించగా, 1,179 ప్రాంతాల్లో నిర్వహించింది. అనుబంధ, క్షేత్రస్థాయి కార్యాలయాల ఆధ్వర్యంలో 2 వేలకుపైగా మొక్కలు నాటినట్లు శాఖ వెల్లడించింది. సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు సన్నాహక దశ, అక్టోబర్ 2 నుంచి 31 వరకు అమలు దశగా ప్రచారం కొనసాగింది. పెండింగ్ ఫిర్యాదుల పరిష్కారం, రికార్డుల నిర్వహణ, కార్యాలయాల్లో స్థలం అందుబాటులోకి తీసుకురావడం, పాత సామగ్రి తొలగింపుపై దృష్టి సారించారు. అక్టోబర్ 21న దేశవ్యాప్తంగా ప్రత్యేక స్వచ్ఛత, పరిపాలనా సామర్థ్య మెరుగుదల



కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రచారంలో భాగంగా వ్యవసాయ శాఖ కార్యదర్శి న్యూఢిల్లీలోని జాతీయ విత్తన సంస్థను సందర్శించి కార్యక్రమాలను సమీక్షించారు. గుర్తింపు పొందిన రీసైక్లర్లకు తుక్కు, ఈ--వ్యర్థాలను తరలించే వాహనాలను ప్రారంభించి, పారిశుద్ధ్య సిబ్బందిని సత్కరించారు. సంస్థలోని 84 కిలోవాట్ల సౌర విద్యుత్ వ్యవస్థను, విత్తన శుద్ధి--ప్యాకింగ్ విభాగాన్ని పరిశీలించారు. అమ్ముడుపోని విత్తనాలతో మైక్రోగ్రీన్స్, విత్తనేతర పదార్థాలతో పక్షుల దాణా తయారీ వంటి వినూత్న కార్యక్రమాలను ప్రదర్శించారు.

హైదరాబాద్‌లోని మేనేజ్‌తోపాటు బుద్నీ, హిసార్, అసోంలోని శిక్షణ సంస్థలు వ్యర్థాలతో రూపొందించిన నమూనాలను ప్రదర్శించాయి. సర్యూట్ బోర్డులతో తయారుచేసిన ఖడ్గమృగం, పాత యంత్ర భాగాలతో రూపొందించిన పడవలు, ట్రాక్టర్ల నమూనాలు ఆకట్టుకున్నాయి. ఈ ప్రచారం ద్వారా పరిశుభ్రమైన, క్రమబద్ధమైన, పర్యావరణహిత కార్యాలయాల నిర్వహణకు ప్రాధాన్యం ఇచ్చినట్లు శాఖ తెలిపింది.

హైదరాబాద్‌లో స్నాష్‌బీఐ జీసీసీ

డేటా ఇంటెలిజెన్స్, ఏఐ, బిజినెస్ అనలిటిక్స్ రంగాల్లో సేవలు

275 మందికి ఉపాధి... 5 నుంచి 7 ఏళ్లలో 100 మిలియన్ డాలర్ల పెట్టుబడి

లాంఛనంగా ప్రారంభించిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

అమెరికాలోని జార్జియా రాష్ట్రం డులూత్ కేంద్రంగా ఎంటర్‌ప్రైజ్ డేటా ఇంటెలిజెన్స్, బిజినెస్ అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో సేవలందిస్తున్న స్నాష్‌బీఐ (స్నాప్‌ఫీ) హైదరాబాద్‌లో తన గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ను ఏర్పాటు చేసింది. గచ్చిబౌలి ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 20 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో అభివృద్ధి చేసిన ఈ కార్యాలయాన్ని సోమవారం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ప్రస్తుతం నగరంలో 515కు పైగా జీసీసీలు ఉండగా, వాటిలో మూడు లక్షల మందికి పైగా నిపుణులు పనిచేస్తున్నారన్నారు. గతేడాది దేశంలోనే అత్యధికంగా 70కి పైగా కొత్త జీసీసీలు హైదరాబాద్‌లో తమ కార్యకలాపాలు ప్రారంభించాయన్నారు. వచ్చే ఏడాదిలో కొత్తగా 100 జీసీసీలను ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. జీసీసీలను సంప్రదాయ సేవలకే పరిమితం చేయకుండా... ప్రపంచ స్థాయి ఉత్పత్తుల రూపకల్పన, పరిశోధన, సాంకేతిక ఆవిష్కరణలకు



కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఏఐ, డేటా అనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ తదితర రంగాల్లోనూ కీలక పాత్ర పోషించేలా వాటిని ప్రత్యేకంగా ప్రోత్సహిస్తున్నామన్నారు. స్నాష్‌బీఐ ప్రపంచవ్యాప్తంగా 39 దేశాల్లో 500కు పైగా ఎంటర్‌ప్రైజ్ సంస్థలకు సేవలందిస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాబోయే 5 నుంచి 7 ఏళ్లలో హైదరాబాద్ లో 100 మిలియన్ అమెరికన్ డాలర్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చిందన్నారు. హైదరాబాద్ కేంద్రంగా డేటా ఇంటెలిజెన్స్ ప్లాట్ ఫామ్ తో పాటు స్నాష్ ఏఐ సామర్థ్యాలనూ అభివృద్ధి చేస్తుందని, ఇక్కడ కొత్తగా 275 మంది నిపుణులకు ఉపాధి లభిస్తుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, స్నాష్‌బీఐ సీఈఓ నవీన్ మిగ్లానీ, ప్రెసిడెంట్, సీటీఓ కిరణ్ రెడ్డి పాశం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ప్రత్యేక ప్రచారంతో రూ.15.74 కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

పెండింగ్ అంశాల పరిష్కారం, కార్యాలయాల పరిశుభ్రత లక్ష్యంగా చేపట్టిన ప్రత్యేక ప్రచారం--6ను కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ విజయవంతంగా పూర్తి చేసింది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ఇతర సంస్థలు పాల్గొన్నాయి.

మొత్తం 342 పరిశుభ్రత కార్యక్రమాల ద్వారా 2.5 లక్షల చదరపు అడుగులకు పైగా కార్యాలయ స్థలాన్ని అందుబాటులోకి తెచ్చారు. వ్యర్థాలు, నిరుపయోగ వస్తువుల విక్రయంతో రూ.15.74 కోట్ల ఆదాయం సమకూరింది. పాత భౌతిక, ఎలక్ట్రానిక్ ఫైళ్లను సమీక్షించి, పనికిరాని సామగ్రి, స్క్రాప్‌ను గుర్తించి తొలగించేందుకు చర్యలు చేపట్టారు.

ఈ ఏడాది ఇతివృత్తానికి అనుగుణంగా ఎలక్ట్రానిక్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ--వేస్ట్ మేనేజ్‌మెంట్ నిబంధనలు--2022 ప్రకారం ఎలక్ట్రానిక్ వ్యర్థాలను సేకరించి, వేరు చేసి, తొలగించేందుకు చర్యలు తీసుకున్నారు. రికార్డుల నిర్వహణను మెరుగుపరచడం, పెండింగ్ ఫిర్యాదులను పరిష్కరించడం, కార్యాలయాల్లో సమర్థమైన పని వాతావరణాన్ని కల్పించడం లక్ష్యంగా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

రైల్వే స్క్రాప్ విక్రయాలతో రూ.628.49 కోట్ల ఆదాయం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

భారతీయ రైల్వే చేపట్టిన ప్రత్యేక ప్రచారం--6 విజయవంతంగా ముగిసింది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు దేశవ్యాప్తంగా రైల్వే స్టేషన్లు, కార్యాలయాలు, వర్క్‌షాపులు, ఉత్పత్తి యూనిట్లు, ప్రభుత్వ రంగ సంస్థల్లో లక్షకు పైగా పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు.

స్క్రాప్ విక్రయాల ద్వారా రూ.600 కోట్ల లక్ష్యాన్ని అధిగమించి రూ.628.49 కోట్ల ఆదాయం సాధించారు. నిరుపయోగ సామగ్రి, పాత వస్తువులను తొలగించడం ద్వారా 6,20,121 చదరపు అడుగుల స్థలాన్ని అందుబాటులోకి తెచ్చారు. ఎలక్ట్రానిక్ వ్యర్థాల సేకరణ, వేరు చేయడం, సక్రమంగా తొలగించడంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇందులో భాగంగా 1.50 లక్షలకు పైగా ఈ--వేస్ట్ యూనిట్లను తొలగించి రూ.10.43 కోట్ల ఆదాయం పొందారు.

పాత భౌతిక, ఎలక్ట్రానిక్ ఫైళ్ల సమీక్షతోపాటు ప్రజా ఫిర్యాదులు, అప్పీలు, పార్లమెంటరీ హామీలు, ఇతర పెండింగ్ అంశాల పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

ప్రయాణికులతో ప్రత్యక్ష సంప్రదింపుల కోసం అక్టోబర్ 22న దేశవ్యాప్తంగా 5,884 రైల్వే స్టేషన్లలో ఏకకాలంలో 'రైల్ జన్ సంవాద్' నిర్వహించారు. సీనియర్ రైల్వే అధికారులకు ప్రయాణికులు తమ అభిప్రాయాలు, సూచనలు తెలియజేశారు. పరిశుభ్రత, వనరుల సమర్థ వినియోగం, ప్రజా సమస్యల సకాల పరిష్కారానికి ఈ కార్యక్రమం దోహదపడిందని రైల్వే శాఖ తెలిపింది.

యమునా నదిలో తొలి విహార క్రూయిజ్ సేవ రేపు ప్రారంభం

న్యూఢిల్లీ, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

దేశ రాజధాని ఢిల్లీలో పర్యాటకులకు కొత్త అనుభూతిని అందించేందుకు యమునా నదిలో తొలి విహార క్రూయిజ్ సేవ సిద్ధమైంది. సోనియా విహార్--జగత్‌పూర్ మధ్య అభివృద్ధి చేసిన ఈ సేవను నవంబర్ 10న కేంద్ర నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాల శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ ప్రారంభించనున్నారు. సోనియా విహార్‌లో జరిగే కార్యక్రమంలో ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ తరణ్‌జిత్ సింగ్ సంధు, ముఖ్యమంత్రి రేఖా గుప్తా పాల్గొననున్నారు.

భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) ఆధ్వర్యంలో ఢిల్లీ ప్రభుత్వ విభాగాల సహకారంతో ఈ ప్రాజెక్టును అభివృద్ధి చేస్తున్నారు. విద్యుత్‌తో నడిచే క్రూయిజ్ నౌకల ద్వారా పర్యావరణహిత నదీ పర్యాటకాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం. గత నెలలో అధికారులు నిర్వహించిన ప్రయోగాత్మక ప్రయాణాలు విజయవంతమయ్యాయి.

ప్రారంభోత్సవంలో కేంద్ర సహాయ మంత్రులు శంతను ఠాకూర్, హర్ష్ మల్హోత్రా, ఢిల్లీ మంత్రులు పర్వేశ్ సాహిబ్ సింగ్, కపిల్ మిశ్రా, ఎంపీ మనోజ్ తివారీ తదితరులు పాల్గొననున్నారు.

జాతీయ జలమార్గం--110గా గుర్తింపు పొందిన యమునాలో ఈ సేవ ప్రారంభం నదీ పర్యాటక అభివృద్ధికి కీలక అడుగుగా నిలవనుంది. ఢిల్లీ వాసులు, పర్యాటకులకు వినూత్న విహార అనుభవాన్ని అందించడంతోపాటు యమునాతో ప్రజల అనుబంధాన్ని పెంపొందిస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

నవంబరు 16న తిరుమల శ్రీవారి ఆలయంలో పుష్పయాగం

తిరుమల, ట్రైనెట్ న్యూస్, నవంబర్ 9:

తిరుమల శ్రీవారి ఆలయంలో నవంబరు 16వ తేదీ పుష్పయాగ మహోత్సవం శాస్త్రోక్తంగా జరుగనుంది. నవంబరు 15న సాయంత్రం 6 నుండి రాత్రి 8 గంటల వరకు పుష్పయాగానికి అంకురార్పణ నిర్వహించనున్నారు.

పుష్పయాగం రోజున ఆలయంలో రెండవ అర్చన, రెండవ గంట, నైవేద్యం అనంతరం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి ఉత్సవర్లను సంపంగి ప్రదక్షిణంలోని కల్యాణమండపానికి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో భాగంగా పాలు, పెరుగు, తేనె, చందనం, పసుపు తదితర సుగంధద్రవ్యాలతో విశేషంగా అభిషేకం చేస్తారు. మధ్యాహ్నం 1 నుంచి 5 గంటల వరకు వివిధ రకాల పుష్పాలు, పత్రాలతో వేడుకగా పుష్పయాగం నిర్వహిస్తారు. సాయంత్రం సహస్రదీపాలంకార సేవ తరువాత ఆలయ నాలుగు మాడ వీధుల్లో శ్రీమలయప్పస్వామివారు భక్తులకు దర్శనమిస్తారు.

ఈ కారణంగా నవంబర్ 16వ తేదిన కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రహ్మోత్సవం ఆర్జిత సేవలను టీటీడీ రద్దు చేసింది.

edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA. www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136